అనుదినం... జనస్వరం
మెదక్-సిద్దిపేట-సంగారెడ్డి

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

8 పేజీలు
గురువారం 22 జూన్ 2023
www.navatelangana.com

నూతన విద్యా సంవత్సరంలోకి అడుగుపెట్టిన విద్యార్థినీ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, విద్యా సంస్థల యాజమాన్యాలకు స్వాగతం పలుకుతూ నవతెలంగాణ ఆధ్వర్యంలో...

ఎడ్యుకేషన్ స్పెషల్



టెన్త్ తర్వాత ఏం చదవొచ్చు

- ఉన్నత విద్య, ఉద్యోగ అవకావాలెక్కడ?
- విద్యార్థుల ఆసక్తిని బట్టి కోర్సు ఎంపిక బెటర్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉన్నత చదువులు.. ఉద్యోగ అవకాశాలకు రాజమార్గాలేవీ ఉండవు. కష్టపడి చదివితే తప్ప ఉన్నత చదువుల్లో రాణించడం కష్టం. అలా రాణిస్తేనే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. పదో తరగతి వరకు పాఠశాల విద్య కాస్త సాఫిగానే సాగిపోతుంది. ఆ తర్వాత ఏం చదవాలి? ఏ కోర్సు తీసుకోవాలి? ఏ కళాశాలలో చేరాలి? ఉన్నత చదువులకు అవకాశాలేం ఉన్నాయి? ఉద్యోగ, ఉపాధి లభించే ఛాన్స్ ఉంటుందా? ఇలాంటి అనేక ప్రశ్నలు విద్యార్థుల మెదళ్లను తొలుస్తుంటాయి. గందరగోళన పడకుండా కాస్త ప్రశాంతంగా ఆలోచించి విద్యా వేత్తల సూచనలు, సలహాలు తీసుకుని ఆసక్తి ఉన్న కోర్సుల్లో చేరి ఉజ్వల భవిష్యత్‌కు రాజమార్గం వేసుకోవాల్సింది విద్యార్థి మాత్రమే. టెన్త్ పూర్తయ్యాక ఏయే కోర్సులున్నాయి? వాటి ద్వారా ఉన్న పొందే అవకాశాలేంటనేది

2లో...





ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు

- పాఠశాలల ఆధునీకరణకు మన ఊరు-మనబడి
- ఉచిత నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్
- రాగిజావ, పౌష్టికరమైన మధ్యాహ్నా భోజనం
- నవతెలంగాణతో డీఈఓ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు వీలుగా మెరుగైన విద్యా బోధన, మౌలిక సదుపాయల కల్పనకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని సంగారెడ్డి జిల్లా విద్యా అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. జిల్లాలో 1263 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. ఇందులో లక్షా 30 వేల మంది వరకు విద్యాభ్యాసం చేస్తున్నారు. బడి బయటి పిల్లల్ని బడిలో చేర్పించాలనే లక్ష్యంతో నిర్వహించిన బడి బాట కార్యక్రమం జిల్లాలో మంచి ఫలితాలిచ్చింది. జిల్లా వ్యాప్తంగా 6348 మంది విద్యార్థులను నూతనంగా బడిలో చేర్పించాం. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా తీర్చిదిద్దేందుకు 'మన ఊరు-మనబడి కార్యక్రమం' చేపట్టారు. జిల్లాలో తొలి దశలో 441 పాఠశాలల్లో 12 రకాల మౌళిక సదుపాయాల్ని కల్పించేందుకు పనులు చేపట్టి ఇప్పటికే 18 పాఠశాల్ని ప్రారంభించుకున్నాం. మిగతావన్నీ వివిద దశల్లో పూర్తికావస్తున్నాయి. రెండో దశలోనూ మన ఊరు-మన బడి కింద స్కూళ్లను ఆధునీకరించుకునే పనుల్ని ఈ విద్యా సంవత్సరంలో చేపడతారు. పదో తరగతిలో 2022-23 విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు సాధించాం. రాష్ట్రంలో సంగారెడ్డి జిల్లా మూడో స్థానంలో నిలిచింది. 1263 ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధన కొనసాగుతుంది. ఇంగ్లీష్ మీడియం పెట్టాక విద్యార్థుల్లో సృజనాత్మకత పెరిగింది. ప్రయివేట్ స్కూల్ విద్యార్థులతో పోటీపడి ఇంటర్ ఇతర చదువుల్లో రాణిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 135981 మంది విద్యార్థులకు ప్రభుత్వం మధ్యాహ్న భోజనం అందిస్తుంది. ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ప్రతి రోజూ ప్రార్థనకు ముందు 250 మిల్లీ లీటర్ల రాగిజావ అందించనున్నాం. అదే విధంగా విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారం అందించేందుకు మెనూలో మార్పులు చేశారు. ప్రతి రోజూ వివిద రకాల ఆహార పదార్థాలతో కూడిన భోజనం అందించే కార్యక్రమం అమలు కానుంది. విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించబడుతుంది. జిల్లా వ్యాప్తంగా 10.50 లక్షల వరకు పాఠ్యపుస్తకాల్ని అందించాం. అదే విధంగా 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు 3 వర్క్‌బుక్స్, 6 నుంచి పదో తరగతి విద్యార్థులకు ప్రతి సబ్జెక్ట్‌కు ఒకటి చొప్పున నోట్ బుక్స్ ఉచితంగా పంపిణీ చేయబడుతుంది. అదే విధంగా విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్స్ కూడా పంపిణీ చేయబడుతుంది. విద్యా సంవత్సరం క్యాలెండర్‌ను రూపొందించి మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి జరుగుతుంది. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో జిల్లాను ముందుంచే లక్ష్యంతో పనిచేయాలని కలెక్టర్ శరత్ అదేశించారు. అందుకు అనుగుణంగా విద్యా శాఖ పనిచేస్తుంది. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించేందుకు అవకాశముంది. విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంచి పరిశీలనాత్మక నైపుణ్యాలను పెంపొందించేందుకు దోహదపడేలా విద్యా బోధన కొనసాగించేందుకు ప్రణాళికతో ముందుకు సాగుతున్నాం.

ఉపాధ్యాయుల ప్రమోషన్లు ఎండమావేనా?

నవతెలంగాణ-సిద్దిపేట



అందరికీ ఒకే రకమైన, నాణ్యమైన విద్య కేజీ నుండి పీజీ వరకు ఉచితంగా అందిస్తామంటే ఉద్యమకాలంలో ఎగిరి గంతేశాం. మన రాష్ట్రం మనకు వస్తే విద్య అందరికీ ఒకే రకంగా అందుతుందని ఆశపడ్డాం. రాష్ట్రం వచ్చాక చూస్తే ఆ మాటలన్నీ నీటి మూటలని నిరూపిత యతమవుతున్నది. ప్రతి సంవత్సరం విద్యారంగానికి బడ్జెట్ తగ్గిస్తూ వస్తున్నారు. అన్ని వర్గాల పిల్లలకు ఒకే రకమైన విద్య అందించే బదులు కులాలవారీగా, మతాలవారీగా గురుకులాలను ఏర్పాటు చేసి ఇదే మేం అందించే విద్య అని చెప్తున్నారు. అప్పటికే ప్రభుత్వ, పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో నడిచే

2లో...

టెన్త్ తరువాత ఏం చదవొచ్చు

మొదటిపేజీ తరువాయి

ఈ కింద పరిశీలిద్దాం.

టెన్త్ పూర్తయి విద్యార్థులకు రెండు చాన్స్‌లున్నాయి. ఒకటి విద్యార్థి ఆసక్తి ఉన్న కోర్సులో చేరి ఉన్నత చదువులు పూర్తి చేసి ఉన్నత ఉద్యోగం పొందడం. రెండోది ఉద్యోగ అవకాశాల్ని వెతుక్కోవడం మంచిది. ఎందుకంటే విద్యార్థి కుటుంబ ఆర్థిక పరిస్థితిని బట్టి అతను ఉద్యోగం చేయడం అనివార్యమైనప్పుడు ఉన్నత చదువులకు వెళ్లడం కష్టమవుతుంది.

ఉన్నత చదువులు చదవాలనుకునే విద్యార్థులకు పలు కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

1, ఇంటర్మీడియట్
2, పారామెడికల్
3, పాలిటెక్నిక్
4, నాన్ పాలిటెక్నిక్

ఇంటర్మీడియట్ కోర్సులు

- ఎంపీసీ, ఎంఈసీ
- బైపీసీ
- సీఈసీ
- హెచ్ఈసీ

- పాలిటెక్నిక్ కోర్సులు
- కంప్యూటర్ అండ్ ఐటీ
- సివిల్ అండ్ మెకానికల్
- ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్
- కెమికల్ అండ్ ఈటీ
- ఆటోమొబైల్
- ఈఈఈ, ఈసీఈ

వ్యవసాయ పాలిటెక్నిక్ కోర్సులు

- డిప్లొమా ఇన్ అగ్రికల్చర్
- డిప్లొమా ఇన్ సీడ్ టెక్నాలజీ
- అగ్రికల్చర్ ఇంజనీరింగ్ డిప్లొమా

ఐటీఐ/ఐటీసీ కోర్సులు

- ఫిట్టర్, వెల్డర్,టర్నర్, ప్లంబర్
- వైర్ మ్యాన్, ఎలక్ట్రికల్
- ఫుడ్ ప్రొడక్షన్
- రెఫ్రిజిరేటర్ అండ్ ఎయిర్‌కండిషన్
- కంప్యూటర్ ఆపరేటర్, ప్రోగ్రామింగ్ అసిస్టెంట్
- ఫ్యాషన్ డిజైనింగ్ టెక్నాలజీ
- మెకానిక్ మోటార్ వెహికిల్

పారా మెడికల్ కోర్సులు

- డీఎంఎల్‌టీ
- ఫిజియోథెరపీ
- ఫుడ్ అండ్ హాస్పిటాలిటీ
- ఎంపీహెచ్‌డబ్ల్యూ

నాన్ టెక్నికల్ కోర్సులు

- డిజైనింగ్ కోర్సులు
- ఫొటోగ్రఫీ అండ్ టూరిజం
- బ్యూటీ అండ్ కాస్మోటాలజీ
- అనిమేషన్ అండ్ గ్రాఫిక్స్

ఇంటర్ వొకేషనల్ కోర్సులు

- క్రాప్ ప్రొడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్
- అకౌంటింగ్ అండ్ టాక్సేషన్
- ఆటోమొబైల్ ఇంజినీరింగ్ టెక్నీషియన్
- ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ టెక్నీషియన్

ఇంటర్మీడియట్‌లో వివిద రకాల కోర్సులు

ఎంపీసీ కోర్సు: ఇంజినీర్‌గా కేరీర్‌లో స్థిరపడాలనుకునే వారు ఇంటర్మీడియట్‌లో మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమెస్ట్రీ(ఎంపీసీ) గ్రూపులో చేరొచ్చు. గణితంపై ఆసక్తి ఉండి, వివిద సూత్రాలను వేగంగా అ న్వయించే నైపుణ్యాలు ఉన్న విద్యార్థులకు ఎంపీసీ సరైన గ్రూపు. ఐఐటీ, నిట్‌లు, టాప్ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఇంజనీరింగ్ సీటు సంపాదించాలంటే ఇంటర్‌లో చేరిన మొదటి రోజు నుంచే లక్ష్యాన్ని చేరుకోవాలనే పట్టుదలతో కృషి చేయాలి. ఎంసెట్, జేఈఈ మెయిన్, జేఈఈ అడ్వాన్స్డ్, బిట్ శాట్ తదితర పోటీ పరీక్షల్లో మంచి ర్యాంకు కోసం కృషి చేయాలి. ఇంజనీరింగ్ కేరీర్‌పై ఆలోచన లేనివారు ఎంపీసీ తర్వాత బ్యాచిలర్ డిగ్రీ స్థాయిలో బీఎస్సీలో అడుగుపెట్టి తర్వాత ఎమ్మెస్సీ, పీహెచ్డీ వంటి ఉన్నత విద్యను అభ్యసించి పరిశోధనల దిశగా వృత్తి జీవితాన్ని సుస్థిరం చేసుకోవచ్చు.

బైపీసీ కోర్సు: మొక్కలు, జంతువులపై ఆసక్తి ఉండి విశ్లేషణాత్మక నైపుణ్యాలు ఉన్న వాళ్లకు సరిపడే గ్రూపు బైపీసీ(బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ) వైద్య వృత్తిలో స్థిరపడాలనుకునే వారు చదవాల్సిన గ్రూపు బైపీసీనే. బీపీసీలో సెలబస్ చాలా ఎక్కువగా ఉంటుంది. కష్టపడి చదివే తత్వం ఉండాలి. ఈ గ్రూపులో ప్రాక్టికల్‌కు ప్రాధాన్యత ఉంటుంది. తరగతి గదిలో నేర్చుకున్న ఆంశాలను ప్రయోగశాలలో పరిశీలించే విధంగా సన్నద్ధత అవసరం. బైపీసీ పూర్తయ్యాక ఆలిండియా స్థాయిలో నీట్ ఎంట్రన్స్ రాసి ఎంబీబీఎస్‌లో చేరి డాక్టర్‌గా జీవితంలో స్థిరపడొచ్చు. ఎంబీబీఎస్ తర్వాత పీజీ కోర్సు చేయాలి.

సీఈసీ,ఎంఈసీ కోర్సులు: వ్యాపార వ్యవహారాలు, గణాంకాల విశ్లేషణపై ఆసక్తి ఉన్న వారికి సీఈసీ, ఎంఈసీ గ్రూపులు సరైనవి. కార్పొరేట్ యుగంలో వ్యాపార, పారిశ్రామిక రంగం శరవేగంగా విస్తరిస్తోంది. కామర్స్‌లో నైపుణ్యాలున్న వారికి మంచి అవకాశాలున్నాయి. చార్టర్డ్ అకౌంటెన్సీ కాస్ట్ అకౌంటెన్సీ కంపెనీ సెక్రటరీ వంటి ప్రొపెనల్ కోర్సుల్లో రాణించేందుకు అనేక అవకాశాలున్నాయి.

హెచ్ఈసీ కోర్సు: సామాజిక ఆంశాలపై అవగహన, సమాజంలో చోటు చేసుకునే పరిణామాలను అన్వేషించే నైపుణ్యం ఉన్న వారికి హెచ్ఈసీ (హిస్టరీ, ఎకానమిక్స్, సివిక్స్) సరైన గ్రూపుగా చెప్పొచ్చు. ఇంటర్ పూర్తయ్యాక డిగ్రీ స్థాయి వరకు వివిద కోర్సులను అభ్యశించే అవకాశాలున్నాయి. సాంప్రదాయ కోర్సుతో పాటు జాబ్ ఓరియెంటెడ్ డిప్లొమా కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఉన్నత విద్యతతో పాటు ఉద్యోగ అవకాశాలుంటాయి.

పాలిటెక్నిక్ కోర్సులు: తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సులు. యువత సర్వత ఉపాధి పొందేందుకు వీలుంటుంది. చిన్న వయసులోనే ఉన్నత ఉద్యోగాలు పొందొచ్చు. అత్యున్నత సాంకేతిక విద్య దిశగా ప్రయాణించేందుకు దోహదపడుతుంది. సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఆటోమొబైల్ ఇంజనీరింగ్, రిప్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండీషనింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ అడ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ వంటి బ్రాంచులుంటాయి. మూడున్నరేళ్ల కోర్సులు కంప్యూటర్ ఇంజనీరింగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ వంటి కోర్సులున్నాయి. పాలిటెక్నికల్ డిప్లొమా కోర్సులు పూర్తి చేసిన ఇంజనీరింగ్ బ్యాచిలర్ డిగ్రీ (బిటెక్, బీఈ) కోర్సుల్లో నేరుగా రెండో సంవత్సరంలో లేటరల్ ఎంట్రీ స్కీం ద్వారా ప్రవేశించవచ్చు. దీని కోసం ఈ సెట్ రాయాలి. డిప్లొమా కోర్సులు పూర్తి చేసిన వారికి స్వయం ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయి. బాసర త్రిపుల్ ఐటీ: బాసరలో ఉన్న త్రిపుల్‌ఐటీలో పదో తరగతిలో 10జీపీఏ సాధించిన వాళ్లకు సీటు వస్తుంది. ఇంటర్, బీటెక్ కలిపి ఒకటే కోర్సు చదవాల్సి ఉంటుంది.

ఉద్యోగాలు

– టెన్త్ అర్హతతతో రైల్వే ఉద్యోగాలు పొందొచ్చు. కమర్షియల్ క్లర్క్, టికెట్ ఎగ్జామినర్(టికెట్ కలక్టర్) ట్రైన్ క్లర్క్ పోస్టులుంటాయి. రెండు దశల్లో నిర్వహించే ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ రాత పరీక్ష ద్వారా నియమించబడతారు.

– ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో ఉద్యోగాలు లభిస్తాయి. ఎయిర్మెన్, వై మ్యూజీషియన్ ట్రేడ్ ఉద్యోగాలు పొందవచ్చు. రాత పరీక్ష, ఫిజికల్ టెస్టుల ద్వారా నియమిస్తారు.

– ఇండియన్ నేవీపోస్ట్, ఇండియన్ అర్మీపోస్టుల్లో చేరొచ్చు. సెంట్రల్ ఇండస్ట్రీయల్ సెక్యూరిటీ ఫోర్స్ (సైఎస్ఎఫ్), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్పీఎఫ్), బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బీఎస్ఎఫ్), ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటీబీపీఎఫ్) ఉద్యోగాలు లభిస్తాయి.

ఉపాధ్యాయుల ప్రమోషన్లు ఎండమావేనా?

మొదటిపేజీ తరువాయి

వేలాది పాఠశాలను గాలికి వదిలేశారు. ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించకపోగా, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయకపోవడంతో పేదల పాఠశాలలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. వేలాది టీచర్ పోస్టులు ఖాళీలుగా ఉన్నవి. సబ్జెక్టు టీచర్లు లేక పాఠశాలలు ఇబ్బందులకు గుంవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అర్హత కలిగిన చాలా మంది ఉపాధ్యాయులు పదోన్నతి రాక నిరాశకు గురవుతున్నారు. రాష్ట్రంలో 33 డిపార్ట్మెంట్లకు శాఖల వారీగా రెగ్యులర్గా ప్రమోషన్స్ ఇస్తున్నారు. 8 సంవత్సరాలుగా ప్రమోషన్లు పొందని శాఖ ఏదైనా ఉందంటే అది విద్యాశాఖ మాత్రమే. ప్రస్తుతం హైకోర్టులో కేవలం బదిలీలపై స్టే కొనసాగుతున్నది. ప్రభుత్వం అనుకుంటే ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టవచ్చు. విద్యాశాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం, పాలకులు పట్టించుకోక పోవడం వలన ఉపాధ్యాయుల ప్రమోషన్లు అందని ద్రాక్ష అయ్యాయి. చాలామంది ఉపాధ్యాయులు నియామకమైన పోస్టుల్లోనే 20 నుండి 30 సంవత్సరాలుగా సర్వీస్ చేసి అదే పోస్టులో రిటైర్డ్ కావడం బాధాకరం, సోచనీయం. ఇప్పటికే అర్హతలు ఉండి, ఖాళీ పోస్టులు ఉండి ప్రమోషన్ పొందకుండా వందలాది మంది టీచర్లు రిటైర్ అయ్యారు. వారు ఎంతో మనోవేదనకు గురవుతున్నారు. కొత్త రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసం, ప్రజలకు పాలన అందుబాటు కోసం 2016లో జిల్లాలు ఏర్పాటు చేసుకున్నాం. నిరుద్యోగులకు ఉద్యోగులు వస్తాయని, ఆశపడ్డాం, వారి ఆశలు అడియాశలే అవుతున్నాయి. అన్ని డిపార్ట్మెంట్లకు ఉన్నతాధికారుల పోస్టులను మంజూరు చేసిన ప్రభుత్వం, విద్యాశాఖను మాత్రం విస్మరించింది. నూతనంగా 23 కొత్త జిల్లాలు ఏర్పాటు చేసి వాటికి జిల్లా విద్యాశాఖ అధికారి పోస్టులను మంజూరు చేయలేదు. అంతా ఇంచార్జీలతో నడిపిస్తున్నారు. ఎస్‌సిఆర్‌టి ప్రొఫెసర్లను, డైట్ లెక్చరర్స్, అసిస్టెంట్ డైరెక్టర్‌లకు అదనపు బాధ్యతలు అప్పగించింది. దీంతో పర్యవేక్షణ లోపం వలన విద్యాశాఖ సరైన పద్ధతిలో నడవడం లేదు. రాష్ట్రంలో సుమారు 528 మండల విద్యాధికారుల పోస్టులు ఉంటే 21 మంది మాత్రమే పని చేస్తున్నారు. నాలుగు వేలకుపైగా ఉన్న ప్రధానోపాధ్యాయ పోస్టుల్లో 1900 ఖాళీలుగా ఉన్నాయి. మూడు దశాబ్దాలుగా ఉమ్మడి సర్వీస్ రూల్స్ ను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వలన 90 శాతం ఎంఈఓ పోస్టులు, 92 శాతం డైట్ లెక్చరర్ పోస్టులు, వందలాదిగా డిప్యూటీ డీవో పోస్టులు ఖాళీలుగా ఉండటంతో పర్యవేక్షణ అధికారులు లేని కారణంగా విద్యారంగం తీవ్రంగా నష్టపోతున్నది. ఉమ్మడి రాష్ట్రంలో కొన్ని నెలవారిగా ప్రమోషన్లు, కొన్ని సంవత్సరాలకు ఒకసారి కౌన్సెలింగ్ నిర్వహించి ప్రమోషన్స్ చేపట్టి, ఉపాధ్యాయులకు మేలు చేసేవారు. నేడు రాష్ట్రంలో ప్రతి సంవత్సరం ప్రమోషన్స్ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది .ఈ విషయంపై ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడం శోచనీయం. 2015 న ఒకసారి మాత్రమే ఉపాధ్యాయులు ప్రమోషన్ పొందారు. 8 సంవత్సరాలుగా ప్రమోషన్ల ప్రక్రియ జరగపోవడంతో, ఉపాధ్యాయ వర్గం తీవ్ర నిరాశకు లోనవుతున్నది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కోర్టులో ఉన్న కేసుల్ని ఎత్తివేయించి, వెంటనే ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉన్నది. బదిలీల కేసు ఈ నెల 26కు వాయిదా పడ్డది. ప్రభుత్వం వెంటనే చొరవ చూపి హైకోర్టులో ఉన్న కేసుపై సరైన నిర్ణయం తీసుకొని ప్రమోషన్లు కల్పిస్తే విద్యారంగానికి మేలు జరుగుతుంది. అధికారులు ప్రమోషన్లను ఆర్థికపరమైన అంశంగా చూడకుండా, విద్యాభివృద్ధిగా చూడాల్సిన బాధ్యత ఉంది. ప్రతి పాఠశాలలో ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేస్తే విద్యా వ్యవస్థ ప్రతిష్టమవుతుంది. ఈ అంశాన్ని అధికారులు గ్రహించాల్సిన అవసరం ఉంది. ఐక్య ఉద్యమం కోసం ఉపాధ్యాయ సంఘాలు బేషజాలు, వైరుధ్యాలను పక్కకు పెట్టి ఐక్య కూటమిగా నూతన జేఏసీగా ఏర్పాటు కావాలి. వేలాది మంది ఉపాధ్యాయుల ప్రమోషన్లపై ఒక నిర్ణయానికి వచ్చి ప్రభుత్వం పైఒత్తిడి చేయాల్సిన బాధ్యత ఉంది. మంత్రులతో, అధికారులతో ఫొటోలు దిగి లేఖలు ఇవ్వడం కాదు.. ఐక్య ఉద్యమాలు నిర్మించి, పోరాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులకు అందించాల్సిన అవసరం ఉంది. లేకుంటే ఉపాధ్యాయుల ఆక్రోశానికి ఉపాధ్యాయ సంఘాలు బలి కాక తప్పవు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న అన్ని సమస్యల పరిష్కారం కోసం ఐక్య సంఘటనే శరణ్యం. పాఠశాల వ్యవస్థలో ఖాళీలుగా ఉన్న అన్ని రకాల పోస్టులను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని ఏకైక డిమాండ్‌తో ఉద్యమించాల్సిన అవసరం ఉంది. గతంలో మంజూరైన పండిట్ పోస్టులను, పదివేలకుపైగా హెచ్ఎం పోస్టులుగా అప్ గ్రెడేషన్ చేసిన పోస్టులను పాఠశాలలకు కేటాయించి, ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలి. ప్రమోషన్లు ఇవ్వాల్సిన బాధ్యతను గుర్తు చేయాల్సిన ఆవశ్యకత ఉపాధ్యాయ సంఘాలపై, ఎమ్మెల్సీలపై ఉంది. లేకుంటే ఉపాధ్యాయ సంఘాలు, ఎమ్మెల్సీలు విద్యా ద్రోహులుగా భవిష్యత్తు తరానికి నష్టపరిచేవారుగా మిగిలిపోతారు.

– జి.తిరుపతిరెడ్డి, టీపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు, సిద్దిపేట

సాయి కృష్ణవేణి పాఠశాల హవా

- 14 మంది విద్యార్థులు 10 జీపీఏ
- నాణ్యమైన విద్య
- విద్యార్థులకు బస్సు సౌకర్యం



నవతెలంగాణ జోగిపేట
జోగిపేట పట్టణంలోని సాయి కృష్ణవేణి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు. పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలో మొదటిగా నిలుస్తుంది. 2022-23 సంవత్సరానికి గాను విడుదలైన ఫలితాలలో ఏకంగా 14 మంది విద్యార్థులు 10 జిపిఏ పాయింట్లు సాధించి ముందంజలో ఉన్నారు. ప్రతి సంవత్సరం ఫలితాలలో అగ్రగామిగా నిలుస్తుంది. పాఠశాలకు చెందిన అభిజ్ఞ శ్రీ, హరిణి, చిన్మయి, అంజలి, నివేదిత, శ్రీజ, సుస్మిత, సాయి వర్షిని, దీక్షిత, సంజయ్, శివ సాత్విక్, ముకుంద్, వంశీకృష్ణ, ధనుష్ విద్యార్థులు 10 జీపీఏ పాయింట్లు సాధించిన వారిలో ఉన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన చేయిస్తున్నారు. విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. పాఠశాలల్లో చదివిన విద్యార్థులు నీట్, ఎంబిబిఎస్, బి డి ఎస్ సీట్లు సాధించి ఉన్నత స్థాయికి ఎదిగారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.

విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తున్నాం



విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రయత్నం చేస్తున్నాం. పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. మా పాఠశాలలో చదివిన ఎందరో మంది ఉన్నత స్థాయికి చేరుకున్నారు. ప్రతి సంవత్సరం 100 శాతం మంది విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరుస్తున్నారు. విద్యార్థుల అభ్యున్నతికి అన్ని వసతులు కల్పిస్తున్నాం.

- ఎన్.నాగరాజు, ప్రిన్సిపాల్

ఎస్ఆర్ఎం కళాశాల ప్రభంజనం

- ప్రతి ఏటా ఉత్తమ ఫలితాలే
- కళాశాల వైపు విద్యార్థుల చూపు



నవతెలంగాణ జోగిపేట
జోగిపేట పట్టణంలోని ఎస్ఆర్ఎం జూనియర్ కళాశాల ప్రతి ఏటా అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ ముందుకు సాగుతుంది. పట్టణంలో ప్రతిసారి జిల్లా, డివిజన్ స్థాయి ర్యాంకులతో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటుంది. 1996 సంవత్సరంలో స్థాపించిన కళాశాల ప్రతి ఏటా అంచలంచలుగా తన స్థానాలను పదిలం చేసుకుంటూ విద్యా బోధనలో ముందుకు వెళ్తుంది.

విద్యార్థులకు అన్ని సౌకర్యాలు
ఎస్ఆర్ఎం జూనియర్ కళాశాల విద్యార్థులకు కావలసిన సదుపాయాలను కల్పిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ నరసింహారెడ్డి, కరస్పాండెంట్ చంద్రశేఖర్ తెలిపారు. విలాసవంతమైన గదులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యా బోధన, ప్రభుత్వ నిబంధన మేరకు నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులకు చక్కటి కళాశాలగా పేరు తెచ్చుకుంది. జోగిపేట చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులు ఎస్ఆర్ఎం కళాశాల వైపే ప్రతి ఏటా మొగ్గుచూపుతున్నారు. కళాశాలలో చదివిన ఎందరో విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత స్థానాలలో ఉన్నారు.

2023 ఫలితాల్లో..
ఇంటర్మీడియట్ 2023 సంవత్సర ఫలితాల్లో ఎస్ఆర్ఎం జూనియర్ కళాశాల విజయపరంపర కొనసాగించింది. జిల్లాస్థాయిలో తన ర్యాంకులు నిలబెట్టుకుంది. ఈసారి ఫలితాల్లో సీఈసీ గ్రూపులో ఎం. సౌజన్య 453/500 మార్కులతో డివిజన్ స్థాయిలో ర్యాంకు సాధించింది. మొదటి సంవత్సరం ఎంపీసీలో పి. మానస446/470, బైపీసీలో సునంద 427/440, ద్వితీయ సంవత్సరంలో సీఈసీలో నిమిత 972/1000, ఎంపీసీలో ఆర్. పూజ 961/1000, బైపీసీలో జి. శ్రావణి953/1000 మార్కులతో అత్యుత్తమ ఫలితాలు సాధించారు.

విద్యాబోధనలో ప్రత్యేకతలు
- అనుభవం, అర్హత గల అధ్యాపకులచే యాజమాన్యంగా ఏర్పడి నడిపిస్తున్న విద్యా సంస్థ
- ఆహ్లాదకర, ప్రశాంత వాతావరణంలో కళాశాల సొంత భవనం
- చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక స్టడీ అవర్స్
- స్పోకెన్ ఇంగ్లిష్, కంప్యూటర్ కోర్సుల్లో ప్రత్యేక శిక్షణ
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు స్కాలర్షిప్ సౌకర్యం
- ఎంపీసీ, బైపిసి, సీఈసి, ఎంఈసి

కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కు శిక్షణ



ఇంటర్‌తో పాటు ఎంసెట్, నీట్, జేఈఈ మెయిన్స్, డైట్ సెట్ లకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. ప్రతి సంవత్సరం ఇంతటి అత్యుత్తమ ఫలితాలు సాధించి ఎస్ఆర్ఎం ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో చాటిచెప్పిన విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి శ్రేయోభిలాషులకు శుభాభివందనాలు.

- బి.నరసింహారెడ్డి, ప్రిన్సిపాల్

విద్య..గురువు

కం
గురువే విద్యకు వారధి
గురువే విజ్ఞాన మిచ్చు గొప్పగ నెపుడున్
గురువును కాదన్నను మరి
బరువే యగు జీవితంబు బాధ్యత లేకన్

కం
విద్య వివేకమునిచ్చును
విద్యయె సంస్కారమిచ్చు విజ్ఞతబెంచున్
విద్యయె మార్చును బ్రతుకును
విద్యయె విజ్ఞాన నిధిని విరివిగబెంచున్

- దుడుగు నాగలత, సిద్దిపేట





బ్రిలియంట్‌కు సాటి ఎవరు?

పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్

నవ తెలంగాణ జహీరాబాద్

పాఠశాల స్థాపించినప్పటి నుంచి నేటి వరకు తమ పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడిపోయారని బ్రిలియంట్ పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ అన్నారు. పదో తరగతి పరీక్షల్లో జహీరాబాద్ పట్టణంలోనే అత్యధిక 10.10 మార్కులు సాధించిన తమ పాఠశాల విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తాము చేసిన కృషి వారి తల్లిదండ్రుల సహకారంతోనే విద్యార్థులు 10కి 10 జీపీఏ సాధించగలిగినారని అన్నారు. అధ్యాపకుల సమష్టి నిర్ణయం, కృషితో విద్యార్థులు మంచి మార్కులు సాధించారని తెలిపారు. విద్యార్థులకు డిజిటల్ క్లాసులు, కంప్యూటర్ పరిజ్ఞానం, నూతన బోధనా విధానంతో విద్యార్థులు రాణించగలుగుతున్నారని అన్నారు. కార్పొరేట్‌కు దీటుగా తమ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో నూతన పరిజ్ఞానంతో విద్యను బోధించేందుకు అన్ని విధాలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఎప్పటికప్పుడు ఆయా అంశాలను బోధించిన ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.













సంచలనాలకు నిలయం స్రవంతి

ప్రిన్సిపాల్ కృష్ణమాచారి

నవతెలంగాణ జహీరాబాద్

స్రవంతి జూనియర్ కళాశాల అంటేనే సంచలనాలకు నిలయమని కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమాచార్య అన్నారు. ఎడ్యుకేషన్ స్పెషల్ సందర్భంగా నవ తెలంగాణకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ తాము కళాశాలను స్థాపించినప్పటి నుండి నేటి వరకు విద్యార్థులు సంచలనాలకు నిలయంగా మారుతున్నారని అన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించేందుకు అన్ని విధాలా చర్యలు చేపట్టడంతోనే ఇన్ని ర్యాంకులు సాధించగలుగుతున్నారని అన్నారు. ప్రస్తుతం చెన్నారెడ్డినగర్‌లోని నూతన భవనంలో మరింత నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించుకున్నామని తెలిపారు.

గుర్తింపు పొందిన 'మాణిక్‌ప్రభు'

ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య

నవతెలంగాణ జహీరాబాద్

వికలాంగుడినని ఎక్కడా మనోధైర్యాన్ని కోల్పోకుండా పాఠశాలను స్థాపించి 20 కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న ఘనత మాణిక్ ప్రభు పాఠశాల హెచ్‌ఎం ఎం.వెంకటయ్యకే దక్కుతుంది. వెంకటయ్య పాఠశాలను ఏర్పాటు చేసినప్పటి నుండి నేటి వరకు వికలాంగులైన విద్యార్థులకు ఉచిత విద్యను బోధించడమే ఆయన లక్ష్యమన్నారు. మిగతా విద్యార్థులకు కూడా పట్టణంలోని అన్ని పాఠశాలలకంటే తక్కువ ఫీజు వసూలు చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. వికలాంగులు అన్ని విధాలుగా ఎదిగేందుకు కృషి చేయాలన్నదే తమ లక్ష్యమని వెంకటయ్య తెలిపారు. ప్రభుత్వం తమ పాఠశాలను గుర్తించి అతి తక్కువ రుసుంతో రిజిస్ట్రేషన్ కల్పించారని తెలిపారు. నాటి మాజీ మంత్రులు మహమ్మద్ ఫరీదొద్దీన్, గీతారెడ్డి కృషి కారణంగా తమ పాఠశాల ఈరోజు ఈ స్థాయికి ఎదిగిందన్నారు. వారి సహకారాన్ని ఎప్పుడూ మర్చిపోలేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను గుర్తించి ప్రోత్సాహకాలను అందించాలని విజ్ఞప్తి చేశారు.



GPA	10	9.8	9.7	9.5	9.3	9.2	9.0	Below 9 GPA	Subject wise 10 GPA Students	TELUGU	HINDI	ENGLISH	MATHS	SCIENCE	SOCIAL
No. of Students	09	10	20	30	17	17	14	37		42	48	101	48	62	110





బ్రిలియంట్‌లో నాణ్యమైన విద్య

పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్

నవ తెలంగాణ జహీరాబాద్

పాఠశాల స్థాపించినప్పటి నుండి నేటి వరకు తమ పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడిపోయారని బ్రిలియంట్ పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ అన్నారు. పదో తరగతి పరీక్షల్లో జహీరాబాద్ పట్టణంలోనే అత్యధిక 10.10 మార్కులు సాధించిన తమ పాఠశాల విద్యార్థులను అభినందించారు. తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల కృషితో తమ పాఠశాల విద్యార్థులు 10కి 10 జీపీఏ సాధించగలిగినారని అన్నారు. అన్ని పాఠశాలలను తలదన్నే విధంగా విద్యార్థులు చదువులో రాణిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు డిజిటల్ క్లాసులు, కంప్యూటర్ పరిజ్ఞానం అందిస్తున్నామని తెలిపారు. కార్పొరేట్‌కు దీటుగా తమ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో కూడా మెరుగైన ఫలితాలు సాధించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.







ప్రశాంత్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విజయ దుందుభి



నవతెలంగాణ జోగిపేట

జోగిపేట పట్టణంలోని ప్రశాంత్ ఒకేషనల్ జూనియర్ కళాశాల 2022,23 సంవత్సర ఫలితాల్లో జిల్లాస్థాయిలో సంచలనం సృష్టించి ఉత్తమ ఫలితాలు సాధించింది. 2002 సంవత్సరంలో జోగిపేట పట్టణంలో నెలకొల్పిన కళాశాల ప్రతి సంవత్సరం దినదినాభివృద్ధి చెందుకుంటూ ఫలితాల్లో చక్కటి ప్రతిభ కనబరుస్తుంది. ఎం ఎల్ టి, ఎంపీహెచ్డబ్ల్యూ (ఎఫ్), పిటి, సిఎస్సి కోర్సులతో ముందుకు సాగుతుంది. ఈ కోర్సులు చేస్తే మీ భవిష్యత్తు ఉంటుంది. తప్పకుండా ఉద్యోగం పొందుతారు. ఉద్యోగంతో పాటు డిగ్రీ చేసుకునే అవకాశం. ఒకేషనల్ కోర్సులో 18 మార్కులకే పాస్.. ఈ కోర్సుల వల్ల మీరు స్వయం ఉపాధి పొందవచ్చు... సర్టిఫికెట్ తో పాటు ఉద్యోగం ఉంటుంది.. కోర్సు పూర్తయిన వెంటనే ఉద్యోగం వస్తుంది.. ఇంటర్మీడియట్లో ప్రశాంత్ ఒకేషనల్ కళాశాల ప్రభంజనం. ఇంటర్మీడియట్ ఫలితాల్లో జోగిపేట ప్రశాంత్ ఒకేషనల్ కళాశాల ప్రభంజనం సృష్టించింది. విడుదలైన ఫలితాల్లో కళాశాలకు చెందిన భానుప్రియ ఎం ఎల్ టి గ్రూపులో 464/500 మార్కులు సాధించి డివిజన్లో ర్యాంకు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ ఆర్. ప్రభాకర్ గౌడ్, ప్రిన్సిపల్ యాదు లు తెలిపారు. ఎం ఆర్ హెచ్ డబ్ల్యు (ఎఫ్) గ్రూపులో కళాశాల చెందిన బి. నికిత 459/500 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎం ఎల్ టి గ్రూపులో కృష్ణవేణి 962/1000 మార్కులు సాధించింది. ఎం పి హెచ్ డబ్ల్యూ (ఎఫ్) గ్రూపులో జి. సౌమ్య 960/1000 మార్కులు సాధించింది. కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారు అభినందించారు.

100 శాతం జాబ్ గ్యారంటీ



ఒకేషనల్ కోర్సు చేయడంతో జాబ్ గ్యారంటీ వస్తుందని ఆయన అన్నారు. ఇంటర్ తో సమానం అన్నారు. విద్యార్థులు ప్రస్తుతం ఒకేషనల్ కోర్సుల వైపు ఆసక్తి చెబుతున్నారన్నారు.

– ఆర్ ప్రభాకర్ గౌడ్, కరస్పాండెంట్, జోగిపేట

విద్యా తెలంగాణం

ఆధునిక హంగులు, హైటెక్
సొబగులతో
కంప్యూటర్ యుగాన కూడా
కదులుతున్న సుద్దముక్క
నల్లపలకపై గుండ్రని సువర్ణమై
అక్షరాల హరివిల్లులై నేడు అందరి
హస్తమైంది
అందరూ విద్యాధికులై ప్రతిభ
ప్రదర్శనలతో
అన్ని రంగాల్లో అభివృద్ధికి..
కేజీ నుంచి పీజీ విద్య
పుస్తకాలు, దుస్తులు, భోజనాలు
ప్రతి బడిన విందు తోరణం వసతి
గృహాలతో సదుపాయం
డిజిటలైజేషన్ పరుగులతో సమగ్ర
విజ్ఞానం సకలమయం
చదువులమ్మ ఒడిన మాగాణం
జగత్తులో వెలుగు రవళుల
విద్యా తెలంగాణ



– ఉండ్రాళ్ల రాజేశం, సిద్దిపేట, 9966946084

ఉత్తమ పౌరులను అందిస్తున్న విద్యాసంస్థ వికాస్ పాఠశాల



నవ తెలంగాణ – సిద్దిపేట: ఇరువది సంవత్సరాల పైచిలుకు స్థాపన, అనుభవ సామర్థ్యంతో, అనుభవాగ్నులైన ఉపాధ్యాయులతో ఉత్తమ విద్యను అందిస్తూ ఉత్తమ పౌరులను అందిస్తున్న విద్యాసంస్థ వికాస్ పాఠశాల అని ప్రిన్సిపాల్ మధుమోహన్ తెలిపారు. ఏఐఎంఎస్, ఐఐటి, ఒలంపియాడ్, డిజిటల్ తరగతుల శిక్షణతో విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తూ, ఎంతోమంది విద్యార్థిని, విద్యార్థులను అత్యున్నత రంగంలో, ఉత్తమ బాధ్యతలు చేపట్టి.. మా విద్యార్థినీ, విద్యార్థులు ఈ రాష్ట్రంలోనే ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్నామనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు.







ఆ.వె.
చదువె దారి చూపి సంస్కృతి నేర్పుర
చదువు వల్ల బెరుగు సంపదల్ల
చదువు తోడనెంతొ సంస్కారమబ్బుర
విను మహేంద్ర మాట వెలుగు బాట

ఆ.వె.
లక్ష్య మెంచి జ దువు లక్షణంగా నీవు
కార్యసిద్ధి బొంద కలలనెంచి
ధైర్య మెపుడు జెడకు దారిని దప్పియు
విను మహేంద్ర మాట వెలుగు బాట

ఆ.వె.
పుస్తకాలు జదివి మస్తకాలనుబెంచి
మనిషి జీవితాన మంచి జేయు
సక్కనైన జదువు
సంద్రమంతయునుండు
సమత మమత దెలుపు సక్కగాను

– పిన్నింటి మహేంద్రారెడ్డి, కవి,
9441732792





బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించండి

నవతెలంగాణ,- గజ్వేల్



'బడిఈడు పిల్లలను బడిలో చేర్పించండి. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత స్థాయి విద్యాబోధన అందిస్తున్నాం. ప్రైవేట్ పాఠశాలలో సరైన వసతులు ఉండవు. ప్రభుత్వం అన్ని విధాల మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాల కొత్త రూపుదిద్దుకుంటున్నాయి' అని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. బడిబాడ కార్యక్రమంలో వర్గల్, ములుగు, జగదేపూర్, మర్కుక్, తూప్రాన్ మనోహరాబాద్, గజ్వేల్, కుకునూరుపల్లి, కొండపాక మండలాల్లో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ఒక్కో మండలంలో ఇప్పటికే 200 నుండి 300 వరకు విద్యార్థులు చేరారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి ఫలితాలు వస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులను ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో చర్చించి విద్యార్థులను పాఠశాలలను చేర్పించే ప్రయత్నం చేస్తున్నారు. మంచి ఫలితాలే రావడం వల్ల విద్యార్థులు తల్లిదండ్రులు సైతం ప్రభుత్వ పాఠశాల వైపు మొగ్గు చూపుతున్నారు. అనుభవజ్ఞులైన, ఉపాధ్యాయులతో ఉన్నత విద్యను అందించాలని తపనతో ప్రభుత్వం ఉన్నది. బోధించడానికి ఎప్పటికప్పుడు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. విద్యార్థుల కోసం ఆంగ్లం బోధించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఉర్దూ ఇంగ్లీష్ కూడిన ద్విభాష వాచకాలను నాణ్యతతో ముద్రించి ఉచితంగా అందిస్తున్నారు. పాఠశాలలో చేరిన విద్యార్థులకు రెండు జతల దుస్తులను అందిస్తున్నారు. నాణ్యమైన సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందించడమే కాకుండా ఇటీవల ప్రభుత్వం రాగి అంబలి కూడా అందిస్తున్నారు. ఒకటి నుండి ఐదు తరగతులు చదివే పిల్లలందరికీ మంచి ఫలితాలు సాధించేందుకు తొలిమెట్టి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 6 నుండి 9 వరకు చదువుతున్న పిల్లలందరికీ కూడా సబ్జెక్టులవారిగా తగిన సామర్థ్యాలను పొందడానికి సభ్యుల అభ్యాస అభివృద్ధి అనే కార్యక్రమాలు చేపడుతున్నారు. పదో తరగతి చదివే పిల్లలందరికీ ఉత్తమ ఫలితాలు సాధించేలా వారికి అభ్యాస దీపికలు అందిస్తున్నారు. వీటి ద్వారా పరీక్షల్లో పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు నోట్ బుక్స్ అందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చేరెందుకు రీడింగ్ కార్నర్లలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివించేలా విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి బడిబాట కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పాలి. తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు నిర్వహించుకుంటున్న నేపథ్యంలో విద్యాభివృద్ధికి కృషి చేసిన తీరును గ్రామీణ ప్రాంతంలో ఉపాధ్యాయులు బడిబాట ద్వారా ప్రజలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. దీని ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని ఉపాధ్యాయులు అంటున్నారు. గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్, చేర్యాల తదితర పాత తాలూకా పరిధిలో బడిబాట కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది. ఏదేమైనా బడిబాట ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయి.





జ్ఞాన జ్యోతి గురువు

తాను కాలుతూ
తనచుట్టు చీకటిని పారదోలి
వెలుగు నింపి
లోకాన్ని చూసే దృష్టిపెంచి
శోకాన్ని జయించే
శక్తి నింపేది గురువు

అక్షర బీజాలు వేసి
నీతి ఫలాలు పండించి
జాతినేకము చేయ జాగృతము చేసి
ప్రగతి రథమునడిపె
నైపుణ్యము నింపేది గురువు

నవయుగ నిర్మాణము చేయ
యువశక్తిని ఉత్తేజపరచి
భావితరాలకు భరోసపెంచేటి
బాధ్యతను గుర్తించే
బాటలో నడిపించి
సరిహద్దును కాపాడె సిపాయిగ
కర్తవ్య బోధను నింపేది గురువు

తనకంటె ఎత్తులో
నిలబెట్ట తపించు తాను
ఎదిగిపోయినపుడు
ఒదిగేలా ఉండేటి
ఓర్పునేర్పి మార్పు తెచ్చి
సత్య మార్గమందు
సాగేటి నడతను
నిష్టతోడ శిష్టత నేర్పించు గురువు

– డా.బి.సుధాకర్, సిద్దిపేట,
9849243908



జ్ఞానం అంటే ఏమిటి?



మానవవాదానికి బీజాలు విజ్ఞాన శాస్త్రంలోనే ఉన్నాయి. ఏ మతంలోనూ లేవు. అందుకే జ్ఞానాన్ని మత రహిత స్థాయికి తెచ్చుకోవాలి. ప్రాపంచిక దృక్పథంతో, విశాల భావాలతో మానవ జాతి అంతా ఒకటేనని జన్యుశాస్త్రం అందించిన జ్ఞానాన్ని స్వీకరిస్తే ప్రతి ఒక్కరూ మానవవాదులే అవుతారు. మతం చుట్టూ తిరిగేదే 'జ్ఞానం' అనే ఆలోచన సమాజంలో బాగా నాటుకు పోయింది.ఏ దేశమైనా, ఏ మతమైనా ఇదే భావనని జనంలో స్థిరపరిచాయి. కాలం గడుస్తున్న కొద్దీ జ్ఞానానికీ మతానికీ దూరం పెరుగుతూ వచ్చింది. జ్ఞానం ఏ మతం చుట్టూ ప్రదక్షిణలు చేయదని సర్వ స్వతంత్రంగా ఎదుగుతుందని, తనను నమ్ముకున్న జనం ఎదుగుదలకు తప్పక తోడ్పడుతుందని తేలింది. మనిషి, మనిషిగా మారడానికి, మారి నిలబడడానికీ, నిలబడి ఎదగడానికీ జ్ఞానం నిరంతరం కృషి చేస్తూనే ఉంటుంది. అతణ్ణి ఈర్ష్య ద్వేషాల నుంచి, అసూయ ప్రతీకారాల నుంచి, మూఢనమ్మకాల నుంచి బయట పడేసి, నైతిక జీవిగా కొనసాగడానికి దోహదం చేస్తుంది. విజ్ఞాన శాస్త్రాన్ని తన సృజనాత్మకతతో సాంకేతిక శాస్త్రంగా తీర్చిదిద్దుకోగల సామర్థ్యం కేవలం మనిషికే ఉంది. ఆ సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచిని పెంపొందించడానికి మాత్రమే ఉపయోగించుకోవాలి. మనిషిలోని స్వార్థం వెర్రితలలు వేస్తే సాంకేతిక పరిజ్ఞానం మానవ వినాశనానికి దారితీస్తుంది. ఆ విషయం కూడా గుర్తుంచుకోవడం మంచిది. విజ్ఞానాన్ని మత రహిత స్థాయికి ఎందుకు తీసుకు పోవాలి. మతం ఉంటే నష్టమేమిటి? అని ఎవరైనా ప్రశ్నిస్తే అందుకు మనం ఈ విధంగా సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. అబద్ధాలతో నిజాలు జత కట్టవు. వాస్తవాలు ఊహల్లో తేలిపోవు. ఊహల్లో తేలిపోతే తేలి పోవచ్చు.. అవి అప్పుడు వాస్తవాలుగా మిగలవు. మత గ్రంథాలలో ఉన్న స్వర్గ నరకాలకు అడ్రస్‌లు లేవు. శతాబ్దాలుగా భక్తులెవరూ తమ దేవీ దేవతల మొబైల్ నెంబర్లు సంపాదించలేకపోయారు. గ్రహాలన్నీ దేవతలకు నివాసాలని అంటారు కదా? మరి రాకెట్లలో గ్రహాంతర యానం చేసే మన మానవ మాత్రులకు వారు ఎక్కడా కనపడరెందుకూ? అయినా గతంలో విశ్వసించినట్టు గ్రహాలు దేవతల నిలయాలని ఇప్పుడు ఎవరూ విశ్వసించడం లేదు. ఇక్కడ భూమి మీద సాంకేతిక పరిజ్ఞానం పెరగడం వల్లనే కొద్దిమంది పరిపాలకులు కోట్ల మంది జనాన్ని అదుపులో పెట్ట గలుగుతున్నారు. మరి ఈ సాంకేతిక పరిజ్ఞానం దేవీ దేవతల మీద పని చేయడం లేదు. ఎందుకంటారా? వారు నిజంగా ఉంటే పని చేసేది.లేని వాళ్ళ మీద ఎలా పనిచేస్తుంది చెప్పండి? అందుకు కారణం కూడా ఉంది. భ్రమ భ్రమలతో కలుస్తుంది. వాస్తవాలు వాస్తవాలతో మాత్రమే అతుకుతాయి. నిన్న రాత్రి నిద్రలో కన్న కలలు ఇవ్వాళ రాత్రి కూడా కను - ప్రమాదం లేదు. పొద్దున వాస్తవంలో మోటారు సైకిల్‌పై వెళుతూ రాత్రి కన్న కలలు కంటానంటే యాక్సిడెంట్ అవుతుంది.ఒక వాస్తవాన్ని భ్రమలతో కలుపుతానంటే ఇలాగే ప్రమాదాలు జరుగుతాయి. వాస్తవాల ఆధారంగా బతికే వాడికే, తనకు జ్ఞానం ఉందన్న స్పృహ ఉన్నవాడికే విజ్ఞానం అందుబాటులోకి వస్తుంది.మతాల మాయలో పడితే తెలివి తేటలు కాదు గదా మూర్ఖత్వం అబ్బుతుంది! అప్పుడు అందుకు తగిన వేషం ఒకటి వేసుకుని ఎంచక్కా వ్యాపారం చేసుకోవచ్చు. సిగ్గూ ఎగ్గూ, నైతికత అన్ని వదిలేసినవాడు ఇక ఏం చేస్తాడూ? తోటి మనుషుల్ని మోసం చేస్తాడు. అన్ని మతాల గురువులు, ప్రబోధకులు, ముల్లాలు, పాస్టర్లు, పురోహితులు, ప్రవచనకారులు చేస్తున్న పని ఇదే! పాకే జంతువు నుండి పక్షి రావడం, వానరం నుంచి మనిషి రావడం అనేది వీరు తెలుసుకోరు. తెలుసుకున్నా అర్థం చేసుకోరు. ఆత్మ, జన్మ, పునర్జన్మల గూర్చిన పరిజ్ఞానమే 'జ్ఞానం' అని అనుకుంటూ ఉంటారు.ఆధునిక జన్యుశాస్త్రం చెప్పే వంశ పారంపర్య లక్షణాలు వీరికి విచిత్రంగా తోస్తాయి. వంద, రెండు వందల సంవత్సరాల చరిత్ర చూసుకుని మాది గొప్ప వంశం, మా కులం గొప్పది,మా మతం గొప్పది అని విర్రవీగడం హాస్యాస్పదమైన విషయం. ఇంకా వెనక్కి వెళ్లి చూసుకుంటే వేల సంవత్సరాల క్రితం మన పూర్వీకులు ఎక్కడ ఉండేవారో, ఎలా ఉండేవారో, ఎటు నుండి ఎటు వలస వెళ్ళారో, వారి మత విశ్వాసాలేవో, ఎవరు ఎవరిని పెళ్లి చేసుకున్నారో ఎవరికి తెలుసు? అందువల్ల ఏదో రెండు, మూడు తరాల వంశ చరిత్ర చూసుకుని విర్రవీగడం మూర్ఖత్వం అవుతుంది. ఇంకా కొంచెం వెనక్కి వెళితే అందరమూ ఆ మహా మిశ్రమ మానవ జాతి నుంచి వచ్చిన వాళ్ళమేనని తెలుసుకుంటాం! మానవ వాదులుగా మారడానికి తెలుసుకోవాల్సిన మొదటి అంశం-జ్ఞాన గుళిక ఇదే ! మార్పు అంతర్గతంగా వారిలోంచే రావాలి. వారు తమ వివేకాన్ని కొద్ది కొద్దిగా ఉపయోగిస్తూ ఉంటే తప్పకుండా మార్పు వస్తుంది. దేనివల్ల ఈ సమాజం ఈ ఇరవై ఒకటవ శతాబ్దంలోకి వచ్చిందో ముందు గ్రహించుకోవాలి. దేవుడు, దెయ్యం ఆత్మ, పరమాత్మ, ఆధ్యాత్మికత, ధ్యానాల వల్ల రాలేదు. కేవలం వైజ్ఞానిక స్పృహతోనే, వైజ్ఞానిక పరిశోధనలతోనే వచ్చింది. ఇవే మనల్ని ఇంకా ముందుకు తీసుకుపోతాయి. మనిషి తాను కష్టపడే తత్వాన్ని, నిజాయితీని, నైతికతను వదిలేస్తే ఎదురయ్యే ప్రమాదాలు చాలా ఉన్నాయి. వదిలేయకుండా ఉండగలగడమే జ్ఞానం! పొరపాటున జనం పెత్తందారీ వ్యవస్థకు లొంగిపోతే గనక తీరని నష్టాన్ని ఎదుర్కొనాల్సి వస్తుంది. ఇక్కడ మరొక పెద్ద ప్రమాదం పొంచి వుంది. పెత్తందారీ సంస్కృతి గనక సాంకేతిక శాస్త్రాన్ని తన అధీనంలోకి తీసుకుంటే అది మానవ స్వేచ్ఛనే హరిస్తుంది. అంతే కాదు మానవ జాతిని తుదముట్టించే ప్రమాదం కూడా ఉంది. పరిస్థితులు అంతగా విషమిస్తే వాటిని అదుపులోకి తేవడానికి అసలు మనిషే ఉండడు కదా? విజ్ఞాన శాస్త్రం రెండంచుల కత్తి లాంటిది. ఎటు వాడుతున్నాం? ఎంత వాడుతున్నాం? ఎలా వాడుతున్నాం? వంటివి తెలియాలి.విజ్ఞాన శాస్త్రాన్ని ఎలా వాడుకోవాలో తెలుసుకోవడమే జ్ఞానం.దీని మీద మత ఆధిపత్యం ఉండకూడదు. ఎందుకంటే గతంలో ముక్కు మూసుకుని చేసిన తపస్సుల వల్ల ఎవరూ ఏమీ సాధించలేదు. ఇక ముందు కూడా సాధించ లేరు.సాధించారని చెప్పుకునే మహిమలు కేవలం అసత్యాలు మాత్రమే! ఆ పద్ధతులు మానేసి మనిషి తనలోని స్వార్థాన్ని, కుత్సిత బుద్ధిని తగ్గించుకుంటే సత్వరం ఇంకా మంచి ఫలితాలు వస్తాయి. చిత్తశుద్ధి గల యువతీ యువకులు హేతువాదులైతే, నిరీశ్వర వాదులైతే, సైన్సు కార్యకర్తలయితే.. వారు రాజకీయంగా ఎదిగి అధికారం చేపట్ట గలిగితే ఈ ప్రపంచం రూపురేఖలు మారతాయి. మానవత్వం వెల్లి విరిస్తుంది. మతాల పరిధిలో 'జ్ఞానాన్ని' గిరికీలు కొట్టిస్తున్న కుట్రను బద్దలు కొట్టి పైకి ఎదిగితేనే.. ఎవరికైనా "జ్ఞానం - అంటే ఏమిటీ?" అనే జ్ఞానోదయం అవుతుంది.

- డాక్టర్ దేవరాజు మహారాజు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, జీవశాస్త్రవేత్త

అంబేద్కర్ డిగ్రీ, కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్: డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ డిగ్రీ (బీ.ఏ/బీ.కాం/బీ.ఎస్సీ) కోర్సులు, , ప్రవేశానికి అడ్మిషన్ నోటిఫికేషన్ 2023-24 విద్యా సంవత్సరానికి విడుదల అయినట్లు అధ్యయన కేంద్ర సమన్వయకర్త డాక్టర్ ఎం. భవాని ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా కోర్సుల్లో చేరడానికి విద్యార్హతలు, తదితర వివరాలను www.braouon line.in, www.braou.ac.in లో చూడాలన్నారు.గత విద్యాసంవత్సరం మొదటి, రెండవ సంవత్సరం అడ్మిషన్ పొందిన విద్యార్థులు రెండో సంవత్సర, మూడవ సంవత్సరం ట్యూషన్ ఫీజును, చెల్లించలన్నారు.



పటాన్‌చెరుకు సీఎం రాక

- కొల్లూరులో ఆదర్శటౌన్ షిప్ ప్రారంభం
- రూ.1432 కోట్ల వ్యయంతో 15600 ఇళ్ల నిర్మాణం
- పటాన్‌చెరులో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి భూమిపూజ
- పారిశ్రామిక ప్రాంతంలో అత్యాధునిక వైద్య సేవలకు శ్రీకారం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు గురువారం పటాన్‌చెరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, భూమిపూజ నిర్వహించనున్నారు. పార్టీ పరంగా నిర్వహించే బహిరంగ సభలో పాల్గొన్ని ప్రసంగించనున్నారు. పది నెలల తర్వాత సీఎం సంగారెడ్డి జిల్లాలో పర్యటించనున్నారు. భారీ వ్యయంతో నిర్మించిన కొల్లూరు ఆదర్శ టౌన్ షిప్‌ను ప్రారంభించడంతో పాటు పటాన్‌చెరులో నిర్మించనున్న అత్యాధునిక సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. సీఎం పర్యటనను జయప్రదం చేసేందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, ఇతర అధికారులు, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సీఎం టూర్ షెడ్యూల్

- సీఎం కేసీఆర్ గురువారం పటాన్‌చెరు నియోజకర్గంలో పర్యటించనున్నారు.
- ఉదయం 10 గంటలకు ప్రగతి భవన్ నుంచి బయలుదేరుతారు.
- 10.30 గంటలకు రామచంద్రాపురం మండలంలోని కొల్లూరుకు చేరుకుని డబుల్‌బెడ్ రూం ఇళ్లను ప్రారంభిస్తారు.
- 11.10 గంలకు కొల్లూరు నుంచి బయలుదేరుతారు.
- 11.30 గంటలకు కొండకల్/వెలమల గ్రామంలో మేధా రైల్ కోచ్ ప్యాక్టరీని ప్రారంభించి ఉద్యోగులతో మాట్లాడుతారు.
- 12.10 గంటలకు కొండకల్ నుంచి బయలుదేరుతారు.
- 12.30 గంటలకు పటాన్‌చెరు పట్టణానికి చేరుకుంటారు. స్థానికంగా నిర్మించనున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన పనులకు భూమి పూజ చేస్తారు. స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు.
- 1.30 గంటలకు సభ ముగించుకుని తిరిగి ప్రగతి భవన్ బయలుదేరుతారు.

సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణానికి భూమిపూజ

పటాన్‌చెరు నియోజకవర్గం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందింది. వందలాది పరిశ్రమలు నెలకొల్పబడ్డాయి. కార్మిక, ఉద్యోగ వర్గంతో పాటు వివిధ పనులు చేసుకునే నియోజకవర్గ ప్రజలకు స్థానికంగా అత్యవసర అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో లేవు. నియోజకవర్గ ప్రజలతో పాటు కార్మికులకు మెరుగైన వైద్యం అందించేందుకు స్థానికంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించాలని 2005లోనే వివిధ స్వచ్ఛంద సంస్థలు నివేదించాయి. పారిశ్రామిక ప్రాంతంలో ఆసుపత్రి నిర్మాణం చేయాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ 2017లోనే నిర్ణయించింది. అందులో భాగంగా పటాన్‌చెరులో 4 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మించనున్నారు. కాలుష్య నియంత్రణ మండలి నుంచి రూ.138.65 కోట్ల నిధులు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.46.21 కోట్లు నిధులతో ఆ సుపత్రిని నిర్మించనున్నారు. ఆసుపత్రి నిర్మాణం పనులకు సీఎం కేసీఆర్ భూమి పూజ నిర్వహించనున్నారు. ఆసుపత్రి భవన నిర్మాణ పనుల్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయనున్నారు. ఆసుపత్రి నిర్మాణం పూర్తయితే నియోజకవర్గ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందనున్నాయి.

కొల్లూరులో ఆదర్శ టౌన్‌షిప్

పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని కొల్లూరులో ఆదర్శ టౌన్ షిప్ పేరిట నిర్మించిన డబుల్ ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది. భారీ వ్యయంతో నిర్మించిన ఇళ్లను పేదలకు పంపిణీ చేయనున్నారు. 145 ఎకరాల విస్తీర్ణంలో రూ.1432.50 కోట్ల వ్యయంతో ఒకే చోట 15600 ఇళ్లను నిర్మించారు. జీ 9లో 38 బ్లాకులు, జీ 10లో 24 బ్లాకులు, జీ 11లో 55 బ్లాకులు కలిపి 117 బ్లాకులు నిర్మించారు. వేలాది మంది నివాసముంటేందుకు వీలుగా కట్టిన ఇళ్లతోపాటు ఇతర సకల సదుపాయల్ని ఏర్పాటు చేశారు. అవుటర్, ఇన్నర్ రోడ్ల నిర్మాణం, నీటి సంపులు, మురుగునీటి శుద్ధి ప్లాంటు, పార్కులు, సబ్‌స్టేషన్, ఆసుపత్రులు, హైస్కూల్, పెట్రోల్ బంక్, బ్యాంకు, మార్కెట్, పార్కింగ్ సదుపాయం ఇలా అనేక సదుపాయాల్ని ఏర్పాటు చేశారు. సీఎం చేతుల మీదుగా ఐదుగురు లబ్దిదారులకు ఇళ్లను పంపిణీ చేయనున్నారు. మిగతా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతుంది. ఫైనల్ అయిన వెంటనే గ్రేటర్ హైదరాబాద్‌లోని నిరుపేదలకు సొంతింటి కళ నెరవేరనుంది.

భారీ బహిరంగ సభ

పటాన్‌చెరు నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి నాయకత్వంలో సభకు ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గం నుంచి 30 వేల మంది వరకు జన సమీకరణ చేయనున్నారు. సభాస్థలితో పాటు సీఎం పర్యటనకు భారీ ఏర్పాట్లు చేశారు. కొల్లూరులో ఉదయం 12.30 గంటలకు ఇళ్లను ప్రారంభించిన అనంతరం పటాన్‌చెరులో ఆసుపత్రి నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తారు. తర్వాత అక్కడే ఏర్పాటు చేసిన సభలో సీఎం పాల్గొంటారు. సీఎం సభకు నియోజవర్గం నుంచి భారీ జన సమీకరణ చేశారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలు, వివిధ పథకాల్లో లబ్దిపొందుతున్న ప్రజలు, పార్టీ సానుభూమి పరుల్ని సభకు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఎన్నికలు సమీపించినందున పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి కొన్ని వరాలను సీఎం కేసీఆర్ ప్రకటించే అవకాశముంది. సీఎం సభ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపుకు దోహదపడే అవకాశంలేకపోలేదు.

భారీ బందోబస్తు

సీఎం పర్యటన సందర్భంగా ఏలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. సీఎం పర్యటించే కొల్లూరు, పటాన్‌చెరు ప్రాంతంలో భారీగా పోలీసులు మోహరించి బందోబస్తు నిర్వహించనున్నారు. సీఎం పర్యటించే రూట్‌మ్యాప్ ప్రాంతంలో ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా సంగారెడ్డి ఎస్పీ రమణకుమార్ నేతృత్వంలో పటాన్‌చెరు డీఎస్పీ పర్యవేక్షణలో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. సీఎంతో పాటు మంత్రి హరీశ్‌రావు, జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, జెడ్పీ చైర్మన్ ఇతర ప్రజా ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొననున్నారు.



నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం 22 జూన్ 2023

సీఎం రాక కోసం జహీరాబాద్ ఎదురుచూపు?

– ఎన్నికలప్పుడు తప్ప ఈ ప్రాంతాన్ని పట్టించుకోవడం లేదని ఆవేదన

నవతెలంగాణ-జహీరాబాద్

ఎన్నికల బహిరంగ సభల సమయంలో తప్ప జహీరాబాద్ నియోజకవర్గం వైపు మరోమారు సీఎం కేసీఆర్ చూడట్లేదని.. దీంతో హామీలన్నీ అమలుకు నోచుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సమస్యల పరిష్కారానికి సీఎం తమ ప్రాంతానికి రావాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎన్నికల సమయంలో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివద్ధి చేస్తానని.. తాను కుర్చీ వేసుకొని కూర్చుని నారింజ డ్యామ్‌ను అభివద్ధి చేసి జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలకు తాగు, సాగుకు నీరు అందిస్తానని సీఎం హామీ ఇచ్చారు. ఇప్పటికీ అది అమలుకు నోచుకోలేదు. గత సంవత్సరం నారాయణఖేడ్ నియోజకవర్గంలో సంగమేశ్వర, బసవేశ్వర నీటి ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసినప్పుడు.. త్వరలోనే జహీరాబాద్ నియోజకవర్గంలో పర్యటిస్తానని.. ఝరాసంగంలోని మందిరం అభివద్ధికి శంకుస్థాపన చేస్తానని హామీ ఇచ్చారు. కేతకే సంగమేశ్వరుడు నేటికీ ముఖ్యమంత్రి కోసం ఎదురు చూస్తూనే ఉన్నాడు. మాజీ మంత్రి మహమ్మద్ ఫరీదోద్దీన్ మతి చెందినప్పుడు అంత్యక్రియల్లో సీఎం పాల్గొంటున్నారని అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినా.. అయినా ఆయన పాల్గొనకపోవడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. ఇదే కాకుండా జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండలంలో గల ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించి.. దాన్ని కూడా అభివద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ హామీలన్ని అమలుకు నోచుకోలేదు. దీంతో ముఖ్యమంత్రి జహీరాబాద్ పర్యటనకు వస్తే తమ సమస్యలు తీరుతాయని నియోజకవర్గంలోని ప్రజలు వేయికళ్లతో ఎదురు చూస్తున్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి రాష్ట్ర సరిహద్దులో ఉన్న జహీరాబాద్ నియోజకవర్గం వైపు సమయం కేటాయించకపోవడం పట్ల స్థానికుల్లో పలు రకాల చర్చలు నడుస్తున్నాయి. ఇప్పటికైనా జహీరాబాద్ పర్యటన చేసి నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

కొల్లూర్ డబుల్ ఇండ్లను నేడు ప్రారంభించనున్న ముఖ్యమంత్రి



నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరు ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నేడు(గురువారం) సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు. ఈ డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు కేసీఆర్ నగర్‌గా నామకరణం చేశారు. ఇందులో సకల సౌకర్యాలు ఉండేలా మార్కెట్, ప్రైమరీ హెల్త్ సెంటర్, కమ్యూనిటీ హాల్, క్రీడా ప్రాంగణం, దుకాణాలు మొదలగు అన్ని సదుపాయాలను కల్పించి మోడల్ డబల్ బెడ్ రూమ్ ఇండ్లుగా తీర్చిదిద్దారు. 15,660 ఇండ్లను నేడు ఉదయం 11 గంటల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ లాంఛనంగా ప్రారంభించి కొంతమంది లబ్ధిదారులకు అందజేస్తారు. సుమారు రూ.1355 కోట్లతో 11 అంతస్తుల్లో 15, 660 ఇండ్లను అత్యున్నత ప్రమాణాలతో మోడల్ టౌన్షిప్‌గా నిర్మాణం చేపట్టింది. మొత్తం 145 ఎకరాల్లో నిర్మించిన ఈ టౌన్షిప్ లోని ఒక్కో ఇంటి విస్తీర్ణం 580 చదరపు అడుగులు 117 బ్లాక్ లలో నిర్మించగా మౌలిక వసతుల కల్పనలతో కలిపి ఒక్కో ఇంటి నిర్మాణం కోసం ఖర్చు రూ: 8.65 లక్షలు చేశారు. మొత్తం 7,09,718 దరఖాస్తులు రాగా అందులో 3,54,967 లబ్ధిదారుల దరఖాస్తులు సరైనవని అధికారులు గుర్తించారు. ఇందులో గ్రేటర్ పరిధిలోని కొల్లూరు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎంతమందికి కేటాయిస్తారనేది స్పష్టత రాలేదు. లబ్ధిదారుల ఎంపిక ఇంకా పూర్తి స్థాయిలో కాలేదని అధికారులు చెబుతున్నారు. కాగా ప్రారంభోత్సవం రోజు 5 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా పంపిణీ చేసే విధంగా అధికారులు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. కాగా ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన నిమిత్తం కొల్లూరు ప్రాంతం మొత్తాన్ని పోలీసులు ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. మంత్రులు, జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులు దగ్గరుండి సీఎం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

పటాన్ చెరు పారిశ్రామిక వాడ ప్రజల కల నెరవేరుతున్న వేళ





- నేడు పటాన్‌చెరులో సీఎం కేసీఆర్ పర్యటన
- సభ స్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు
- పటాన్‌చెరులో 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి భూమి పూజ
- కొల్లూరులో డబుల్ బెడ్ రూమ్ ప్రారంభోత్సవం
- అభివృద్ధి చరిత్ర మాదైతే, అవరోధం చరిత్ర కాంగ్రెస్ పార్టీది

నవ తెలంగాణ – పటాన్ చెరు

నేటితో పటాన్ చెరు పారిశ్రామిక వాడ ప్రజల కల నెరవేరబోతున్నది. కొన్ని కొన్నేళ్లుగా ఎదురు చూస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా భూమి పూజ జరగబోతుంది. కొల్లూరులోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పటాన్‌చెరులో 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి శంకుస్థాపన, పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ విచ్చేస్తున్నారని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలిపారు. బుధవారం సాయంత్రం ముఖ్యమంత్రి సభాస్థలి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శరత్, ఎస్పీ రమణ కుమార్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డితో కలిసి మంత్రి హరీష్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ గురువారం ఉదయం కొల్లూరులో నిర్మించిన ఇండ్ల సముదాయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభిస్తారని చెప్పారు. ఈ సముదాయం ఆసియాలోనే అతిపెద్దదని తెలిపారు. 124 ఎకరాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం నిర్మించామని తెలిపారు. పటాన్ చెరులో రూ.183 కోట్లతో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేస్తారని తెలిపారు. సంగారెడ్డి జిల్లాకు మెడికల్ కాలేజీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఉచిత వైద్యం ఈ ప్రాంత కార్మికులకు అందుబాటులోకి రానుందని చెప్పారు. మొదట కొల్లూరులో డబుల్ ఇండ్ల సముదాయం ప్రారంభిస్తారని, ఆరుగురు లబ్దిదారులకు పట్టాలు అందిస్తారని తెలిపారు. తర్వాత నాగులపల్లిలో రైల్వే కోచ్ పరిశ్రామ ప్రారంభిస్తారన్నారు. కాంగ్రెస్ నాయకులకు పదవులు తప్ప మరేమీ అవసరం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ శతాబ్ద కాలం దగా చేసిందన్నారు. కాంగ్రెస్‌ను రాష్ట్రంలోనే కాక దేశంలోనే ఎవరూ నమ్మే పరిస్థితి లేదన్నారు. అభివృద్ధి చూసి సంతోషించాల్సిందిపోయి నిరసలు చేయడం సరికాదని హితవు పలికారు. అభివృద్ధి చరిత్ర మాదైతే, అవరోధం చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. రాజీనామాలు చేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది, రాజీ చరిత్ర కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా తీర్చిదిద్దామన్నారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పోలీస్ శాఖ సూచించిన ఏరియాలోనే వాహనాలు పార్కు చేయాలి: డీఎస్పీ



ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పటాన్‌చెరు పర్యటనను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు డీఎస్పీ భీమ్‌రెడ్డి తెలిపారు. గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు వచ్చే వాహనాలు పటాన్ చెరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ ఏరియా లోనే పార్క్ చేయాలన్నారు. సభాస్థలికి వచ్చే వీఐపీలు పట్టణంలోని మైత్రి మైదానంలో పార్కింగ్ చేయాలన్నారు. గుమ్మడిదల జిన్నారం మండలాలతో పాటు రామేశ్వరం బండ, ఇంద్రేశం, పెద్దకంజర్ల, చిన్నకంజర్ల గ్రామాల మీదుగా వచ్చే వాహనాలు జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో పార్కు చేయాలన్నారు. తెల్లాపూర్, ముత్తంగి రుద్రారం బానూర్ గ్రామాల వైపు నుండి వచ్చే వాహనాలు సాకి చెరువు పక్కనే ఉన్న ఇంకోర్ అపార్ట్మెంట్స్ ప్రాంగణంలో నిలపాలని సూచించారు. రామచంద్రాపురం, అమీన్పూర్, బీరంగూడ వైపు నుండి వచ్చే వాహనాలు పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణం, బసవేశ్వర విగ్రహం సమీపంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వాహనాలను పార్క్ చేయాలన్నారు. కార్లు ద్విచక్ర వాహనాల కోసం పట్టణంలోని మండల అభివృద్ధి కార్యాలయ ప్రాంగణంలో పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



నవ తెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలో అర్హులైన పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్రూంలు తక్షణమే ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. బుధవారం స్థానిక కేబుల్ కిషన్ భవన్లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాజయరాజు మాట్లాడుతూ జిల్లాలో డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం అనేక మంది పేదలు దరఖాస్తులు పెట్టుకుని.. ఇండ్లు రాకపోవడంతో తీవ్ర నిరాశలో ఉన్నారన్నారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు లేదా ఇంటి స్థలమైన తప్పకుండా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సదాశివపేట పట్టణంలో గతంలో ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వం సర్వే. నెం. 260లో 120 ఎకరాలు సేకరించిన భూముల్లో పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, పొజీషన్ చూపాలన్నారు. ఆత్మకూర్ గ్రామంలో సర్వే నెం. 170లో 7 ఎకరాలలో ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చినా పొజీషన్ చూపలేదన్నారు. సంగారెడ్డి పట్టణంలో సర్వే నెం. 430,155, కందిలో 615 సర్వే నెం. లో ఉన్న ప్రభుత్వ భూముల్లో పేదలకు వెంటనే ఇండ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ధరఖాస్తు చేసుకున్న పేదలందరికీ ఇండ్ల పట్టాలు ఇవ్వాలని, పట్టాలు ఇచ్చిన వాటన్నింటికి తక్షణమే పొజీషన్ చూపాలన్నారు. జహీరాబాద్, పటాన్చేరు, నారాయణఖేడ్, అందోల్, సంగారెడ్డి ప్రాంతాలలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూముల్లో అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్లను కూడా పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. పేదల ఇంటి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఐదు లక్షల రూపాయల సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్, నాయకులు రాజయ్య, కష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది

డీసీసీ అధ్యక్షులు తూంకూంట నర్సారెడ్డి

నవతెలంగాణ-మర్కుక్



రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని డీసీసీ అధ్యక్షులు తూంకూంట నర్సారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పాములపర్తిలో గల తన వ్యవసాయ క్షేత్రంలో మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల కోసం కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని దిశ నిర్దేశం చేశారు. మర్కుక్ మండలంలోని వివిధ గ్రామ కమిటీలను పున:నిర్మాణం చేయాలని సూచించారు. కార్యకర్తలు నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ కాంపిటీషన్ గురుంచి ప్రతి ఒక్క కార్యకర్త అవగాహన కలిగి ఉండలన్నారు. కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి ప్రమోద్ కుమార్, సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి, మర్కుక్ మండల అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, మర్కుక్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పత్తి నర్సింలు యాదవ్, నాయకులు తదితరులున్నారు.

కాంగ్రెస్‌లో చేరిన విశ్రాంత ఉద్యోగి

మండలం పరిధిలోని అంగడి కిష్టాపూర్ గ్రామానికి చెందిన విశ్రాంత విద్యుత్ ఉద్యోగి రేణిగుంట మోహన్, డీసీసీ అధ్యక్షులు తూంకూంట నర్సారెడ్డి సమక్షంలో బుధ వారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అంక్షారెడ్డి, మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్,గుర్రాల నర్సింలు, అంగడి కిష్టాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షులు కాసుల గోవర్ధన్ రెడ్డి నాయకులు రమేష్, రవి తదితరులున్నారు.

కొమురవెల్లి మల్లన్న ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు

నవ తెలంగాణ కొమురవెల్లి

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కొమురవెల్లి మల్లన్న ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సతీ సమేతంగా హాజరయ్యారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. పండితుల ఆధ్వర్యంలో రుద్ర హెూమం నిర్వహించారు. 108 కలశాలతో ఏర్పాటు చేసిన కలశ పూజను జ్యోతి ప్రచోదన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మల్లన్నకు ఎంతో విశిష్టమైన పట్నం పూజలో పాల్గొని ఆలయ గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆధ్యాత్మిక దినోత్సవ%శీ% పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా రాష్ట్రంలోనే అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉందని సాగు, తాగునీటి కొరత లేకుండా రిజర్వాయర్లు ఉన్నాయని తెలిపారు. జిల్లాను ప్రగతి పథంలో నడపడానికి కృషి చేస్తున్న అధికారులకు జిల్లా పాలన యంత్రాంగం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బాలాజీ, చైర్మన్ బిక్షపతి, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, ఆర్ ఐ శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఆలయ డైరెక్టర్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలలోనే నాణ్యమైన విద్య

నవతెలంగాణ-కోహెడ

ప్రభుత్వ పాఠశాలలలోనే నాణ్యమైన విద్య అందుతుందని కూరెళ్ల గ్రామ సర్పంచ్ గాజుల రమేష్ అన్నారు. బుధవారం మండలంలోని కూరెళ్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న పాఠ్య పుస్తకాలను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి పెడుతూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు బడులకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ బత్తిని శ్రీలత బిక్షపతి గౌడ్, వార్డు సభ్యులు గాజుల రవీందర్, ఈగ మల్లయ్య, కోనవేణి మంజుల రాజు, ఇట్టవేణి రేణుక కొమురయ్య, సంపంగి రామచంద్రం, పొన్నాల రవీందర్, బత్తిని వెంకన్న, పొన్నాల భాస్కర్, తిరుపతి, ప్రధానోపాధ్యాయుడు వసంత్ నాయక్, బిట్ల శ్రీనివాస్, బండారి సంగీత, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యాబోధన

నవతెలంగాణ రాయపోల్

ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నారని రాయపోల్ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రం ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాసం, దుస్తువులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్, ఉపాధ్యాయులు కృష్ణ, భాస్కర్, విజయ, ఉప సర్పంచ్ సత్తమ్మ, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, అంగన్వాడీ టీచర్లు ఆగమ్మ, పద్మ, సంతోష, రేఖ, ఎస్ఎంసి చైర్మన్ నర్సింలు, సీఆర్పి కుమారస్వామి, గ్రామస్తులు ప్రసాద్, ఇషాక్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



పలకరించిన చిరుజల్లులు

ఆలస్యంగా కురిసిన తొలకరి

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



మండుతున్న ఎండలతో జనం అల్లాడిపోతున్నారు. మరో పక్క అన్నదాతలు సాగు పనులు సాగక దిగాలు చెందుతున్నారు. బుధవారం సాయంత్రం తొలకరి జల్లులు కురిసే సరికి కాస్త ఉపసమనం కల్గించింది. నైరుతి రుతుపవనాలు ఆలస్యం కావడంతో జూన్ మాసం చివరి వరకూ చినుకు జాడ కనిపించలేదు. వర్షాలు పడకపోయే సరికి ఖరీఫ్ పంటల సాగు ముందుకు సాగలేదు. సీజన్ చేజారిపోతున్న వేళ చిన్నపాటి చిరుజల్లులు కురిశాయి. కొద్దిపాటి చినుకులే పడినప్పటికీ వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఉక్కపోత, ఎండల తీవ్రత నుంచి జనం కాస్త రిలీఫ్ పొందేందుకు చిరుజల్లులు ఉపయోగపడ్డాయి. సంగారెడ్డి జిల్లాలో పలు చోట్ల చిన్నపాటి చిరుజల్లులు కురిశాయి. జూన్ చివరి వారంలోనైనా వర్షాలు కురిస్తే తప్ప ఈ ఏడాది ఖరీఫ్ పంటలు సాగయ్యే పరిస్థితి ఉండదు. ఇప్పటికే పత్తి, ఇతర మెట్ట పంటల సాగుకు అదునుదాటిపోయింది. జులై రెండో వారం దాటితే పత్తి సాగు చేయడం వీలుకాదు. సాగు చేసినా పంట దిగుబడులు రాని పరిస్థితి ఉంటదని రైతులు ఆందోళన చెందుతున్నారు. జూన్‌లో 20 రోజుల పాటు ఒక్క రోజైనా చిన్న పాటి వాన పడలేదు. తీవ్రమైన ఎండలు కాశాయి. ఈ పది రోజుల్లోనైనా సరిపడ వానలు కురిస్తే ఖరీఫ్ ఆలస్యమైనా కలిసొచ్చే అవకాశముంది. ఈ ఏడాది నెల ముందే ఖరీఫ్ పంటలు సాగు చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. రైతుల్ని అటువైపు మళ్లించేందుకు అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రయత్నించారు. ఇంతలోనే జూన్ మాసంలో వర్షాలే కురియకపోయే సరికి నెల ముందు కాదు కథా మరింత ఆలస్యమైంది. భూమి ఉపరితలం తడిసేలా కూడా వర్షం పడలేదు. దీంతో పత్తి విత్తనాలు విత్తుకునేందుకు వీలుకాదంటున్నారు. ఇప్పటికే విత్తనం వేసిన చోట కొంత తేమ లభించే అవకాశముందని రైతులు పేర్కొంటున్నారు. జూన్ మాసంలో సాధారణ వర్షాపాతం 130 మిల్లీ మీటర్లు నమోదు కావాల్సి ఉండగా ఒక్కక మిల్లీ మీటర్ వర్షం కూడా పడలేదు.

మద్యం మత్తులో తల్లిని విచక్షణా రహితంగా గాయపరిచిన కొడుకు

నవతెలంగాణ-తొగుట

మద్యానికి బానిసై డబ్బుల కోసం తల్లిని కొడుకు విచక్షణా రహితంగా గాయపరిచాడని ఎస్ఐ బి.కరుణాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన బండారు బాలకృష్ణ కొద్ది రోజులుగా మద్యానికి బానిసై మద్యం డబ్బుల కోసం తల్లి వెంకటలక్ష్మిని వేధిస్తుండేవాడని తెలిపారు. సోమవారం రాత్రి 8 గంటలకు బాగా మద్యం తాగి వచ్చి మైకంలో తన తల్లిని డబ్బులు కావాలని వేధించాడన్నారు.

తన వద్ద డబ్బులు లేవని తల్లి నిరాకరించిందని, వెంటనే బాలకృష్ణ కోపంతో ఇంట్లో ఉన్న కత్తెర, చాకు తీసుకొని తన తల్లిపై విచక్షణా రహితంగా పొడిచాడని చెప్పారు. తీవ్ర గాయాలైన తనను పెద్ద కూతురు శ్వేతా వచ్చి గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడ నుండి మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారని తెలిపారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించామని ఎస్సై తెలిపారు.

చేర్యాల పెద్ద చెరువు మత్తడి స్థలాన్ని మున్సిపాలిటీకి రిజిస్ట్రేషన్ చేయాలి

మత్తడి పరిరక్షణ కమిటీ చైర్మన్ అవుశర్ల యాదయ్య

నవతెలంగాణ-చేర్యాల:

చేర్యాల పెద్ద చెరువు మత్తడి స్థలాన్ని మున్సిపాలిటీకి రిజిస్ట్రేషన్ చేయాలని మత్తడి పరిరక్షణ సమితి చైర్మన్ అవుశర్ల యాదయ్య, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందె బీరయ్య డిమాండ్ చేశారు. మత్తడి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బుధవారం మత్తడి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి చేసిన కబ్జాలకు వత్తాసు పలికిన స్థానిక బీఆర్ఎస్ నేతలు నేతలు తల ఎక్కడ పెట్టుకుంటారో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు.కాకతీయుల కాలం నాటి నుండి ఉన్న చేర్యాల పెద్ద చెరువు మత్తడి స్థలం, పశువుల అంగడిని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అక్రమంగా కబ్జా చేసి తన కుమార్తె తుల్జా భవాని రెడ్డి పేరు మీద రిజిస్ట్రేషన్ చేశారన్నారు. మత్తడి స్థలాన్ని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కబ్జా చేయడాన్ని నిరసిస్తూ న్యాయబద్ధంగా పోరాటం చేసిన 33 మంది అఖిలపక్ష జేఏసీ నాయకులపై అక్రమంగా కేసులు పెట్టించి దౌర్జన్యానికి పాల్పడుతూ ప్రశ్నించే గొంతులపై పోలీసులను అడ్డుపెట్టుకొని అరాచకాలకు పాల్పడ్డారన్నారు. ఈ స్థలాన్ని ముత్తిరెడ్డికి ధారాదత్తం చేసే క్రమంలో భాగంగా చేర్యాల పట్టణానికి వరద బూచి చూపి కాలువ తవ్వి చిన్న చిన్న కమతాల రైతుల నోట్లో మట్టి కొట్టి లక్షల రూపాయలు దండుకోవాలని కుటీల ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కుట్ర పూరిత పనులు సాగనివ్వమని ప్రజలు, రైతులు తిరుగుబాటు చేసే రోజులు దగ్గరలో నే ఉన్నాయన్నారు.ఇటీవల ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిని తన కూతురు తుల్జా భవాని రెడ్డి ప్రజల సమక్షంలో బహిరంగంగా అడ్డుకొని చేర్యాలకు సంబంధించిన భూమి నాది కాదని, నా సంతకం ఫోర్జరీ చేశారని నిలదీయడం ఎమ్మెల్యే చేస్తున్న భూ అక్రమాలకు నిదర్శనం అన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి భూమి అని చెప్పుకుంటున్న స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహం ముందు చేర్యాల పట్టణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ముత్తిరెడ్డి తన పద్ధతులు మార్చుకుని కబ్జా చేసిన భూమిని మున్సిపాలిటీకి అప్పగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చేర్యాల ప్రాంత ప్రజలు రాబోయే రోజుల్లో తరిమికొట్టక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దాసరి కళావతి, టిడిపి చేర్యాల మండల అధ్యక్షులు కూరారం బాల నరసయ్య, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొంగరి వెంకట్ మావో, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, జేఏసీ మండల కన్వీనర్ బొమ్మగాని అంజయ్య గౌడ్, అఖిలపక్ష జేఏసీ నాయకులు రాళ్లబండి నాగరాజు, కత్తుల భాస్కర్ రెడ్డి, ఆముదాల రంజిత్ రెడ్డి, ఆముదాల నర్సిరెడ్డి, పోలోజు శ్రీహరి, బండకింది అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు



నవతెలంగాణ-సంగారెడ్డి

నేడు(గురువారం) జిల్లాలో సీఎం పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎస్పీ యం. రమణ కుమార్ తెలిపారు. జిల్లాలోని పటాన్‌చెరులో నిర్మించ తలపెట్టిన ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భూమి పూజ కార్యక్రమానికి సీఎం విచ్చేయుచున్న సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం సుమారు 1600 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు. వివిధ జిల్లాల నుండి వచ్చిన పోలీసు సిబ్బందికి, అధికారులకు బ్రీఫింగ్ ఇచ్చామన్నారు. ముఖ్యమంత్రి వచ్చినప్పటి నుండి తిరిగి వెళ్ళేవరకు ఏమాత్రం ఏమరపాటుగా ఉండొద్దని, ఎలాంటి పరిస్థితుల్లోనూ తమకు కేటాయించిన ప్రదేశాన్ని వదిలి వెళ్లొద్దన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలుంటాయన్నారు. మీటింగ్ కు వచ్చే వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, ఏవైనా చిన్న చిన్న సమస్యలున్నట్లైతే సామరస్యంగా మాట్లాడి పంపాలన్నారు.

మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి



నవతెలంగాణ-హత్నూర

మహిళలు స్వశక్తితో స్వయం సమృద్ధి సాధించాలని ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ సునీత రెడ్డి అన్నారు. మహిళా కమిషన్ ఏఆర్‌ఈఎస్ ఎన్జీవో సహకారంతో పైలెట్ ప్రాజెక్టుగా దౌల్తాబాద్‌లో నిర్వహిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని బుధవారం ప్రారంభించి.. బాల్యవివాహాలు, సేఫ్ టచ్ అండ్ అన్ సేఫ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు 45 రోజుల కుట్టు శిక్షణ పూర్తిచేసుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని.. అందుకోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళల రక్షణ కోసం ఉన్న చట్టాలపై అవగాహన కల్పించడంతోపాటు ప్రభుత్వం చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, ఎంపీపీ నర్సింలు, రైతు సమన్వయ కమిటీ మండల కోఆర్డినేటర్ బుచ్చిరెడ్డి, సర్పంచ్ కొన్నాల వెంకటేశం, టిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ కిషోర్, మాజీ ఎంపీపీ లలిత, వెంకటేశం గుప్తా, శ్రీకాంత్, ఇబ్రహీం, అజీస్, గౌస్, ఏపీఎం శ్రీదేవి, మహిళా మండల అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఐడిఎబొల్లారం

నేడు పటాన్చెరు పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు విచ్చేస్తున్నారని.. సందర్భంగా సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని బొల్లారం మున్సిపల్ చైర్మెన్ కొలను రోజా బాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్‌తో కలిసి సమావేశం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో మెప్మా, మెడికల్,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



ఒకే దఫాలో లక్ష రూపాయల రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-కొండాపూర్

లక్ష రూపాయల రైతు రుణ మాఫీని ఒకే దఫాలో చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని తేర్పోల్ గ్రామంలో బుధవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జయరాజు మాట్లాడుతూ.. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీని నాలుగు విడతల్లో చేస్తామని గతంలో స్వయాన సీఎం కేసీఆర్ ప్రకటించారన్నారు. మొదట విడతగా రూ.25 వేల లోపు రుణం ఉన్న 5.83 లక్షల మంది రైతులకు రూ.1.197 కోట్లు రుణ మాఫీ చేశారన్నారు. రూ.50 వేల లోపు రుణానికి ప్రభుత్వం నిధులు జమ చేసింది. కానీ మిగిలిన విడతలను ప్రభుత్వం పట్టించుకోవట్లేదన్నారు. ఇలా కాకుండా లక్ష లోపు ఉన్న రైతుల రుణాన్ని ఏకకాలంలో మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కూరాకుల రాజయ్య, నాయకులు వెంకటేష్, మధుకర్, సుదర్శన్, వేణు తదితరులు పాల్గొన్నారు.

కోడూరు శరత్‌చంద్ర ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణానికి చెందిన కోడూరు శరత్ చంద్ర స్వచ్ఛందంగా 'అన్న ఫౌండేషన్' ఏర్పాటు చేసి సామాజిక కార్యక్ర మాలు చేసేందుకు నడుంబిగించారు. అందులో భాగంగా రేపు(శుక్రవారం) తన పుట్టిన రోజును పురస్కరించుకొని న్యూరో కేర్ హాస్పిటల్ వారి సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరం గౌతమ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ మెగా ఉచిత వైద్య శిబిర లో సుమారు ఐదువేల రూపాయల వైద్య పరీక్షలు మరియు మందులు అందజేస్తారన్నారు. రాఘవేంద్రనగర్ కాలనీలో గల స్థానిక భవిత జూనియర్ కళాశాలలో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల ఈ మేళ ఉంటుందన్నారు. ప్రజలందరూ సద్వినియోగ చేసుకోవాలన్నారు.



అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలివ్వాలి

నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని ఆత్మకూరు గ్రామంలో గల అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలను తక్షణమే ఇవ్వాలని.. గతంలో ఇండ్ల పట్టాలిచ్చిన పేదలందరికీ పొజిషన్ చూపించాలి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామంలో ఇండ్ల స్థలాల సమస్య ఉన్న పేదలతో బుధవారం సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఆత్మకూరు గ్రామంలో అనేకమంది పేదలు ఇళ్ల స్థలాలు లేక ఇరుకు ఇరుకు గదులలో నివాసం ఉంటున్నారన్నారు. ఈ గ్రామంలో గతంలో 170 సర్వే నెంబర్ అయిన ప్రభుత్వ భూమిలో ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారన్నారు. ఇండ్ల పట్టాలు పంపిణీ చేసి ఏండ్లు గడుస్తున్నా ఇప్పటివరకు పొజిషన్ మాత్రం చూపించలేదన్నారు. తక్షణమే ఇచ్చిన వారికి పొజిషన్ చూపించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికారులు స్పందించి తక్షణమే ఆత్మకూరు గ్రామ పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, ఇళ్ల స్థలాల పేదలు పుష్పమ్మ, పోచ మ్మ, సాయిబాబా, రాములు, యాదయ్య మల్లేశం, అంజమ్మ, లక్ష్మి, అనసూయ, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య



నవతెలంగాణ-న్యాల్‌కల్

సర్కారు బడుల్లో ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలు కల్పించి.. నాణ్యమైన విద్యను అందిస్తున్నదని పాఠశాల హెచ్ఎం విజయ కుమారి అన్నారు. మిర్జాపూర్ (బి) ప్రభు త్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులు యోగా దినోత్సవం నిర్వహించారు. యోగాతో ప్రశాంతత లభిసు ్తందని.. మానసికంగా దృఢంగా ఉంటారని హెచ్ఎం అన్నారు. ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుకొని 20 మంది పాసైన విద్యార్థులను మిర్జాపూర్ (బి) లోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు ప్రమోట్ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్ర మంలో జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం కందప్ప, ఉపాధ్యాయులు క్రిష్ణ కుమార్, హరినిత విద్యార్థులు ఉన్నారు.

అర్చకులకు నియామక పత్రాలు అందజేత



నవతెలంగాణ-మునిపల్లి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరిం చుకొని ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా మునిపల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన అర్చకులకు ధూప దీప నైవేద్య పథకం కింద నియామక పత్రాలు అందజేశారు. ఈ మేరకు మునిపల్లి మండలంలోని పోల్కంపల్లి, మేళసంఘం, హైదలపూర్, బుదేరా, మునిపల్లి గ్రామానికి చెందిన అర్చకులు అందోలులోని రంగనాథ స్వామి దేవాలయంలో ధూప దీప నైవేద్య పథకం కింద అందోల్ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ చేతుల మీదుగా అర్చకులుగా నియామక పత్రాలను అందుకున్నారు.

దశాబ్ది ఉత్సవాల్లో ఆధ్యాత్మిక శోభ













తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఉదయాన్నే ప్రజాప్రతినిధులు, అధికారులు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందోల్-జోగిపేట మున్సిపాల్టీలోని ప్రసిద్ధ శ్రీ రంగనాథ ఆలయంలో ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డిపల్లి మెథడిస్ట్ చర్చ్, స్టేషన్ మసీద్, ఝరాసంగాం కేతకీ ఆలయంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు సర్వమత ప్రార్థనలు, పూజలు చేశారు.

నవతెలంగాణ-జోగిపేట

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవంలో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా ఆందోల్ జోగిపేట మున్సిపాల్టీలోని ప్రసిద్ధ శ్రీ రంగనాథ దేవాలయంలో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేవాలయాల ఆధునికరణకు కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ధూప ధీప నైవేద్యం స్కీం కు సంబంధించి ఆందోల్ నియోజకవర్గంలో 39 మంది అర్చకులకు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎల్లయ్య, తహసీల్దార్ వెంకటేష్, ఎంపీడీవో సత్యనారాయణ, మున్సిపల్ చైర్మెన్ గూడెం మల్లయ్య, ఎంపీపీ జె.బాలయ్య మాజీ మార్కెట్ చైర్మెన్ మల్లిఖార్జున్, మాజి ఎంపీపీ రామాగౌడ్, బీఆర్ఎస్. నాయకులు చాపల వెంకటేశం, సార శ్రీధర్, గాజుల నవీన్, పులుగు గోపి, గాజుల అనిల్ కుమార్, తుపాకుల సునీల్ కుమార్, మహేష్ యాదవ్, బిర్ల.శంకర్, సత్యం, సుధాకర్ గౌడ్, శంకర్, గణేష్,, అర్చకులు శ్యామ్ రావు, దత్తు పంతులు తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డిపల్లి మెథడిస్ట్ చర్చ్, స్టేషన్ మసీద్, ఝరాసంఘం కేతకీ ఆల యంలో ఎమ్మెల్యే కే.మాణిక్‌రావు సర్వమత ప్రార్థనలు, పూజలు నర్విహించారు. ఈ సందర్భంగా జరిగిన ఆయా సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వన అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం దేవాలయాల, చర్చి, మసీదుల అభివృద్ధికి చేయూ తనిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల స్పెషల్ ఆఫీసర్ జయదేవ్, సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండప్ప, మాజీ ఆత్మ కమిటీ చైర్మెన్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మెన్ లు మహంకాల్ సుభాష్, అల్లాడి నర్సింలు, మురళి కృష్ణ గౌడ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సయ్యద్ మొహియుద్దీన్, కేతకి ఆలయ చైర్మెన్ వెంకటేశం, ఇప్పేపల్లి పీఏసీఎస్ చైర్మెన్ మచ్చెందర్ తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : ఆధ్మాత్మక దినోత్సవం సందర్భంగా మండలంలోని రేజింతల్ స్వయాంభూ సిద్ధివినాయక ఆలయంలో జెడ్పీటీసీ స్వప్న భాస్కర్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని.. రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ఈ ప్రాంత సంప్రదాయాలకు, ఆలయాలకు, పండుగలకు సీఎం కేసీఆర్ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంజమ్మ, డిఎల్పిఓ రాఘవరావు, సర్పంచ్ కుత్బోద్దీన్, ఎంపీడీఓ వెంకట్ రెడ్డి, సెక్రటరీ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే మండల పరిధిలోని మిర్జాపూర్(బి), కాకిజన్వాడతో పాటు పలు గ్రామాల్లో గల ఆలయాల్లో, చర్చిల్లో, మసీదుల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొని ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేశారు. నాయకులు మిర్జాపూర్ (బి) జగన్నాథ్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ గాయత్రి, చరణ్ రాజ్ తదితరులు ఉన్నారు ...

పుల్కల్ : పుల్కల్ గ్రామంలో ఉన్న శ్రీ మల్లికార్జున దేవాలయం వద్ద భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించి.. గ్రామస్తులందరికీ పురోహితుల ద్వారా ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రావణ్ కుమార్, ఎంపీటీసీ శ్రీనివాస్‌చారి, కార్యదర్శి ధనలక్ష్మి, పూజారి రవీందర్ స్వామి, పంచాయతీకార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి : మండలంలోని అంతారం గ్రామంలో గల రుక్మిణి పాండురంగ దేవాలయంలో పూజలు నిర్వహించారు. మునిపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు శైలజ స్థానిక అంతారం సర్పంచ్ ఎడ్ల శంకర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం









నవతెలంగాణ-జోగిపేట

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం నెహ్రూ స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు 9వ సంవత్సరం యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. వికాసానికి క్రమశిక్షణకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.అడవిరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లలిత, అకాడమిక్ కోఆర్డినేటర్ గోపాల్, శ్రీకాంత్, పండరి, అనసూయ అధ్యాపక బృందం పాల్గొన్నారు.



ఐడిఏబొల్లారం : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ జిల్లా సీనియర్ నేత టి. రవిందర్ రెడ్డి తన నివాసంలో యోగా ఆసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం దృష్ట్యా యోగా ఆసనాలు చేయాలని పిలుపనిచ్చారు. ప్రాచీన కాలం నుండి భారత దేశం లో యోగా ప్రతి ఒక్కరికీ జీవితంలో భాగం అయిందన్నారు.

జహీరాబాద్ : యోగా దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ పాఠశాలల్లో, పరిశ్రమల్లో యోగాసనాలు చేపట్టారు. వివిధ రెసిడెన్షియల్ పాఠశాలల లోని వివిధ తరగతులకు చెందిన విద్యార్థినిలు యోగసనాలు ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు. యోగా ప్రాముఖ్యత మరియు ఆరోగ్య జీవనానికి అవసరమగు విన్యాసాలు ప్రదర్శించారు. పట్టణంలోని పలు పరిశ్రమల్లో పరిశ్రమల నిర్వాహకులు కార్మికులకు సిబ్బందికి యోగ నిర్వహించి దాని ప్రాముఖ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, ఆయా పరిశ్రమల జీఎంలు, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

కొండాపూర్ : ఆరోగ్యమే మహాభాగ్యం అనే విషయాన్ని గుర్తించి.. యోగా ఆసనాలపై సాధనతో కొండాపూర్ మండలంలోని గంగారం ఉన్నత పాఠశాల విద్యార్థులు నేషనల్, రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందారు. ఉపాధ్యాయుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు యోగా నేర్చుకుంటున్నారు. కాగా అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం గంగారం పాఠశాలలో యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ బీమ్ సింగ్ హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ.. తన సర్వీస్ లో ఇప్పటివరకు ఎక్కడ ఇలాంటి పాఠశాలను చూడలేదన్నారు. విద్యార్థులకు అన్ని రకాలుగా తోడుండి.. వారిని ఉన్నత స్థాయికి పంపించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతగానో ఉందన్నారు. ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఇంతటి విజయాలను సాధించడానికి ముఖ్యంగా విద్యార్థులే కారణమన్నారు. వారి తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తుల సహకారంతోనే పాఠశాలకు నేషనల్ స్థాయి గుర్తింపు దక్కిం దన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, వెంకయ్య, ఎంపీఓ శ్రీనివాస్, సర్పంచ్ నర్సింలు, ఎంపీటీసీ కాంతయ్య, పంచాయతీ కార్యదర్శి మంజుల, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మునిపల్లి : తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం నాడు ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి సంధ్యారాణి,సబిత, వైద్య సిబ్బందితో కలిసి అంతర్జాతీయ యోగా నిర్వహించారు. వారుఅట్లాడుతూ యోగ ప్రతి రోజు సాధనచేస్తే శరీరానికి మెదడుకు ఏ గ్రత ఉంటుంది, బరువు తగ్గే అవకాశం ఉంటుంది, కీళ్ల నొప్పులు రాకుండా ఉంటుంది, జీర్ణ శక్తి పెరుగుతుంది, బద్ధకం తగ్గుతుంది, ఇలాంటి ఎన్నో ఉపయోగాలు ఉంటాయి కాబట్టి ప్రతి ఒక్కరుతమ తమ దిన చర్యలు యోగ అలవాటు చేసుకోవాలనిఅన్నారు. ఆయా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

జూన్ 16 లోపు కొత్తగా పట్టాపాస్ పుస్తకం వచ్చిన వారు, గతంలో పాస్ పుస్తకం వచ్చి రైతుబంధుకు దరఖాస్తు చేసుకోని వారు వెంటనే రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలని రేజింతల్ క్లస్టర్ ఏఈఓ సన్నిత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఏఈవో మాట్లాడుతూ.. క్లస్టర్ పరిధిలోగల రేజింతల్ ఖలీల్‌పూర్ , గంగ్వార్ , మిర్జాపూర్ (బి) గ్రావ ల్లో కొత్తగా పాస్ పుస్తకం వచ్చిన రైతులు రైతుబంధుకు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాపాస్ పుస్తకం జిరాక్స్, బ్యాంక్ పాస్ పుస్తకం జిరాక్స్, దరఖాస్తు ఫారంతో సమీపంలోని గ్రామ ఏఈవోని సంప్రదించా లన్నారు. పలువురి రైతులను నుంచి ఆయన దరఖా స్తులను తీసుకున్నారు. ఖలీల్‌పూర్ సుధాకర్‌రెడ్డి తదితరులుఉన్నారు.

ఆరె మరాఠాలను కులవృత్తుల జాబితాలో చేర్చండి

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఆరె మరాఠా కులాన్ని బీసీ కుల వృత్తుల కింద జాబితాలో చేర్చాలని ఆరె మరాఠా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శివాజీ పాటిల్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మరాఠా సంక్షేమ సంఘం అత్నూర్ గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ 15 కులాలకు చెందిన కులవృత్తుల వారికి ఆర్థిక చేయూతనం దిస్తుందని.. మరాఠా కులస్తులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని వారిని కూడా కుల వృత్తుల జాబితాలో చేర్చాలన్నారు. ప్రభుత్వం నిబంధనలకు అర్హులైన ఆరె కులస్తులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలన్నారు. ఆరె మరాఠా జిల్లా అధ్యక్షుడు శివాజీ పాటిల్, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంగ్రామ్ పాటిల్, మారుతీ పాటిల్ తదితరులున్నారు.

జయశంకర్ సార్ బాటలో నడవాలి





నవతెలంగాణ-జహీరాబాద్

ప్రొఫెసర్ జయశంకర్ సార్ చూపిన బాటలో ప్రతీ ఒక్కరు నడవాలని ఎమ్మెల్యే మాణిక్ రావు సూచించారు. బుధవారం ఆచార్య జయశంకర్ వర్ధంతి సందర్భంగా క్యాంపు కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జయశంకర్ సార్ అని కొనియాడారు. నీళ్లు, నిధులు, నియామకాలు సార్ కల అని.. సీఎం కేసీఆర్ ఆ కలను నిజం చేసి చూపించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల స్పెషల్ ఆఫీసర్ జయదేవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండప్ప, మాజీ మున్సిపల్ చైర్మెన్ లు మహంకాల్ సుభాష్, మురళి కృష్ణగౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మొహియుద్దీన్, మొగుడంపల్లి సర్పంచ్ బంగారు సురేష్, సీనియర్ నాయకులు వైజ్యనాత్, ఇజ్రాయిల్ బాబి, మధ్య రాంరెడ్డి, రామచందర్, సత్యం ముదిరాజ్, రవి, లవన్, జనార్ధన్‌రెడ్డి, లక్ష్మీకాంత్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త కీర్తిశేషులు ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన జిన్నారం లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి బీఆర్ఎస్ శ్రేణులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నేత వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ.. తొలి, మలి విడత తెలంగాణ ఉద్యమాలకు ప్రొఫెసర్ జయశంకర్ దిక్సూచిగా నిలిచిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ కోసం జీవితాంతం పోరాడారంటూ ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నేత వెంకటేశం గౌడ్ వెంట ఉప సర్పంచ్ సంజీవ,వార్డు సభ్యులు శ్రీధర్ గౌడ్, ఏర్పుల లింగం,కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు తోట నర్సింగ్ రావు,నీలం మోహన్, గోపి గౌడ్, రాజకుమార్, రాము, సత్యనారాయణ, అనిల్, శివ, అరుణ్, సంజీవ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు నాణ్యతగా చేయాలి



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్ మల్లికార్జున నగర్ కాలనీలో రూ.50 లక్షలతో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను బుధవారం స్థానిక కార్పొరేటర్ పుష్పనగేష్ మరి యు జలమండలి అధికారులు డిజిఎం శివకృష్ణ, మేనేజర్ జనార్ధన్ పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నాణ్యతతో పనులు చేపట్టాలని ఈ సందర్భంగా అధికార ులను, కాంట్రాక్టర్లను కార్పొరేటర్ ఆదేశించారు. డ్రైనేజీ లైన్ అనంతరం త్వరలోనే సీసీ రోడ్ వేయిస్తామన్నారు .వారితో కాలనీ అధ్యక్షులు రఘురాం రెడ్డి, విట్టల్, బల్ రెడ్డి, అరుణ్ సింగ్, సత్యనారాయణ, కృష్ణారెడ్డి,సీఎం మల్లేష్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు ఓ వరం



నవతెలంగాణ-కల్హేర్

అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన పేదలకు వైద్య ఖర్చులు భారం కావొద్దనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సీఎం సహాయనిధి.. పేదలకు ఓ వరం లాగా మారిందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. కల్హేర్ మండలంలోని బీబీపేట్ గ్రామానికి చెందిన మల్లా గౌడ్ భార్య దివ్య ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ.54,000 వేలు, అదే గ్రామానికి చెందిన మొగులాన్ సబ్ కుమారుడు ఇస్మాయిల్‌కు రూ.86,000 వేలు, కల్హేర్ మండలంలోని మీర్ఖాన్ పేట్ గ్రామానికి చెందిన రూబెన్‌కు రూ.16,000 వేలు, సిర్గాపూర్ మండలంలోని పోట్పల్లి ఇంద్రమ్మ, ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రవీందర్ రెడ్డికి రూ.1,50,000 సీఎం సహాయ నిధి చెక్కులను క్యాంప్ ఆఫీసులో లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలకు వైద్య ఖర్చులు భారం కావొద్దనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సాయం అందిస్తున్నదన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ రాఘవరెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజు, బాలు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

నీలం మధు ఎదుగుదలను ఓర్వలేకే కుట్రలు

- ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే దాడులు చేస్తారా..?
- బీసీలను అణచివేయాలని చూస్తే ఊరుకోం
- బీసీలంతా ఏకమై గుణపాఠం చెప్పడం తథ్యం


: జోగిపేట కౌన్సిలర్ కే. నాగరాజు



నవతెలంగాణ-జోగిపేట

బీసీ నేతలను అణగదొక్కాలని కొందరు చూస్తున్నారని, బీఆర్ఎస్ రాష్ట్ర నేత నీలం మధు ముదిరాజ్ ఎదుగుదలను కొందరు ఓర్వలేకపోతున్నారని జిల్లా బీసీ సంగం నాయకులు, ఆందోల్ జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు ఆరోపించారు. బుధవారం జోగిపేటలో నాగరాజు స్థానికలతో కలిసి మాట్లాడారు. పటాన్చెరు నియోజకవర్గంలో ఈనెల 22న సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా ఫ్లెక్సీల ఏర్పాటు విషయంలో నీలం మధు అనుచరుల పై దాడులు చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పటాన్చెరు నియోజకవర్గంలో పర్యటిస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పడానికి నీలం మధు ముదిరాజ్ పెద్ద ఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తుండగా ఫ్లెక్సీలను పెట్టకుండా అడ్డుకోవడమే కాకుండా భౌతిక దాడులకు దిగడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అగ్రకుల నాయకులు బీసీలపై ఇలాంటి చర్యలకు పాల్పడడం దురదృష్టకరమన్నారు. నీలం మధుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక ఫ్లెక్సీలను చింపి వేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగు జాడల్లో నడు స్తూ ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బీసీ నేత నీలం మధును అణచివేయాలని చూస్తే ప్రజలు ఊరుకోరన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీసీలంతా నీలం మధుకు అండగా నిలబడతామన్నారు. మరొకసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో బీసీలంతా ఏకమై తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.

నవతెలంగాణ 11
మెదక్
గురువారం 22 జూన్ 2023



రైతులు వానా కాలం పంటల కొరకు సమాయత్తం కావాలి

- మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి



నవతెలంగాణ-నార్సింగి : భారత వాతావరణ శాఖ రానున్న రెండు మూడు రోజులలో వర్షాలు పడతాయని ప్రకటించిన నేపథ్యంలో రైతులు వానా కాలం పంటలకు సమాయత్తం అవ్వాలని నార్సింగి మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి తెలిపారు. వర్షాలు పడ్డాక జూన్ చివరి వారం వరకు సోయాబీన్ విత్తనాలు విత్తుకోవచ్చని, అలాగే మొక్కజొన్న, మినుము, పెసర్లు జులై పదిహేను తేదీ వరకు విత్తుకోవడానికి వీలుంటుందన్నారు. పత్తి విత్తనాలు జూలై ఇరవై తారీకు వరకు విత్తుకోవచ్చని, జూలై చివరి వారం వరకు ఆముదాలు విత్తుకోవచ్చన్నారు. కంది ఆగస్టు పదిహేను వరకు విత్తుకోవచ్చని తెలిపారు. సరైన సమయంలో విత్తనాలు విత్తుకుంటే, పంటలు బాగా పండి కోతల సమయంలో లాభాలు వస్తాయన్నారు. ఈ సంవత్సరం వర్షాలు ఆలస్యం కావడం వలన రైతులు వరి కంటే ఆరుతడి పంటలే వేసుకోవాలని, ఒకవేళ తప్పనిసరిగా వరి వేయాలనుకునేవారు స్వల్పకాలిక రకాలైనే అంజన, ఎర్రమల్లెలు, ప్రద్యుమ్న, జగిత్యాల సన్నాలు వంటి వరి విత్తనాలు వేసుకోవాలని సూచించారు. వ్యవసాయానికి సంబంధించిన వివరాల కోసం నార్సింగి మండల కేంద్రంలోని రైతు వేదికలోని వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని ఈ సందర్భంగా నార్సింగి మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి అన్నారు.

మన ఊరు మనబడి పనుల పరిశీలిలన

మెదక్ జిల్లా విద్యాధికారి రాధాకిషన్



నవతెలంగాణ-చేగుంట

మండలంలోని అనంతసాగర్ ఇబ్రాహీంపూర్, బోనాల్ పాఠశాలల్లో చేపడుతున్న మన ఊరు మనబడి పనులను బుధవారం జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ పరిశీలించారు. జూన్ నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. కొండాపూర్‌లో వృధాగా ఉన్న అదనపు తరగతి గదులను వినియోగంలోకి తీసుకు రావాలని, ఉపాధ్యాయులను, సర్పంచ్ బాలనర్స్, ఎంపీటీసీ నవీన్‌లకు సూచించారు. అనంతరం చేగుంట పాఠశాలలో డిజిటల్ తరగతి గదులను, టి ఎల్ ఎం నమూనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి రమేష్, తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, ప్రధాన ఉపాధ్యాయులు ఫర్జానా ఎల్లం, నరేందర్, తిరుపతి, మురళీ కృష్ణ,, ఉపాధ్యాయులు రేఖా,నాగరాజు,బాలపోచయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి పిల్లలకు పలకలు పంపిణీ



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో అంగన్వాడి, ప్రాథమిక పాఠశాల ఒకటో తరగతి పిల్లలకు ఎస్బిఐ రిటైర్డ్ బ్యాంకు అధికారి సత్యనారాయణ పలకలు, బలపాలు, స్నాక్స్ బుధవారం పంపిణీ చేశారు. సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు ఎల్లవేళలా తమ వంతు సహాయం అందిస్తానని, పాఠశాలకు ఏ అవసరాలు ఉన్నా తమకు తెలియజేయాలని, పిల్లలు మంచిగా చదువుకొని, ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు యాదగిరి, అంగన్వాడీ కార్యకర్త సుగుణ, సొసైటీ డైరెక్టర్ రఘురాములు, తాపీ మేస్త్రీల సంఘం ఉపాధ్యక్షులు మారుతి, ఆర్థిక శాఖ వెంకన్న పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య



నవతెలంగాణ-నిజాంపేట

ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం ఉదయం చోటు చేసుకుంది. ఈ మేరకు స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తిరునహరి శ్రీరాములు (50) ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడని. అతనికి ఒక కుమారుడు ఒక కూతురు ఉన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగోలేనందున మనస్థాపం చెంది ఇంట్లో దులానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవ పంచనామ నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని కుమారుడు ఉదయ్ కిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

దేవాలయాలకు ధూప దీప నైవేద్యం నిధులు మంజూరు



కౌడిపల్లి డివిజన్ ఏఎంసీ చైర్మన్ ప్రతాపరెడ్డి

నవతెలంగాణ-వెల్దుర్తి

నర్సాపూర్ నియోజకవర్గంలో పలు దేవాలయాలకు ధూప దీప నైవేద్యం కింద నిధులు మంజూరయ్యాయని కౌడిపల్లి ఏఎంసి చైర్మన్ ప్రతాపరెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వెల్దుర్తిలోని కళ్యాణ వెంకటేశ్వర ఆలయానికి అర్చకుడిగా జంగం దత్తేశ్వర, దామరంచ, వెల్దుర్తి, శెట్టిపల్లి, కూచంపల్లి, మెదక్, నార్సింగి, రాజుపేట, శివయ్య పల్లి, నాగపూర్, గాంధీనగర్, అబులాపూర్, ఎల్లాపూర్ కొడిపాక బాచారం కుర్తివాడ పావన్నపేట్ ఎల్లంపల్లి రాయిలాపూర్ వెంకటరావు పేట్ దరిపల్లి స్టేషన్ మాసాయిపేట గవ్వల పల్లి రుద్రారం చందంపేట్ గ్రామాల్లో ఉన్న పాత దేవాలయాలకు ధూప దీప నైవేద్యం కింద అర్చకులను ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

భవన నిర్మాణ కార్మికులకు సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు

నవతెలంగాణ-నార్సింగి

భవన నిర్మాణ కార్మికులకు గురువారం నార్సింగి పట్టణంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం లో ఉదయం ఎనిమిది గంటల నుంచి "సంపూర్ణ ఆరోగ్య పరీక్ష"ల కొరకు శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని "కామన్ సర్వీస్ సెంటర్" సిబ్బంది తెలిపారు. నార్సింగి గ్రామంలో మొత్తం 183 మంది కార్డు దారులు ఉండగా సోమవారం నిర్వహించిన శిబిరంలో కేవలం 55 మంది పరీక్షలు చేయించు కున్నారని తెలిపారు. ఉచితంగా యాభైకి మించి ఆరోగ్య పరీక్షలు చేస్తారని, ఒక వేళ ఏమైనా రోగ నిర్ధారణ జరిగితే పెద్ద ఆసుపత్రులలో చికిత్స చేయిస్తారని, ఈ అవకాశాన్ని కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కామన్ సర్వీస్ సెంటర్ సిబ్బంది సూచించారు.

27 28న జిల్లా ప్రజా పరిషత్ సంఘ సమావేశం

నవతెలంగాణ-మెదక్ రూరల్

జెడ్పీ స్థాయి సంఘ సమావేశం ఈ నెల 27, 28 న నిర్వహించుటకు చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ నిర్ణయించారని జిల్లా పరిషత్ సీఈఓ వెంకట శైలేష్ తెలిపారు. ఈ నెల 27 న ఉదయం 11 గంటలకు వ్యవసాయంపై 3వ స్థాయి సంఘ సమావేశం, మధ్యాన్నం 2 గంటలకు స్త్రీ శిశు సంక్షేమంపై 5వ స్థాయి, మధ్యాహ్నం 3 గంటలకు సాంఘీక సంక్షేమంపై 6వ స్థాయి సంఘ సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 28 న ఉదయం పదిన్నర గంటలకు గ్రామీణాభివృద్ధిపై 2వ స్థాయి సంఘ సమావేశం, మధ్యాహ్నం 12 గంటలకు విద్య, ఆరోగ్యంపై 4వ స్థాయి, 2.30 గంటలకు ఆర్థిక, ప్రణాళికపై 1వ స్థాయి, 3.30 గంటలకు పనులపై 7వ స్థాయి సంఘ సమావేశాలు నిర్వహిస్తున్నామని సీఈఓ తెలిపారు.

ఆభా కార్డుకు దరఖాస్తు చేసుకోవాలి

మండల ఆరోగ్య అధికారి డాక్టర్. రవికుమార్



నవతెలంగాణ-నార్సింగి

కేంద్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య బీమా కోసం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (అభా) హెల్త్ కార్డు అందరూ పొందాలని నార్సింగి మండల ఆరోగ్య అధికారి డాక్టర్ రవికుమార్ చెప్పారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం చేపడుతుందని, అందులో భాగంగా అందరికీ ఆధార్ కార్డు ఎలాగైతే ఉందో అలాగే ప్రతి ఒక్కరూ అభా కార్డు కూడా కలిగి ఉండడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. అభా కార్డు ద్వారా ప్రతి ఒక్కరికి ఒక పన్నెండు అంకెల సంఖ్య జారీ చేయబడుతుందని, దాని ఆధారంగా ఒక హెల్త్ ప్రొఫైల్‌ను తయారు చేస్తారని తెలిపారు. ఒక వ్యక్తి చికిత్స చేయించుకున్నప్పుడు అతనికి అందించిన చికిత్స, అయిన ఖర్చులు, చికిత్స అందించిన వైద్యుని వివరాలు నమోదు చేస్తారని, అవసరార్థం వేరే ఆసుపత్రులలో చికిత్స పొందాలనుకున్నప్పుడు, ఆ కార్డు సంఖ్య ఆధారంగా గతంలో అతనికి అందించిన చికిత్స ఆధారంగా భవిష్యత్తులో చికిత్స చేయడానికి వీలవుతుందన్నారు. అవసరమైతే గతంలో చికిత్స అందించిన వైద్యుని వివరాలు నమోదు అయి ఉండడం వలన తదుపరి చికిత్స కోసం ఆ వైద్యునికి సంప్రదించి సలహా తీసుకోవడానికి వీలవుతుందని, తద్వారా చికిత్స చేయడం సులువవుతుందన్నారు. అభా కార్డు పద్దెనిమిది సంవత్సరాలు పైబడిన వారు అందరూ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. దీనివల్ల భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు ఎదురైతే చికిత్స చేయించుకోవడానికి సులువవుతుందని వివరించారు. ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో ఈ కార్డు పనిచేస్తుందన్నారు. ఒక నిర్ణీత రుసుము వరకు ఈ కార్డును వాడుకునే వెసులు బాటు ఉంటుందని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, సబ్ కేంద్రాలలో ఏ.ఎన్.ఎం.ల ద్వారా వీటి నమోదు, జారీ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్య అధికారి డాక్టర్ రవికుమార్ కోరారు.

బీఆర్ఎస్ మాదిగలకు 13 సీట్లు కేటాయించాలి



నవతెలంగాణ-చేగుంట

తెలంగాణ రాష్ట్రంలో 70 లక్షలకు పైగా మాదిగలు ఉంటారని, బీఆర్ఎస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో 13 ఎమ్మెల్యే సీట్లు, రెండు ఎంపీ స్థానాలను మాదిగలకు కేటాయించాలని టీఎస్ ఎంఆర్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్ర ప్రభాకర్ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైలారం రామచంద్రం మాదిగలు డిమాండ్ చేశారు. చేగుంట పట్టణ కేంద్రంలో బుధవారం ఎమ్మార్పీఎస్ డిమాండ్ల సాధనకై జూన్ 30వ తేదీన చలో హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని, అసెంబ్లీ సాక్షిగా కెసిఆర్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. 30వ తేదిన నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మెదక్ జిల్లా అధ్యక్షులు గర్గుల శ్రీనివాస్ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుడ్డి కృష్ణ మాదిగ, జిల్లా కార్యదర్శి డప్పు రాములు మాదిగ, తొంట దుర్గాపతి మాదిగ, నార్సింగ్ మండల అధ్యక్షులు ఆనందాస్ మహేష్ మాదిగ, శంకరంపేట ఉపాధ్యక్షులు ముత్తి గల జనార్దన్ మాదిగ, తొంట సురేష్ మాదిగ, అడ్డ కుమార్, కర్ర వెంకటి పాల్గొన్నారు.

ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవం



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ముఖ్యమంత్రి కేసీఆర్ సర్వ మతాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రతి ఒక్కరి అభివృద్ధికి పాటుపడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో చేపడుతున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం మనోహరాబాద్ మండలంలోని కాళ్ళకల్‌లోని బంగారమ్మ దేవాలయంలో, కోనాయిపల్లి (పీటి) గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో నాయకులు బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, పోతారం గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో ఇంచార్జ్ సర్పంచ్ వేరేశ్, గ్రామ కమిటీ అధ్యక్షులు బడికోలు ప్రాభాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఆధ్మాత్మిక దినోత్సవంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రజలంతా సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరారు. అనంతరం శేఖర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సహకారం, ఉద్యమాలతోనే రాష్ట్రం సాధించామని రాష్ట్రంలో అన్ని మతాల అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నట్టు తెలిపారు. ముస్లింలకు షాదీముబారక్, క్రైస్తవులకు బట్టల పంపిణీ, ప్రతి ఒక్కరి అభివృద్ధికి పాటుపడుతున్న తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, ఎంపీటీసి నత్తి లావణ్య ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్, ఎంపీడీవె యాదగిరిరెడ్డి, ఉపసర్పంచ్ తుమ్మల రాజుయాదవ్, నాయకులు సాయిరాంగౌడ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

తూప్రాన్ మండలంలో .....

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను తూప్రాన్ మండలంలో మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డిల ఆధ్వర్యంలో గ్రామాలలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. మండలంలోని యావాపూర్‌లో సర్పంచ్ శేరి నర్సింహరెడ్డితో కలిసి గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో, మల్కాపూర్‌లో స్థానిక దుర్గామాత దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బాబుల్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా సర్వమత అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నారని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తూ అందరి అభివృద్ధికై పాటుపడుతున్నట్టు తెలిపారు. ఇలాంటి ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఉండడం మన అదృష్టమని ప్రతి ఒక్కరు ఆయన వెంట ఉంటూ తిరిగి అధిక మెజారిటీతో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తెచ్చుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాపూర్ సర్పంచ్ మన్నె మహాదేవి నవీన్, ఉపసర్పంచ్ అంజనేయులుగౌడ్, నాయకులు నవీన్, కార్యదర్శి మహెందర్‌రెడ్డిలతో పాటు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



నవతెలంగాణ-నర్సాపూర్

బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని మతాలకు సమ ప్రాధాన్యం కల్పించడం జరుగుతుందని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డిలు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన ఆధ్యాత్మిక దినోత్సవ కార్యక్రమంలో నర్సాపూర్ పట్టణంలోని వివిధ దేవాలయాల్లో ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డిలు ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా పట్టణంలోని శివాలయంలో శివునికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గుట్టపై ఉన్న దర్గాలో, సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని మతాలను గౌరవించే విధంగా ప్రభుత్వం అన్ని పండుగలను అధికారికంగా నిర్వహించడం జరిగిందన్నారు నర్సాపూర్ నియోజకవర్గంలోని 20 దేవాలయాల్లో ధూప దీప నైవేద్యాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో దేవాలయానికి పదివేల చొప్పున మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ , మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెంకట నర్సింగ్ రావు, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి , పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, నాయకులు భోగ చంద్రశేఖర్, హబీబ్ ఖాన్, పంబల్ల బిక్షపతి , ఆంజనేయులు గౌడ్, కుమ్మరి నాగేష్, సాగర్, సత్యం గౌడ్, తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-మెదక్ రూరల్



తిరుపతి తరహాలో తెలంగాణ రాష్ట్రం యాదగిరిగుట్టలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఆధ్యాత్మికంగా అత్యంత సుందరంగా కేసీఆర్ నిర్మించారని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి తెలిపారు . దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెదక్ సిఎస్ఐ చర్చి,ఆజంపుర మసీదులో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, రమేష్ తదితరులతో కలిసి ప్రత్యేక పూజలు, ప్రార్థనలు, నమాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని మొదలు పెట్టినప్పుడు కేసీఆర్ సర్వమత ప్రార్థనలు చేసి యావత్ తెలంగాణ ప్రజల ఆశీస్సులు తీసుకొని విజయం సాధించారన్నారు. రాష్ట్రంలో ప్రజలు సాంప్రదాయబద్ధంగా ఆధ్యాత్మిక చింతనతో అమ్మవారి సేవలో ఉండాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తిరుపతి వెలుగొందుతుందని అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ఒక దేవాలయం ఉండాలని కేసీఆర్ కంకణ బద్ధులై హైదరాబాద్‌కు దగ్గరలో యాదగిరిగుట్టలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని తెలంగాణ తిరుపతిగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఆధ్యాత్మిక చింతనతో అత్యంత సుందరంగా చూడగానే చేతులెత్తి మొక్కే విధంగా ఆలయం నిర్మించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని నిర్మించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెదక్ సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలు జరిపారు. రాష్ట్ర ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్రం కావాలని క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రం సిద్ధించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధికారి జెంల నాయక్, బి.సి.అభివృద్ధి అధికారి శంకర్, ఆర్.డి.ఓ. సాయి రామ్, పలువురు ప్రజాప్రతినిధులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ-నిజాంపేట

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం చల్మెడ తిరుమల స్వామి ఆలయంలో సీఎం కేసీఆర్, మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పేర్లపై ప్రత్యేక అర్చనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత కేసీఆర్ దేవాలయాలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చారన్నారు. దూప దీప నైవేద్యాలకు ప్రత్యేక నిధులను కేటాయించి హిందూ ధర్మాన్ని కాపాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కల్వకుంట పిఎసిఎస్ చైర్మన్ అందే కొండల్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ బిజ్జ సంపత్ , ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల మహేష్, మెదక్ నియోజకవర్గ ఇచార్జి బి.ఆర్.ఎస్.వి. నాయకుడు రంజిత్ గౌడ్, చల్మెడ సర్పంచ్ నరసింహారెడ్డి, ఎంపీటీసీ బాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ తుమ్మల రమేష్, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మావురం రాజు, రామయంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎదుగుని వెంకటేశం, నందిగామ ఎంపీటీసీ లద్ద సురేష్ , చల్మెడ గ్రామ కార్యదర్శి నర్సింహారెడ్డి , జిల్లా రజక సంఘం అధ్యక్షులు సంఘ్ స్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం









యోగాతో ఆరోగ్యవంతమైన జీవితం

ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డి

నవ తెలంగాణ-నర్సాపూర్

ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని .ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డిలు అన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ కళ్యాణ మండపంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీతా రెడ్డిలు హాజరై మాట్లాడారు. ప్రతిరోజు కొంత సమయం యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. మనిషికి అన్నిటికంటే ఆరోగ్యం ఎంతో ముఖ్యమన్నారు అందువల్ల యోగా వంటి ఆసనాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, వైస్ ఎంపీపీ వెంకట నర్సింగ్ రావు, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, నాయకులు భోగ చంద్రశేఖర్, పంబల బిక్షపతి, కుమ్మరి, నాగేష్, ఆంజనేయులు, పాల్గొన్నారు.

జీఎంఆర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

తూప్రాన్ పురపాలక పరిధిలో తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద జి.యం.ఆర్ పోచంపల్లి ఎక్స్‌ప్రెస్ వేస్ లిమిటెడ్ సంస్థ జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా 'వసుధైవ కుటుంబం' అనే థీమ్‌తో 9వ అంతర్జాతీయ యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్. వెంకటరమణ, యోగ శిక్షకుడు ముఖ్య అతిథిగా విచ్చేసి మన దైనందిన జీవితంలో యోగ ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం పాల్గొన్న వారందరికీ యోగాసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు యోగ చేయడం వలన శరీరాన్ని స్థిరంగా ఉంచడానికి, ఆలోచనలను నియంత్రించడానికి, శరీరంలో సానుకూల శక్తిని నింపడానికి యోగ ఉత్తమమైన ప్రక్రియ అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ యోగా వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేస్తూ యోగాను తమ జీవితంలో అలవర్చుకోవాలని సూచించారు యోగ శిక్షకుడు ఎస్. వెంకటరమణను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జి.యం.ఆర్ సంస్థ ప్రతినిధులు వెంకట రమణ, పరంధామమ్, ప్రవీణ్ కుమార్, లక్ష్మణ్ రావు, సతీష్ పట్నాయక్, వసంత్ సాయి, ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్, మంగయ్య మరియు రక్ష సిబ్బంది, తదితరులు పాల్గోనడం జరిగింది.



నవతెలంగాణ-నిజాంపేట

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం యోగ జాతీయ అవార్డు గ్రహీత, శిక్షకుడు భరత్, ఇందూరి నరేష్ గౌడ్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ యోగాసనాలు ప్రాణయామం, సూర్య నమస్కారం, విద్యార్థులచే చేయించారు. ప్రతిరోజు యోగా నేర్చుకోవడం ఉత్తమవని యోగ నేర్చుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, లైన్స్ క్లబ్ ఉమ్మడి రామయంపేట మండల అధ్యక్షులు తమ్మలి రమేష్, చికోటి వెంకటేశం, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జ్ఞానమాల, ఉపాధ్యాయులు మహేందర్, రాజిరెడ్డి, రవీందర్, చారి, ఆలీ, రమేష్, బీజేపీ జిల్లా అధికారిక ప్రతినిధి శ్రీనివాస్, మండల అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రాజిరెడ్డి ,ప్రధాన కార్యదర్శి నరేష్ మహంకాళి, రెడ్డి నరేష్, కుమార్, రాజలింగం, నాగరాజు, బీజేవైఎం ప్రశాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని యోగ శిక్షకులు అల్లి నరేష్ పేర్కొన్నారు. ప్రపంచ యోగ డేను పురస్కరించుకొని చేగుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ స్పోర్ట్స్ పాఠశాలలో యోగ కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జీవన్ మంత్ర యోగ ఫౌండేషన్ అధ్యక్షులు యోగా శిక్షకులు అల్లి నరేష్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎంతోమంది అనేక రుగ్మతలతో బాధపడుతున్నారని, శరీరానికి కావలసిన సరైన అలసట, విశ్రాంతి లేకపోవడం, పని ఒత్తిడి ,సమయానుకూలంగా భోజనం చేయలేకపోవడం, దుర్వ్యాసనాలకు బానిసలై ఎంతోమంది అనారోగ్యం బారిన పడుతున్నట్లు నరేష్ పేర్కొన్నారు. పూర్వీకులు మునులు, యోగులు శ్రద్ధా నిష్ఠలతో యోగా చేసి తన శరీరాన్ని అదుపులో ఉంచుకొని, సంపూర్ణ ఆరోగ్యంతో దైవ చింతన వైపు నిష్కారతులై ఉండేవారన్నారు. ప్రతి ఒక్కరు చిన్న ,పెద్ద మహిళలు, పురుషులందరూ యోగా చేసి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని నరేష్ కోరారు. ఈ కార్యక్రమంలో గర్దాస్ మనోహర్ రావు, గందె ప్రశాంత్, వారాల నర్సింలు, పెంటా గౌడ్‌తో పాటు పలువురు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు యోగా తప్పనిసరిగా చేయాలి

ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు యోగ చేసి ఆరోగ్యాన్నీ కాపాడుకోవాలని, అందుకు యోగా తప్పనిసరని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు పేర్కొన్నారు. చేగుంట మండల కేంద్రంలో బుధవారం శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులతో కలిసి యోగ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబ్బు కంటే ఆరోగ్యమే మేలని, కాలుష్య భరితమైన వాతావరణ పరిస్థితుల్లో యోగా మెడిటేషన్ ప్రాణాయామం వంటి క్రియలను ఆచరించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి అవసరమని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తర్వాత జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా గుర్తిస్తూ గ్రామ గ్రామాన యోగా విశిష్టతను ఆవశ్యకతను తెలియజేసినట్టు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి మొదలుకొని పట్టణ ప్రాంతాల వరకు యోగ తప్పనిసరిగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట వైస్ ఎంపీపీ మున్నూరు రామచంద్రం, యోగా కోచ్ గణేష్, గొల్లపల్లి సర్పంచ్ ఎల్లారెడ్డి, దుబ్బాక నియోజకవర్గం కోకన్వీనర్ గోవింద్ కృష్ణ, మాజీ ఎంపీటీసీ హరిశంకర్, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షుడు పరంజ్యోతి, విద్యార్థులు, పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ మరువలేనివి





ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్ రూరల్

తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని పురస్కరించుకొని మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన నష్టాలను, కష్టాలను తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని ప్రజలకు వివరిస్తూ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారన్నారు. జయశంకర్ ఆశించినట్లే స్వరాష్ట్ర పాలనలో, సకల జనుల సంక్షేమానికి పాటు పడుతూ దేశానికే తలమానికంగా ఆదర్శంగా నేడు తెలంగాణ నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనే శ్వాసగ ధ్యాసగా ఆయన నడిపిన పోరాటం, జీవితం మహోన్నతమైన్నారు. ఆయన అకాల మరణం తెలంగాణ ప్రాంత ప్రజలకు తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజర్షిషా. అదనపు కలెక్టర్ రమేష్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు గంగాధర్, కౌన్సిలర్ జయరాజ్, నిజాంపేట్ ఎంపీపీ.సిద్దిరాములు, నాయకులు రాగి. అశోక్, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-టేక్మాల్

టేక్మాల్ మండల కేంద్రలో తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్. మాజీ ఎంపీటీసీ సిద్దయ్య, ఎంపీపీ చింత స్వప్న రవి, టేక్మాల్ సర్పంచ్ సుప్రజా భాస్కర్, శ్రీధర్ రెడ్డి, సలీం, కొండి మహేందర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

నందిగామ పాఠశాలలో నోటుబుక్స్ అందజేత



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామం లో ప్రాథమిక పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు నోట్ బుక్స్, అట్టపుట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ వారి తల్లిదండ్రులు కీర్తిశేషులు రామచంద్రం, శ్రీమతి జగదాంబ గ్రామం అక్కనపేట వారి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లద్ద ప్రీతి, ఉపాధ్యాయులు రాజయ్య, పన్యాల ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.

నేడు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

నవతెలంగాణ-మెదక్ రూరల్ :

అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో జిల్లా ప్రజా పరిషద్ అధ్యక్షురాలు హేమలతా శేఖర్ గౌడ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశామని జెడ్పీ సీఈఓ వెంకట శైలేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించే అమరవీరుల సంస్మరణ సందర్భంగా అమరులకు శ్రద్ధాంజలి ఘటించుటకు, సంస్మరణ తీర్మానం చేయుటకు గురువారం ఉదయం 11 గంటలకు సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశానికి జిల్లా ప్రజా పరిషత్ సభ్యులు, అధికారులు హాజరు కావలసినదిగా విజ్ఞప్తి చేశారు.



రోజూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం















రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు

నవ తెలంగాణ - సిద్దిపేట

ఆరోగ్య తెలంగాణ అంటే పెద్దపెద్ద హాస్పిటల్స్ కట్టడంలో కాదని, ప్రజలు హాస్పిటల్‌కు వెళ్లకుండా ఉంటేనే ఆరోగ్య తెలంగాణ సాకారం అవుతుందని, మన ఆరోగ్యం కోసం మనం ప్రతిరోజూ ఒక్క గంట సమయం కేటాయించి యోగ, ప్రాణాయామం చేస్తే మంచి జీవితాన్ని పొందొచ్చని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్, వ్యాస మహర్షి యోగ సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు సిద్దిపేట క్రికెట్ స్టేడియంలో పురపాలక సంఘం సిద్దిపేట సహకారంతో నిర్వహించారు. మంత్రి హరీశ్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ యోగా చేయాలన్నారు. ఆహార అలవాట్లు కూడా మనుషులను రోగాలపాలు చేస్తున్నాయన్నారు. అన్ని ఆసుపత్రులలో గర్భిణులకు యోగాసనాలు నేర్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర యోగా అధ్యయన పరిషత్ సభ్యులు, ప్రముఖ యోగశిక్షకులు తోట సతీష్ యోగాసనాలు, ప్రాణాయామం చేయించారు.

వెబ్సైట్ ఆవిష్కరణ

వ్యాస మహర్షి యోగా సొసైటీ రూపొందించిన వెబ్సైట్‌ను మంత్రి హరీశ్‌రావు ఆవిష్కరించారు. ఆయుష్ డిపార్ట్మెంట్ నిర్వహించిన పరీక్షలలో ఉత్తీర్ణులై, యోగా శిక్షణ పూర్తి చేసుకున్న సాయి, సురేష్, కవిత, వాసవి, పూజ, కిషన్‌లకు సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూర రగోతం రెడ్డి, సిద్దిపేట జడ్పీ చైర్మన్ రోజా శర్మ, టిఆర్ఎస్ రాష్ట్ర నేత వేలేటి రాధాకృష్ణ శర్మ , నాయకులు వేణుగోపాల్ రెడ్డి, బుచ్చిరెడ్డి, మల్లికార్జున్, నాగరాజు రెడ్డి, శ్రీకాంత్, జిల్లా వైద్యాధికారి కాశీనాథ్ ,టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, రాష్ట్ర ప్రెస్ అకాడమీ పూర్వ సభ్యులు కొమరవెల్లి అంజయ్య, సిద్దిపేట యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తోట అశోక్, వ్యాస మహర్షి యోగ సొసైటీ అధ్యక్షులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, చిప్ప ప్రభాకర్, యోగ శిక్షకులు తోట సంధ్య, గంగపురం శ్రీనివాస్, రాజ్ కుమార్, వెంకట్ రాజాం, రఘువరన్ రెడ్డి, భూపాల్, రంగారావు, లక్కిరెడ్డి విజయ, శుభాకర్ రెడ్డి, హుస్సేన్, రామేశ్వర్ రెడ్డి, సురేందర్ రెడి , హరికిషన్, మంకాల నవీన్, జైపాల్ రెడ్డి, ఆత్మా రాములు, సోమ వనజ పాల్గొన్నారు.

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్ : ప్రతి ఒక్కరి జీవితంలో యోగ ఒక భాగం కావాలని, యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని హుస్నాబాద్ పట్టణంలో ఎల్లమ్మ చెరువు కట్టపై నిర్వహించారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్ విద్యార్థులు, మహిళలతో కలిసి యోగాసనాలు వేశారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ ఐలేని అనిత, కౌన్సిలర్లు బోజు రమాదేవి రవీందర్, పేరుక భాగ్యరెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్: ప్రతిరోజు యోగా సాధన చేయడం వల్ల ఎలాంటి రోగాలు దరిచేరకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చని ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన మర్కుక్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రూ.6 లక్షలతో నిర్మించిన యోగ షెడ్‌ను మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్‌రెడ్డి, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, మెడికల్ ఆఫీసర్ డా.ఎం.శ్రీనివాస్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం నాలుగు మొక్కలు నాటారు. కార్యక్రమంలో కొండ పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ నిమ్మ రమేష్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు రమణరావు, రజీని,విద్యార్థిని విద్యార్థులు ,ఆసుపత్రి సిబ్బంది,బీఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

నవ తెలంగాణ-దుబ్బాక: 'దైనందిత జీవితంలో మారుతున్న జీవనశైలికి అలవాటుపడ్డ మనం ఎన్నో తీవ్ర ఒత్తిడు లను ఎదుర్కొంటున్నాం. దీంతో అనారోగ్య సమస్యలు, అకాల మరణాలు సంభవిస్తున్నాయి. ఎప్పుడు ఏ ఆపద సంభవిస్తుందో చెప్పలేం. ఎన్ని ఒత్తిడిలు ఉన్నా సరే రోజూ అరగంట సమయాన్ని కేటాయించి యోగా చేద్దాం. తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకుందాం'అని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్ఎస్ వై పెద్దలు దయాకర్ గురూజీ, శ్రీనివాస్‌ల శిక్షణలో ఎమ్మెల్యే రఘునందన్ రావు తో పాటు బీజేపీ నాయకులు యోగ ఆసనాలు చేశారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి అంబటి బాలేష్ గౌడ్,సీనియర్ నాయకులు కిష్టమ్మ గారి సుభాష్ రెడ్డి,పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు: మండలంలోని రేబర్తి గ్రామంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పంచాయతీ కార్యదర్శి



మాధవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, అమృత్ సరోవర్ చెరువు దగ్గర యోగా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

నవతెలంగాణ-నంగునూరు: ప్రతిరోజు ఆరోగ్యం కోసం గంట సమయం కేటాయించాలని ప్రజా ప్రతినిధులు, అధికారులు వెల్లడించారు. ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో యోగా కార్యక్రమాలు చేపట్టారు. రైతు వేదికల్లో, గ్రామ పంచాయతీ ఆవరణలో, ప్రభుత్వ పాఠశాలలో తదితర ప్రాంతాల్లో యోగాసనాలు చేపట్టారు.మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, మార్కెట్, సొసైటి డైరెక్టర్లు, రైతు బంధు సమితి సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్ : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గజ్వేల్ శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాల ఆవరణలో బుధవారం భారత్ స్వభిమాన్ సంస్థ, పతంజలి యోగ సమితి నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ప్రియాంక, గజ్వేల్ ఎసిపి రమేష్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి , గజ్వేల్ జెడ్పీటీసీ మల్లేశం పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అంతర్జాతీయ యోగా ఉత్సవంలో పాల్గొన్నవారికి నెహ్రూ యువ కేంద్ర వారు అందజేసిన ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో భారత్ స్వభిమాన్ సంస్థ పతంజలి యోగ సమితి బాధ్యులు డాక్టర్ నరేష్ బాబు, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులు, శ్రీ సరస్వతీ విద్యా మందిర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కమిటీ ఉపాధ్యక్షుడు డా.శ్రీధర్, సభ్యులు సంజయ్ గుప్తా, దొంతి రమేష్, బాషెట్టి విష్ణు, ప్రధానాచార్యులు శ్రీమతి హరిణ, పతంజలి యోగ సమితి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రంగాచార్య తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-బెజ్జంకి: మండల కేంద్రంలోని బాలికల, బాలుర ప్రభుత్వోన్నత పాఠశాలలో సీఎస్సీ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ యోగడే నిర్వహించారు. విద్యార్థులు యోగ అసనాలు సాధన చేశారు. సీఎస్సీ నిర్వాహకుడు మనాల రవి, పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - సిద్దిపేట : అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి జీవన్ కుమార్ యోగ ప్రాధాన్యతను తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సువర్ణ దేవి, వైస్ ప్రిన్సిపల్ సీతారాం, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ కే స్రవంతి, కళాశాల సిబ్బంది కిషోర్ , జ్యోతి ,హరి ప్రసాద్, స్వప్న ,తిరుపతి ,సంతోష్, జయశ్రీ ,చాంద్ ,ఇలియాస్, సత్యనారాయణ , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్ : గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జూన్ 21న కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.వి ఉమా శశి ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం యూనిట్-1, యూనిట్-2 కలిసి అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీమతి కస్తూరిబాయ్, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి జయరాజు విద్యార్థులతో యోగా ఆసనాలను చేయించారు. కార్యక్రమంలో శ్రీమతి మంజుల వైస్ ప్రిన్సిపల్, శ్రీమతి సౌజన్య, డాక్టర్ ఉమారాణి, శ్రీమతి శ్రీలత, గణేష్ విద్యార్థులను పాల్గొన్నారు.

నవ తెలంగాణ రాయపోల్: మానవుడిని పరిపూర్ణ ఆరోగ్యవంతుడిగా చేయడంలో యోగ ఎంతో ఉపయోగపడుతుందని ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమారి అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రం యోగశాలలో ఆయుష్ డాక్టర్ కిరణ్ కుమారి, వడ్డేపల్లి ప్రాథమిక పాఠశాలలో సిఆర్పి యాదగిరి, వడ్డేపల్లి ఉపాధి కూలీలకు పంచాయతీ కార్యదర్శి రాధ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రాయపోల్ వైద్యాధికారి డాక్టర్ మహరాజ్, వడ్డేపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు, ఉపాధ్యాయులు విద్యాసాగర్, రేఖ, జీనాథ్, ఆయుష్ ఫార్మసిస్ట్ లింగం, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దుబ్బాక: యోగాతో ఆరోగ్యం కలుగుతుందని, నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ యోగా చేయాలని జన సంరక్షణ సమితి చై ర్మన్, కౌన్సిలర్ ఆస యాదగిరి సూచించారు. అంతర్జాతీయ యోగా దినో త్సవంను పురస్కరించుకొని బుధవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని 14 వ వార్డు ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్ నెస్ సబ్ సెంటర్ లో వైద్య సిబ్బందితో కలిసి ఆయన యోగ ఆసనాలు వేశారు. వైస్ చైర్ పర్సన్ డా.రమ్య,ఏఎన్ఎం బాల్ నరసవ్వ, ఆశా కార్యకర్తలు,జన సంరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చిన్నకోడూరు: క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల మానసికంగా ఒత్తిడిని జయించవచ్చని యోగా శిక్షకుడు, పాఠశాల ఉపాధ్యాయులు దేవదాస్ అన్నారు. చిన్నకోడూరు మండలం మాచాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల యందు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో యోగా సాధన చేయించారు. యోగ సాధన చేయడం వల్ల మానసికంగా శారీరకంగా వృద్ధుని వికాసాన్ని పొందుతారని అన్నారు విద్యార్థి మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్య యందు శ్రద్ధ ఏకాగ్రత పెరుగుతుందని ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండడానికి అనారోగ్య సమస్యలు రాకుండా యోగ ఉపయోగపడుతుందన్నారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవయ్య, ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ కొండపాక : ప్రతిరోజు యోగ సాధన చేయడంతో వ్యాధులను దూరం చేయవచ్చని ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ రజని అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగ పై ప్రజలకు అవగాహన కల్పించారు. యోగా చేయడంతో శారీరక, మానసిక ప్రశాంతత ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది శివ, సంధ్య పాఠశాల విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో ఏ పని తలపెట్టినా లక్ష్యం చేరుకుంటాం

ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు

నవ తెలంగాణ - సిద్దిపేట



సిద్దిపేట అంటే సిద్దులు తపస్సు చేసిన నేల అని, ఇక్కడ ఏ పని తలపెట్టిన లక్ష్యం చేరుతుందని, ఇందుకు సజీవ సాక్ష్యమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 171 దూప దీప నైవేద్య పథకం మంజూరు పత్రాలను బుధవారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత మంది వేద పండితులు, బ్రాహ్మణోత్తముల ఆశీర్వదం ఎన్నో జన్మల పుణ్యమన్నారు. ఒకప్పుడు సిద్దిపేట అంటే పందులు, మురికికాలువలు, చెత్తాచెదారం, కరువు కాటకాలు, రైతు ఆత్మహత్యలు, వలసలు గుర్తుకొచ్చేవని నేడు సిద్దిపేట అంటే ఆధ్యాత్మికం, ఆరోగ్యం, ఆకుపచ్చదనం, ఆదర్శమైన అభివృద్ధి, అన్నదాత ఆనందం, విద్యాక్షేత్రం, ఉపాధి కేంద్రం అని అన్నారు. ప్రభుత్వం రూ.1200 కోట్లతో ఆలయాన్ని తీర్చిదిద్దిందన్నారు. కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధికి రూ.600 కోట్లు మంజూరు చేసుకున్నామని అన్నారు. వేములవాడ, ధర్మపురి దేవాలయాల అభివద్ధి కోసం వందకోట్ల చొప్పున కేటాయించుకున్నామని, పనులు పురోగతిలో ఉన్నాయనీ అన్నారు. భద్రాద్రి రామచంద్రస్వామి దేవాలయం సైతం ఇదేవిధంగా వైభవంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, కాకతీయుల కళా వైభవానికి ప్రతీకగా నిలచిన రామప్ప దేవాలయానికి ప్రపంచ వారసత్వ కట్టడంగా యునెస్కో గుర్తింపు లభించిందన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి కాశీకి వెళ్ళే భక్తుల సౌకర్యార్థం 60 వేల చదరపు అడుగుల్లో అక్కడ ఓ వసతి గృహం నిర్మించబోతున్నదని, శబరిమల దర్శనం కోసం వెళ్లే తెలంగాణ భక్తుల కోసం అక్కడ మరో వసతి గృహం నిర్మిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో నేడు 2,234 ఆలయాలు , కల్యాణ మండపాలు 553 కోట్ల తో అభివృద్ధి చేసుకున్నామని, జిల్లాలో 135 ఆలయాలకు దాదాపు 100 కోట్ల ఖర్చు తో అభివృద్ధి చేసుకున్నమని అన్నారు. మన జిల్లాలో దూప దీప నైవేద్యం ద్వారా ఒక నాడు 144 ఉండే ...నేడు 457 ఆలయాల కు ఈ పథకం ద్వారా 10వేల చొప్పున ఏడాదికి 5కోట్ల 48 లక్షలు ఖర్చు చేస్తున్నామని అన్నారు. మతం పేరిట మాటలు చెప్పే కేంద్రంలోని బీజేపీ పార్టీ ద్వారా మన తెలంగాణ ఆలయాలకు, అర్చకులకు ఒక్క రూపాయి కూడా వచ్చింది లేదనీ, ఇతర రాష్ట్రాల్లో కూడా ఇదే పరిస్థితి, కానీ మానవత్వం తో ఆలోచించే మన ముఖ్యమంత్రి అర్చకుల మనసు తెలిసి ఇదంతా చేస్తున్నారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీని అరికట్టాలి

ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి సుద్దాల భాస్కర్

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల పట్టణ కేంద్రంలో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలలో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి సుద్దాల భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో బుధవారం ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాస్కర్ మాట్లాడుతూ చేర్యాల పట్టణంలో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని, జీవో నెంబర్ 1 ఆదేశాల ప్రకారం ప్రైవేట్ విద్యా సంస్థలలో పుస్తకాలు అమ్మొద్దని నిబంధనలు ఉన్నప్పటికీ నిబంధనలను తుంగలో తొక్కి యధేచ్ఛగా పుస్తకాలు అమ్ముతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు .ఇంత జరుగుతున్నా ఎంఈఓ పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలకు కూడా పట్టించుకొనే పరిస్థితి లో ఎంఈఓ లేదన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలలో అధికారులకు ముడుపులు ముడుతున్నాయని ఆరోపించారు. విద్యాశాఖ అధికారుల పనితీరు నిమ్మకు నీ రెక్కినట్టుగా ఉన్నదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రైవేట్ విద్యా సంస్థలలో తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకొని, ఫీజుల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తూ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గొల్ల సంజీవ్ యాదవ్, హర్షవర్ధన్, రంజిత్, నరేష్, మధు, సాయి, వివేక్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం: టీపీసీసీ చీఫ్

నవతెలంగాణ వర్గల్



వర్గల్ మండలం అవుసులోనిపల్లి, రామక్కపేటకు చెందిన భూ నిర్వాసితులు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వర్గల్ మాజీ ఎంపీటీసీ గుర్రాల యాదయ్య ఆధ్వర్యంలో రెండు గ్రామాలకు చెందిన పలువురు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డిని కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. భూ నిర్వాసితుల పోరాటానికి కాంగ్రెస్ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు . ఈ క్రమంలో వారు హైదరాబాదులోని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి నివాసానికి తరలి వెళ్లి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పుడు ఎన్నికలు జరిగినా రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని, భూ నిర్వాసితులకు అండగా నిలిచి తగిన న్యాయం చేస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, మాజీ ఎంపీపీలు నిమ్మ రంగారెడ్డి, భాగనోళ్ల మోహన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్ రెడ్డి , నేతలు ప్రవీణ్ గౌడ్ , నర్సారెడ్డి , నందు , గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

అంగన్వాడీలో అక్షరాభ్యాసం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామంలో అంగన్వాడి సెంటర్లో పిల్లలకు ఉప సర్పంచ్ డాకూరి లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లల్ని అంగన్వాడి సెంటర్లకు పంపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తుందని తెలిపారు. బస్తీ దావకాన డాక్టర్ ప్రభావతి, అంగన్వాడి టీచర్ జ్యోతి, ఏఎన్ఎం మల్లీశ్వరి, ఆశా కార్యకర్తలు కవితా, యశోద, కనక లక్ష్మి పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో సకల సౌకర్యాలు



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సర్కార్ బడుల్లో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించబడ్డాయని బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు బండి శ్రీకాంత్ అన్నారు. మంత్రి హరీష్ రావు, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని సీతారాం పల్లి గ్రామంలో బీఆర్ఎస్వీ విద్యార్థి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో ప్రభుత్వ పాఠశాలల మన ఊరు మనబడి తో కార్యక్రమంతో అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. జిల్లాలో గురుకుల విద్యాలయాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లవ్వ, సీనియర్ నాయకులు నాగరాజు, బీఆర్ఎస్వీ గ్రామ అధ్యక్షులుగా మిట్టపల్లి రంజిత్, ఉపాధ్యక్షులుగా చింతల స్వామి ,ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి రాకేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

రామక్కపేటలో కత్తి కార్తీక ప్రచారం



నవతెలంగాణ దుబ్బాక రూరల్ : తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ అన్నారు. ఇందిరమ్మ రాజ్యం మళ్లీ తెచ్చుకుందాం అనే నినాదంతో దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట గ్రామంలో బుధవారం హత్ సే హత్ జోడో యాత్ర నిర్వహించారు. అనంతరం మహిళలతో సమావేశమై మాట్లాడారు. ఈసందర్భంగా మీడియాతో కత్తి కార్తీక మాట్లాడుతూ... తెలంగాణలో తిరిగి ఇందిరమ్మ పరిపాలన సాధించుకుంటామన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల సాయం, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, ప్రతీ ఇంట్లో ఇంట్లో ఇద్దరు వృద్ధులకు రూ.5 వేల పెన్షన్ సదుపాయం కల్పిస్తామన్నారు. అంటే కాకుండా ఆడబిడ్డలకు రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందించి, బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం మహిళలకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్త దేవి రెడ్డి(బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దుబ్బాక),మిద్దె భూపాల్ గౌడ్,అశోక్ గౌడ్, ఎల్లం, శేఖరం,సిద్దాల రాజు,అమర్ గౌడ్,ముత్యం గౌడ్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

గల్లీలోకి దారి లేక అవస్థలు పడుతున్న కాలనీవాసులు

మోరీలు లేక నీరు నిలవడంతో ఈగలు దోమలు

పంచాయతీ పాలకవర్గానికి మొరపెట్టుకున్నా స్పందించని వైనం





నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలోని పరిస్థితి నాలుగు సంవత్సరాలు గడిచినా అభివృద్ధికి నోచుకోలేదని జనసేన రాష్ట్ర నాయకులు దేవరాజ్ అన్నారు. రాంపూర్ గ్రామంలోని గల్లీలలో ఇండ్లలోకి పోదామంటే రోడ్డు సౌకర్యం లేక కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారన్నారు. రోడ్డు వేయాలని ముళ్ళపొదలు తొలగించాలని సర్పంచ్‌కు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందించడం లేదన్నారు. సర్పంచి భర్త లక్ష్మణ్ గౌడ్ దుర్భాషలాడుతున్నాడని, మీ గల్లి వాసులు నాకు ఓటు వేయలేదని, నేను అక్కడ పని చేయనని ఏం చేసుకుంటావో చేసుకో అంటూ బెదిరిస్తున్నాడన్నారు కాలనీలో పరిశుభ్రత పనులు చేయనని తేల్చి చెప్పిన సర్పంచ్, గతంలో ఎన్నోసార్లు పరిశుభ్రత గురించి చెప్పినా పట్టించుకోలేదన్నారు. సర్పంచ్ భర్త లక్ష్మణ్ గౌడ్‌ను వివరణ కోరగా తాను దుర్భాషలాడలేదని అంచలంచెలుగా పని చేస్తానని గ్రామంలో అన్ని పనులు ఒకేసారి చేయలేనన్నారు. వాటర్ ట్యాంక్ వెనకాల కాలనిలో ఇళ్లకు వెళ్లే రోడు నడవడానికి ఇబ్బందిగా ఉందని, నడిచే రోడ్లపై చెట్లు మొలిసి నడవడానికి వీలు లేకుండా, ఉందని విష పురుగుల భయం, అపరిశుభ్రత వల్ల దోమలు వస్తున్నాయని చెప్పినా 4 సంవత్సరాల నుంచి పట్టించు కోవడం లేదన్నారు. వర్షాకాలన్నీ దృష్టిలో పెట్టుకొని వాటర్ ట్యాంక్ వెనకాల రోడ్డు పై పరిశుభ్రత చేయాలని అధికారులను కోరుతున్నామన్నారు. సంబంధిత జిల్లా అధికారులు స్పందించి వెంటనే రాంపూర్ గల్లీ వాసుల ఇబ్బందులను తొలగించాలని, రోడ్డు, కాలువలు నిర్మించాలని కోరారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నిజాంపేట

అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న తిరునహరి శ్రీరాములు కుటుంబానికి ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని మండల బీఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు మావురం రాజు, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీనరసింలు, అబ్దుల్ పాషా, టంకరి లక్ష్మణ్, చల్మేటి ప్రసాద్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవ తెలంగాణ-చేగుంట

చేగుంట మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన వడ్ల రాములు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి, బియ్యం కొంత ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వడ్ల నవీన్, స్టాలిన్ నర్సింలు, ఎండి తయ్యబ్ చాకలి అశోక్, గుగులోతు రాజు, కాశ బోయిన అశోక్ ,శ్రీనివాస్ నాయక్, గూగ్లోత్ రాజు ,ఊరడి యాదగిరి, పట్నం సత్తయ్య, నల్ల ఎల్లం, కర్రే శంకర్, చెంది నర్సింలు, చెంది కిష్టయ్య, కాశ బోయిన గణేష్, సాయిలు, గూగులోత్ సద్య, తదితరులు పాల్గొన్నారు.

గోరింటాకు సంబరాలు



నవ తెలంగాణ-సిద్దిపేట

అషాడమాసం, పునర్వసు నక్షత్రం సందర్భముగా సీతారాముల కళ్యాణం, గోరింటాకు సంబరాలు రావి చెట్టు హనుమాన్ మహిళ గోష్టి ఆధ్వర్యంలో ఘనముగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ కొరకు ప్రత్యేక ప్రార్థనలు



నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ మాగ్రే ప్రేయర్ చర్చ్‌లో యుసిపిఎఫ్ చైర్మన్ మార్కెట్ డైరెక్టర్ బి.యస్. రూబేను ఆధ్వర్యంలో దశాబ్దా ఉత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్రం దశాబ్ది ఉత్సాలో భాగంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, గజ్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ జగ్గీయుద్దీన్ గజ్వేల్ ప్రత్యేక అధికారి గడ ముత్యం రెడ్డి, యు సి పి ఎఫ్ నాయకులు మాణిక్యరావు, జయంతి, కన్వీనర్ జయరాజు, గజ్వేల్ మండలం ఇన్చార్జి మైకల్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగిస్తాం



నవ తెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా సిద్దిపేటలోని ముస్తాబాద్ చౌరస్తాలో గల జయశంకర్ విగ్రహానికి టీ పిటిఎఫ్ జిల్లా శాఖ నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోన్నమల రాములు, సీనియర్ నాయకులు జి. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ జయశంకర్ సార్ ఉద్యమస్ఫూర్తితో ఫెడరేషన్ ముందుకు వెళ్తుందని, వారు ఆశించినట్లు తెలంగాణ ప్రజలకు పౌర స్వేచ్ఛ, ఆర్థిక స్వాతంత్ర్యం, సమానత్వం కోసం నిరంతరం పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. వారు ఆశించిన బంగారు తెలంగాణ కొరకు నిరంతరం ఉద్యమం కొనసాగిస్తామని ,పేద వర్గాలకు ఉచిత విద్య, వైద్యం అందే వరకు ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జానకి రాములు, విష్ణువర్ధన్, గోపాల్ రెడ్డి ,నరసింహారెడ్డి, శివాజీ, లింగారెడ్డి, రవీందర్ రెడ్డి , శివరాజం, విశ్వరూపం పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-చేర్యాల:

చేర్యాల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు ఈరి భూమయ్య ప్రభుత్వాన్ని కోరారు. ప్రజావాణి ఏర్పాటు చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం తహసిల్దార్ ఎస్.కె. ఆరిఫాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భూమయ్య మాట్లాడుతూ జిల్లా కేంద్రం కు వెళ్లాలంటే 25 కిలోమీటర్ల ప్రయాణం చేయవలసి ఉంటుందని తెలిపారు. మండల కేంద్రంలో ప్రజావాణి ఏర్పాటు చేస్తే సమస్యలు తొందరగా పరిష్కారం అయ్యే విధంగా ఉంటాయని అన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కత్తుల భాస్కర్ రెడ్డి, ఎల్లయ్య, పోచయ్య మల్లయ్య పాల్గొన్నారు.

కొమురవెల్లి తరహా రేకులకుంట ఆలయ అభివృద్ధికి కృషి







మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక

రేకులకుంట మల్లికార్జునస్వామి ఆలయాన్ని జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కొమరవెల్లి మల్లన్న ఆలయం తరహా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పారు. వచ్చే ఏడాదిలోగా ఆలయ పునర్నిర్మాణం చేపట్టే దిశగా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తుందన్నారు.ఇందుకు సంబంధించిన మాస్టర్ ప్లాన్ రూపుదిద్దుకుంటుందని,అనుమతుల కోసం ప్రతిపాదించిన నివేదికను ఢిల్లీకి పంపించడం జరిగిందన్నారు. దుబ్బాక పురపాలిక పరిధిలోని మల్లాయిపల్లి వార్డులో గల రేకులకుంట శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని ఎంపీ ప్రభాకర్ రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ రొట్టె రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లతో కలసి మెదక్ ఎంపీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రావతరణ ప్రశాంత్ ఉత్సవాల్లో "ఆధ్యాత్మిక దినోత్సవం,ప్రత్యేక పూజలు,ప్రార్ధనలు" అన్న కార్యక్రమంలో భాగంగా మల్లన్న,ఎల్లమ్మ లకు పట్నాలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలని మల్లన్నను వేడుకున్నట్లు ఎంపి చెప్పారు.దుబ్బాక నియోజకవర్గమంటేనే వ్యవసాయాధారిత ప్రాంతమని,ఇక్కడి రైతులు,ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా చల్లగా చూడాలని మల్లన్నకు మొక్కుకున్నానని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి,ఎంపీడీవో వేలేటి భాస్కర శర్మ,రాజక్కపేట సర్పంచ్ పెరుగు పద్మ పర్వతాలు యాదవ్,ఎంపిటిసి కోమటిరెడ్డి మమత రాధామనోహర్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు,ఒగ్గు పూజారులు,బిఆర్ఎస్ నాయకులు,పలువురు పాల్గొన్నారు.

దేవాలయాలకు ప్రాధాన్యతనిచ్చింది కేసీఆర్ సర్కారే

దేవాలయాలను గత ప్రభుత్వాలు పట్టించుకున్న దాఖలాల్లేవని,ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నాకే సీఎం కేసీఆర్ సర్కారు దేవాలయాలకు ప్రాధాన్యతనిస్తుందని, అందులో భాగంగానే ఆలయాల అభివృద్ధి,ధూపదీప నైవేద్యం పథకాలను అమలు చేస్తుందని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర దేవాలయంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో ఆధ్యాత్మిక దినోత్సవం పురస్కరించుకుని ఎంపీ ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.ఆయన వెంట మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, కౌన్సిలర్లు,పలువురు పాల్గొన్నారు.

రాజక్కపేట హై స్కూల్‌ను తనిఖీ చేసిన మెదక్ ఎంపీ

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని రాజక్కపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ మేరకు పుస్తకాలు పాఠశాలలోని విద్యార్థులకు యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమ పాఠశాలకు ఫర్నీచర్, ప్రహరీ గోడ, కిచెన్ షెడ్లు, బాత్ రూమ్స్ కావాలని హెచ్‌ఎం సత్యనారాయణ ఎంపీని కోరారు. ఎంపీ సానుకూలంగా స్పందించి మన ఊరు మనబడి సెకండ్ ఫేజ్ లో ఈపనులను చేయిస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలని సర్పంచ్ ,ఎంపీటీసీ, పాఠశాల హెచ్‌ఎం లకు ఎంపీ సూచించారు. కార్యక్రమంలో ఎంపీ వెంట జడ్పిటిసి కడతల రవీందర్ రెడ్డి,ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, సర్పంచ్ పెరుగు పద్మ పర్వతాలు యాదవ్, ఎంపీటీసీ కోమటిరెడ్డి మమత రాధ మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల శ్రీనివాస్ ,తదితరులు ఉన్నారు

పొలంలో జీలుగా సాగు చేసి భూసారం పెంచుకోవాలి

భాస్వరం కరిగించు జీవన ఎరువులు వాడుకోవాలి

ప్రాంతీయ పరిశోధనా శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీదేవి, పల్లవి



నవ తెలంగాణ-కొమురవెల్లి

రైతులు పొలంలో జీలుగా, జనుము, వంటి పచ్చి రొట్ట ఎరువులు సాగు చేసి భూసారం పెంచుకోవాలని తొర్నలా ప్రాంతీయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీదేవి, పల్లవి తెలిపారు. బుధవారం మర్రి ముచ్చాల రైతు వేదికలో ఏడిఏ రాధిక, తో కలిసి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొలంలో జీలుగా జనము సాగు చేసి పూత దశలో నేలలో కలియదున్నడంతో భూసారం పెరిగి పంటల దిగుబడులు అధికంగా వస్తాయన్నారు. భూమిలో నిలువ ఉన్న బాస్వరం మొక్కలకు అందుబాటులోకి తీసుకు రావాలంటే పి ఎస్ బి వాడాలని దీని వాడకంతో డిఎపి వేయకుండా ఆదా చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. పి ఎస్ బి తో విత్తన శుద్ధి చేసుకోవచ్చని, 100 కిలోల పశువుల పేడకు రెండు కిలోల పి ఎస్ బి కలిపి పది రోజుల తర్వాత ప్రధాన పొలంలో ప్రధాన పొలంలో చల్లుకోవాలని సూచించారు. వరి పంటలో మొగి పురుగు సోకకుండా యాజమాన్య పద్ధతులు పాటించాలని నారుమడిలో 15 నుండి 20 రోజుల సమయంలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు తగిన మోతాదులో చల్లుకోవాలని, ప్రధాన పొలంలో నాటు వేసిన 20 రోజులకు ఎకరాకు 8 కిలోల కార్బో ఫ్యూరాన్ 3జి గుళికలు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వంగ చంద్రారెడ్డి, రైతు బంధు సమితి కోఆర్డినేటర్ తలారి యాదయ్య, మండల వ్యవసాయ అధికారి నరేష్, ఏఈవోలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు నీటిలో పడి యువకుడు మృతి



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్ : ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి యువకుడు కర్రని రమేష్ (26) మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని వాడి గ్రామంలో చోటు చేసుకుంది. హవేలీ ఘనపూర్ ఎస్సై శేఖర్ బుధవారం తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పాపన్నపేట మండల పరిధిలోని రామతీర్థం గ్రామం నుండి వాడి గ్రామానికి చెందిన కర్రని రమేష్ దత్తత వచ్చాడు. .ఆటో నడపకుంటూ జీవించేవాడు.. ఈ క్రమంలో మంగళవారం బూరుగుపల్లి గ్రామ శివారులోని శ్రీపతి చెరువులో ప్రమాదవ వశాత్తు నీళ్లలో పడి చనిపోయినట్లు తెలిపారు. భార్య రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ ఏరియా హాస్పిటల్‌కి తరలించినట్లు ఎస్సై శేఖర్ తెలిపారు.. మృతునికి భార్య రేణుక ఐదేళ్లలోపు ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడు రమేష్ మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని రమేష్ తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రామలింగేశ్వరుడికి బిల్వ,బస్మార్చనలు



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలో భాగంగా కూడవెల్లి రామలింగేశ్వర ఆలయంలో ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని ఆలయ ప్రధాన అర్చకులు సంకేత్ శర్మ తెలిపారు. బుధవారం అక్బర్పేట్ భూంపల్లి మండల పరిధిలోని కూడవెల్లి రామలింగేశ్వర ఆలయంలో ఆధ్యాత్మిక ఉత్సవాల్లో భాగంగా స్వామి వారికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, బిల్వ, బస్మార్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మసీదుల పరిసర ప్రాంతాలను శుభ్రపరచాలి



నవ తెలంగాణ - సిద్దిపేట

బక్రీద్ పండుగ సందర్భముగా అన్ని మసీదుల, ఈద్గా మైదానం వద్ద పరిశుభ్రత, బ్లీచింగ్ పనులు చేయాలని 33వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ తస్లీమ్ బేగం - మోహిజ్ మున్సిపల్ కమిషనర్ ను కోరారు. బుధవారం కమిషనర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రబస్థాన్లలో ఉన్న చెత్త, చెదారం, పిచ్చి మొక్కలను తొలగించాలని, ఈ బక్రీద్ పండుగ సందర్భముగా మేకలను జుబాహ్ చేయడం జరుగుతుంది, వాటి యొక్క వేస్టేజ్ తీసుకుపోవడానికి సుమారు మూడు రోజుల పాటు చెత్తబండ్లను అందుబాటులో ఉంచవలసిందిగా కోరారు. మంచి నీటి నల్లాలు రోజు వారిగా ఇవ్వాలని, పండుగ నమాజ్ సందర్భముగా ఈద్గా వద్ద మరియు క్రబస్థాన్ల వద్ద కూడా తాగు నీటి సదుపాయం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ కో ఆప్షన్ మెంబెర్ సయిద్, మన్సూర్, జాకిర్, గోరెమియా, అసిఫ్, గౌస్ పాల్గొన్నారు

మంచినీటిని కలుషితం చేయొద్దు



నవ తెలంగాణ- సిద్దిపేట

మిషన్ భగీరథ ద్వారా వచ్చే మంచినీటి పైపులైన్ల వద్ద ఎలాంటి మురికి నీరు నిలవకుండా చూసుకోవాలని, అప్పుడే మంచి నీరు కలుషితం కాదని 18 వ వార్డు టిఆర్ఎస్ నాయకులు అడ్డగట్ల శేఖర్, అంజీలు ప్రజలకు సూచించారు. బుధవారం వారు మాట్లాడుతూ వార్డులో పర్యటించి, మంచినీటి సరఫరాపై తెలుసుకోగా ప్రతి ఇంటికి సక్రమంగా నీళ్లు వస్తున్నాయని ప్రజలు తెలిపినారని తెలిపారు. మంత్రి హరీష్ రావు సహకారంతో ప్రతిరోజు ప్రతి ఇంటికి మంచి నీటిని సరఫరా చేసుకుంటున్నామని అన్నారు. వానాకాలం మూలంగా ప్రజలకు మంచినీరు కలుషితం కాకుండా తీసుకోవలసిన చర్యలపై చైతన్యం చేసినట్లు తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



నవ తెలంగాణ - సిద్దిపేట

ఈ నెల 26 నుండి 28 వరకు బోడుప్పల్‌లో జరిగే ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక, రాజకీయ, సైద్ధాంతిక శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ పిలుపునిచ్చారు. బుధవారం ఎడ్ల గురువారెడ్డి భవన్లో శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యాను ప్రైవేటీకరణ, కాషాయీకరణ, కార్పొరేటీకరణ దిశగా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుందని అన్నారు. నూతన విద్యా విధానాన్ని అమలు చేసి విద్యార్థుల మెదళ్లలోకికి అశాస్త్రీయ, మూఢనమ్మకాలను జొప్పించడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగానికి నిధులు కేటాయించకుండా విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా విద్యారంగాన్ని పూర్తిగా విస్మరిస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేటికీ 9 సంవత్సరాలు గడుస్తున్నా కూడా కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్య అమలు చేయడం లేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు రావాల్సినటువంటి స్కాలర్షిప్, రియంబర్స్మెంట్లను విడుదల చేయడంలో జాప్యం వహిస్తుందని , విశ్వవిద్యాలయాలను పూర్తిగా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. బోడుప్పల్ లో జరిగే శిక్షణ తరగతుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్ విద్యార్థి ఉద్యమ కార్యచరణ రూపొందించడం జరుగుతుందని , ఈ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రామగళ్ల నరేష్, కోనేటి ప్రవీణ్, సందీప్, మహమ్మద్ ఇర్ఫాన్, మహమ్మద్ సోహైల్, అరుణ్, విజయ్ లు ఉన్నారు.

చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఐక్యంగా ఉద్యమిస్తాం


జేఏసీ నియోజకవర్గ నాయకుడు అందె అశోక్



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూలిమిట్ట మండలాలతో కూడిన చేర్యాలను రెవెన్యూ డివిజన్ అయ్యే వరకు ఐక్యంగా ఉద్యమిస్తామని జేఏసీ నియోజకవర్గ నాయకుడు అందె అశోక్ తెలిపారు. చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలోని రైతు వేదికలో బుధవారం జేఏసీ సమావేశం జేఏసీ చేర్యాల మండల నాయకులు కొంగరి వెంకట మావో అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో అశోక్ మాట్లాడుతూ చేర్యాల ఒకప్పుడు తాలూకాగా, నియోజకవర్గ కేంద్రంగా ఉండి రోజురోజుకు చిన్న మండలంగా కుదించబడి అస్తిత్వాన్ని కోల్పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాలుగా రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని అఖిలపక్షం, జేఏసీగా అనేక ఆందోళన కార్యక్రమాలు చేస్తూ 56 గ్రామ పంచాయతీలు తీర్మానం చేసి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కు అందజేసినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. చేర్యాల నేటి పరిస్థితి అసెంబ్లీ జనగామ, ఎంపీ భువనగిరి, జిల్లా సిద్దిపేట, రెవెన్యూ డివిజన్, కోర్టు సిద్దిపేట, వ్యవసాయ శాఖ గజ్వేల్, విద్యుత్ శాఖ హుస్నాబాద్ ఇలా ముక్కలు చింపిన విస్తారకు లాగా చేర్యాల పరిస్థితి దిగజారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని అర్హతలు కలిగిన చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించేంతవరకు గ్రామాల్లో జేఏసీగా సబ్బండ కుల, మతాలు, పార్టీలకు అతీతంగా గ్రామస్థాయిలో జేఏసీ పటిష్టపరిచి ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్తామని తెలిపారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. జేఏసీ గ్రామ కన్వీనర్ గా కొంగరి వెంకట స్వామి, కో కన్వీనర్ లు గా చెరుకు నాగేశ్వర్, అల్లిబిల్లి రాములు, అరకల సూర్యనారాయణ, బాల మల్లయ్య, ఎండి. అసద్, తాటిపాముల శ్రీనివాస్, యూత్ కన్వీనర్ గా పెడుతల ప్రభాకర్ రెడ్డి, కో కన్వీనర్ లుగా కేసరి మల్లేశం, చింతల విజయ్ కుమార్, సొంటే రమేష్, మేరిండ్ల శ్రీనివాస్, మేడిపల్లి రాజు తో పాటు 34 మందితో కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు ఈరి భూమయ్య, మేడిపల్లి చందు, కేసిరెడ్డి జయపాల్ రెడ్డి, రేపాక కుమార్, మీస యాదయ్య మైసంపల్లి నాగరాజు, గుండ్ర రవీందర్, గుడెపు సుదర్శన్, ఉత్కం నర్సయ్య, ఎండి. ఎజస్, ముస్తాక్, కడమంచి వెంకటయ్య,సాతెల్లి మైసయ్య, గుపెపు సురేందర్, గుడెపు భూపతి,పెద్దింటి మురళి, సామల రామస్వామి, ఎండి. షాదుల్లా పాల్గొన్నారు.

సంతోషిమాత దేవాలయంలో లక్ష్మీ హెూమం



నవ తెలంగాణ-సిద్దిపేట

శ్రీ సంతోషిమాత దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆలయ చైర్మన్ మంకాల నవీన్ కుమార్- నాగరాణి, ఆలయ పాలక మండలి వారి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ హెూమం నిర్వహించారు. ఈ హెూమానికి అతిథిగా కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం ఆలయ డైరెక్టర్ గుండు శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దీప్తి నాగరాజు, ఆలయ ధర్మకర్తలు గాధగోని సత్యం గౌడ్, కాముని ప్రభాకర్, గరిపల్లి సువర్ణ, చకిలం అమర్, ఆలయ మాజీ చైర్మన్ కాచం కాశీనాథ్, మాజీ ధర్మకర్తలు గందె మాధురి, సొప్పదండి రాము, ఎక్స్ అఫిషియో సభ్యులు మధుసూదన్ శర్మ, ఆలయ అర్చకులు పొడిచేటి రామకృష్ణ, సిబ్బంది శంకర్, వాసు, సహఅర్చకులు పాండే, సాయి, సాయి కృష్ణ, విజయ్ శ్రీ సంతోషిమాత మాతృ మండలి మహిళా సభ్యులు, శ్రీ సంతోషిమాత సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

అన్ని స్థానాల్లో గెలుస్తాం

సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి



నవ తెలంగాణ- గజ్వేల్

సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, ఉమ్మడి మెదక్ జిల్లా సహకార బ్యాంకు మాజీ చైర్మన్ తూముకుంట నర్సారెడ్డి రాజకీయ కదలికలు తనదైన శైలిలో ఉంటాయి. ఈ నేపథ్యంలో నర్సారెడ్డితో నవ తెలంగాణ ముఖాముఖి..

జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏమిటి?

జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది. వచ్చే ఎన్నికల్లో జిల్లాలోని అన్ని స్థానాలను గెలుచుకునేందుకు కృషి చేస్తాం. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం సాగిస్తున్నాం. ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ క్యాడర్ బలంగా ఉంది.

జిల్లాలో కాంగ్రెస్ అనుబంధ కమిటీలు ఉన్నాయా?

ఉన్నాయి. పార్టీ నాయకులు కార్యకర్తలతో ఎప్పటికప్పుడు సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

పార్టీలో అంతర్గత విభేదాలు ఉన్నాయి కదా?

కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు, ఆటుపోట్లు సహజం. మాది పెద్ద కుటుంబం ఎన్నికల నాటికి అన్నీ సర్దుకుంటాయి. ప్రజా ఆదరణ ఉన్న నాయకులకు టికెట్ ఇస్తారు.

మూడోసారి గజ్వేల్ నుండే సీఎం కేసీఆర్ పోటీ చేస్తే మీ పరిస్థితి..?

సీఎం కేసీఆర్ గజ్వేల్ నుండి రెండు సార్లు గెలిచి చేసిందేమీ లేదు. ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోయారు. 9 సంవత్సరాలలో కనీసం గజ్వేల్ పట్టణానికి మొఖం చూపడం లేదు. నాలుగు కోట్లు పెట్టి సీఎం క్యాంప్ ఆఫీస్ ఏర్పాటు చేసుకున్నారు. ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారు. సీఎం కేసీఆర్‌కు గజ్వేల్ ప్రజలు తగిన బుద్ధి చెప్తారు.

నిర్వాసితుల పట్ల కాంగ్రెస్ పార్టీ వైకరి ఏమిటి?

నిర్వాసితులకు అండగా అన్ని పార్టీలతో కలిసి కాంగ్రెస్ పార్టీ పోరాటం సాగించింది. నిర్వాసితులను గజ్వేల్ తీసుకొచ్చి మల్లన్న సాగర్ నిర్మించినప్పటికీ వచ్చే బెన్ఫిట్ ఇంకా ఇవ్వటం లేదు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ, ములుగులోని నాగిరెడ్డిపల్లి, భూదాన్ భూములపై కాంగ్రెస్ పార్టీ పోరాటం సాగిస్తుంది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మొదట నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఒక విజన్ తీసుకొస్తున్నాం.

దశాబ్ది ఉత్సవాలపై మీ అభిప్రాయం ఏమిటి?

ప్రజల సొమ్మును లూటీ చేసి పార్టీ ప్రచారానికి వాడుకుంటున్నారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నట్లు దశాబ్ది ఉత్సవాలు కాదు దరిద్రపు ఉత్సవాలు.

మెదక్ పార్లమెంటు నుండి ప్రియాంక గాంధీ పోటీ చేస్తారా?

ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్ ఖాతాలో పడబోతున్నాయి. ప్రియాంక గాంధీ పోటీ చేసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తారు. ప్రియాంక గాంధీ పోటీ చేయాలని పార్టీ పెద్దలు ఆమెను ఒప్పిస్తున్నారు.


వచ్చే ఎన్నికల్లో గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తారా?

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్ నుంచి పోటీ విషయాన్ని కొందరు పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారు. సీఎం కేసీఆర్‌ను ఓడించడానికి కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉన్నారు.

హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ అమలు చేస్తారా?

ఖచ్చితంగా అమలు చేస్తాం. అమరవీరులు, ఉద్యమకారుల త్యాగాలను గుర్తిస్తాం. పారదర్శకంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమిస్తాం. విద్యార్థులకు ఫీజురీయింబర్స్, మెరుగైన ఉన్నత విద్యను అందిస్తాం. మహిళా సాధికారతను సాధిస్తాం.

గౌరారం ఎస్ఐను మర్యాద పూర్వకంగా కలిసిన సర్పంచ్



నవతెలంగాణ-తొగుట

గౌరారం ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సంపత్ కుమార్‌కు సిఐగా ప్రమోషన్ రావటంతో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపామని చందాపూర్ సర్పంచ్ బొడ్డు నరసింహ యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో టీచర్ నర సింహారెడ్డి,అడ్వకేట్ అంజనేయులు యాదవ్, నరి శెట్టి సురేష్ పాల్గొన్నారు.

ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒలింపిక్ డే రన్

నవతెలంగాణ-తొగుట

సిద్దిపేట జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒలింపిక్ డే రన్ నిర్వహిస్తున్నట్లు ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా కో - కనివినర్ బి.విభీషన్ రెడ్డి తెలిపారు.బుధవారం విలేకరులతో మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యం లో 37వ ఒలింపిక్ డే రన్ గురువారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.స్థానిక డిగ్రీ కళాశాల గ్రౌండ్ నుండి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (మల్టీపర్పస్ స్కూల్) వరకు కొనసాగనుందని అన్నారు.ఉదయం 6 గంటలకు జరిగే ఈ రన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని క్రీడా సంఘాల బాధ్యులు,జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల నిర్వహణ యజమానులు, వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయులు, వాకర్స్, క్రీడాకారులు, ఎన్ సీసీ కేడేట్లు,ఎన్ జీఓ సంస్థలు, క్రీడాభిమానులు అధిక సంఖ్యలో హాజరై ఈ రన్ ను విజయవంతం చేయలని కోరారు.

ఘనంగా తెలంగాణ జాతిపిత జయశంకర్ వర్ధంతి

నవతెలంగాణ-పటాన్‌చెరు



తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని బుధవారం పటాన్‌చెరు పారిశ్రామిక వాడలో ఘన ంగా జరుపుకున్నారు. పటాన్‌చెరు పట్టణంలోని జయశంకర్ కాంస్య విగ్రహానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్‌గా ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-జహీరాబాద్

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లా ప్రతాప్ రెడ్డి (జహీరాబాద్ రంజోల్ గ్రామం).. హైదరాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్‌గా నియ మితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించినందుకు ఏఐసీసీ మాజీ అధ్యక్షులురాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ నగరంలో యూత్ కాంగ్రె స్ పటిష్ఠతకు బలోపేతానికి తనవంతు శాయశక్తులా కృషి చేస్తానన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలను సీజ్ చేయాలి



నవతెలంగాణ-జహీరాబాద్

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫీజులను వసూలు చేస్తూ, పుస్తకాలు యూనిఫాంలను విక్రయిస్తూ వ్యాపారం చేస్తున్న పాఠశాలలపై చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ నాయకులు రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మెమోరండాన్ని అందజేశారు. జహీరాబాద్‌లో ఉన్న పాఠశాలల యజమాన్యాలు జీవో నంబర్ 1, 91ని తుంగలో తొక్కుతూ ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. మరోవైపు బుక్స్, యూనిఫామ్, టై బెల్టు లాంటి విద్యార్థికి కావాల్సిన వస్తువులను అమ్ముతు వ్యాపారం చేస్తున్నాయన్నారు. అయినప్పటికీ ఈ పాఠశాలలకు ఆటస్థలం లేదని.. కమర్షియల్ బిల్డింగ్‌లో నడిపిస్తూ విద్యార్థులను మూడంతస్తుల వరకు నడిపిస్తున్నారు. బుక్స్, బ్యాగ్, టిఫిన్ బాక్స్ పట్టుకొని మూడంతస్తుల వరకు మోయలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఇలాంటి స్కూల్స్‌ను సీజ్ చేయాలరన్నారు.

చేతబడి పేరుతో దాడికి పాల్పడిని వారిని శిక్షించాలి



నవతెలంగాణ-హత్నూర

సదాశివపేట మండలంలోని కొల్కూరు గ్రామంలో చేతబడి చేస్తున్నారనే నేపంతో దళిత బలహీన వర్గాలకు చెందిన వారిని గ్రామప ంచాయతీ వద్ద తలకిందులుగా చెట్టుకు కట్టేసి అత్యంత కిరాతకంగా దాడికి పాల్పడిన అగ్రకుల పెత్తందారులను కఠినంగా శిక్షించాలని దళిత రత్న అవార్డు గ్రహీత నర్సింగ్ రాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఒకరికి అనారోగ్యం బాగా లేక మాంత్రికుడి దగ్గరికి పోగా మీ గ్రామంలోనే మంత్రాలు చేతబడి బాణమతి చేయడంతో అనారోగ్యం పాలయ్యాడని చెప్పడంతో గ్రామానికి చెందిన దళిత వర్గానికి చెందిన ముత్తంగి యాదయ్య, శ్యామలను గ్రామపంచాయతీ వద్ద చెట్టుకు తలకిందులుగా కట్టేసి చిత్రహింసలు చేశారన్నారు. బతికుండగానే పెట్రోల్ పోసి తలగపెట్టాలని చూడడం అత్యంత దారుణమన్నారు. కంప్యూటర్ కాలంలో కూడా ఇలాంటి మూఢనమ్మకాలను నమ్మి అమాయ కులైన దళితులపై దాడులు చేయడం సరైంది కాదన్నారు. గ్రామాల్లో మూఢనమ్మకాలపై పోలీస్ యంత్రాంగం చైతన్యం చేసి అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికైనా దళితులపై దాడి చేసిన పెత్తందారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. లేనియెడల ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

శిక్షణ పొందిన స్వయం సహాయక బృందాలకు సర్టిఫికెట్లు పంపిణీ

నవతెలంగాణ-గుమ్మడిదల



మండల కేంద్రంలో స్వయం సహాయక బృందాలకు కేంద్ర ప్రభుత్వ సంస్థ కాయర్ బోర్డ్, మైత్రీ ఫౌండేషన్ మరియు డిఆర్డీఓ ఆధ్వర్యంలో కొబ్బరి పీచుతో తయారు చేసే వస్తువులపై 20 మంది మహిళలకు గౌరవ వేతనమిస్తూ రెండు నెలల శిక్షణను ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు గుమ్మడిదల సర్పంచ్ చిమ్ముల నరసింహా రెడ్డి, మైత్రీ ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయకుమార్, ఏపీయం శివకుమార్ సర్టిఫికెట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో సీసీ వరలక్ష్మి ట్రైనర్ మీనా, టిబి ఇంచార్జ్ కృష్ణ, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



నవతెలంగాణ-ఝరాసంగం

దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధితోపాటు అర్చకులను ఆదుకుం టున్నదని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ పార్వతీ సమేత కేతకి సంగమేశ్వర ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న దశాబ్ది ఉత్స వాలలో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు నిర్వహి ంచడం వాటిలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటిను ండి దేవదాయ ధర్మదాయ శాఖ కింద ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కొనియడారు. ధూప దీప నైవేద్యం కింద ప్రభుత్వమే అర్చకులు నియమించి వారిని ఆదుకుంటున్నదన్నారు. అనంతరం నియోజకవర్గ వ్యాప్తం గా 18 మందికి దూపదీప నైవేద్యం కింద అర్చకులు నియ మించి వారికి ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ముంద ుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి, గర్భగుడిలోని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహ ించి శాలువా పూలమాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.జిల్లా పౌర సంబంధాల శాఖచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, మండల సర్పంచ్ల ఫోరం అధ్య క్షులు జగదీశ్వర్, ఆలయ చైర్మన్ నీలా వెంకటేశం, మండల ప్రత్యేక అధికారి జయదేవ్, నాయబ్ తహసిల్దార్ రాజిరెడ్డి, ఎంపీడీవో సుజాత, ఈవో శశిధర్, జూనియర్ అసిస్టెంట్ శివకుమార్, ఆలయ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక పేదలకే కొల్లూర్ డబుల్ ఇండ్లను కేటాయించాలి

- ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి
- ఉప తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-పటాన్‌చెరు

ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగతున్న కొల్లూరు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానిక పేదలకు కేటాయించాలని ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో స్థానికులకే కేటాయించాలంటూ బుధవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో ఉప తహసిల్దార్ రాములుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజక వర్గంలో 30 వేల కుటుంబాలు దారిద్ర్య రేఖకు దిగువన పేద మధ్యతరగతి కార్మికులేనన్నారు. 2018 ఎన్నికల హామీల్లో మియాపూర్ నుండి రుద్రారం వరకు మెట్రో రైలు పొడిగింపు, మిని ట్యాంక్ బ్యాండ్ ల తో పాటు అనేక వాగ్దానాలు చేసినప్పటికీ నేటికీ నెరవేర్చలేదని.. ఇప్పటికైనా నేటి సభలో సీఎం ఇదివరకు తాను చేసిన హామీలకు బడ్జెట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గత 111, 112 ,113 డివిజన్లో జిహెచ్ఎంసి ఎన్నికల్లో మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ కొల్లూరులో డబుల్ బెడ్రూమ్ ఇళ్లు మికే కేటాయిస్తామని చెప్పి ఇప్పుడు మూడు డివిజన్లతోపాటు మున్సిపాలిటీలకు మొండి చెయ్యి చూపడం సిగ్గు చేటన్నారు. అలాగే టీయస్ఎంఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ మంగళవారం పటాన్ చెరు పట్టణంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో అంతా దగా పడ్డాం అని అనడం అతని అవివేకానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ నియోజక వర్గంలో దళిత ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు వేలాది ఏకరాల భూములు ఇస్తే, బీఆర్‌యస్ కేసీఆర్ ప్రభుత్వం పేదోడి భూములను లాక్కొని రియల్ వ్యాపారం చేస్తున్నదని ఆరోపించారు. ఇప్పటికైనా పేదల నుంచి లాక్కున్న భూములను తిరిగి ఇచ్చేయాలని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల పై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించు కోవాలని డిమాండ్ డిమాండ్ చేశారు. ఈ కారిక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు యాదగిరి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు హాబిబ్ జాని, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, నాయకులు కుంచాల కిషన్, 112 డివిజన్ నాయకులు హమీద్, నాయకులు అక్రం ఉమ్మర్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులపై దాడులు సరికాదు

- అభివృద్ధిని విడిచి అవినీతికి పాల్పడుతున్న ఆందోల్ ఎమ్మెల్యే
- కాంగ్రెస్ పార్టీ చౌటకూర్ మండల అధ్యక్షులు నత్తి దశరథ్ ఆరోపణలు



నవతెలంగాణ-పుల్కల్

నిజాలను నిర్భయంగా రాసే విలేకరులపై అధికార పార్టీకి చెందిన నాయకులు దాడులు చేయిస్తున్నరని.. ఇది సరికాదని కాంగ్రెస్ పార్టీ చౌటాపూర్ మండల అధ్యక్షులు నత్తి దశరథ్ తీవ్రంగా మండిపడ్డారు. బుధవారం చౌటకుర్ మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఆందోల్ ఎమ్మెల్యే చేస్తున్న అవినీతిపై ఇటీవల సోషల్ మీడియాలో వార్తలు రాస్తే అలాంటి విలేకరులపై ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అను చరులు దాడులు చేయడమే కాకుండా.. ఆ జర్నలిస్టులను అవహేళన చేస్తున్నారని ఆరోపించారు. నియో జకవర్గంలో ఓ గ్రామంలోనైనా ఎమ్మెల్యే అభివృద్ధి పనులు చేశారా అని ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ చేసిన అభివృద్ధి పనులే నేటికీ గుర్తుండి పోయేలా ఉన్నాయన్నారు. చౌటకూర్ మండల ంలోని శివంపేట, వెండిగోల్, వెంకట కిష్టాపూర్, లింగం పల్లి తదితర గ్రామాల్లో కాలువలు తీయకపోవడంతో.. ఇక్కడి రైతులు సింగూరు నీటికి దూరమవుతున్నారన్నారు. అలాగే ఇక్కడి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ఇళ్లస్థలాలు ఇవ్వడంలో ఎందుకు రెండు నాలుకల ధోరణి వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే తీరును ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా వ్యవసాయానికి సింగూరు నీరు అందే విధంగా చూడాలన్నారు. అలాగే జర్నలిస్టులపై దాడులు చేయించ డం మానుకోవాలని.. లేనియెడల ప్రతి దాడి చేసి చూపి స్తామన్నారు.రాబోయే ఎన్నికల్లో ఆందోల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చౌటాపూర్ మండల ఉపాధ్యక్షులు కళాలి రామాగౌడ్, వీరమణి, మొగులయ్య, మండల ప్రధాన కార్యదర్శి సారాపల్లి రామచంద్రారెడ్డి, యూత్ మండల అధ్యక్షులు దానం పల్లి సుధాకర్, ఉపాధ్యక్షులు సిహెచ్ మహేందర్ రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మహమ్మద్ ఆబేద్, ఉపాధ్యక్షులు మొహమ్మద్ కైసర్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నేటి సీఎం సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-జిన్నారం

నేడు(గురువారం) పటాన్చెరు పట్టణంలో నిర్వహించ తలపెట్టిన సీఎం సభను జయప్రదం చేసేందుకు పెద్ద ఎత్తున తరలిరావాలని సంగారె డ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచల ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రమైన జిన్నారంలో బుధవారం పార్టీ నాయ కులు శ్రేణులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గ కేంద్ర ంలో పలు అభివృద్ధి కార్యక్రమాల నేపథ్యంలో హాజరవుతున్న ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే జిఎం ఆర్ నేతృత్వంలో ఘన స్వాగతం పలకాలని విజ్ఞ ప్తి చేశారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తో పటాన్చేరు నియోజకవర్గం అభివృద్ధిలో ముం దు వరుసలో ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో మహి పాల్ ర్డెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశా రు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయ కులు వెంకటేశంగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్య క్షులు నాయి కోటి రాజేష్, సర్పంచులు శివరాజ్, సత్యనారాయణ నాయకులు కృష్ణ, జీవన్, నరేం దర్, బత్తుల మహేష్ బి ఆర్ ఎస్ పార్టీ మండల అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



గీతమ్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. 'వసుధైవ కుట ుంబానికి యోగా' అనే ఇతివృత్తంతో నిర్వ హించిన ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థ ులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలుత, గీతం హైదరాబాద్ ప్రో వెస్ట్ ఛాన్స్ లరు ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడ ెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ ప్రసంగంతో ఈ వేడుకలు ప్రారంభమయ్యాయి. యోగా గురించి, రోజువారీ జీవితంలో యోగ సాధన చేయడం వలన కలిగే ప్రయోజనాలను వారు వివరిం చారు. ఆరోగ్యకరమైన శరీరం, మనస్సుల కోసం, అలాగే పనిలో ఒత్తిడిని తగ్గించడానికి నిత్యం యోగ సాధన ఎలా ఉపకరిస్తుందో వాళ్ళు విడవ ంరిచి చెప్పారు. ఇతర ఔత్సాహిక సాధకులతో కలిసి వాళ్ళు యోగా సాధనలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యోగ నిపుణుడైన బాల కృష్ణ పాల్గొని యోగ సాధనను చేయించడంతో పాటు జీవితంలో యోగా శాస్త్రీయ ఔచిత్యం, ప్రాముఖ్యతలను సాధకులకు వివరించారు.ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని గీతం స్పోర్ట్స్, స్టూడెంట్ లైఫ్ డైరెక్టరేట్ల సమన్వయంతో ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ యూనిట్ల నిర్వహించాయి.



జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు జయశంకర్

నవ తెలంగాణ -గజ్వేల్ : తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జయశంకర్ సార్ అని మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్ల నిధులు నియామకాలు సార్ కల అని, ఆయన ఆశయాలను సీఎం కేసీఆర్ నిజం చేసి చూపించారని తెలిపారు. జయశంకర్ సార్ కలలను సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో నెరవేరుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ జాన్వెస్లీ, మార్కెట్ సిబ్బంది నాగరాజు, ఆంజనేయులు, యాదగిరి, పరశురాములు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ-తొగుట

ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి నిర్వహించడం గొప్ప విషయమని ప్రధానోపాధ్యాయులు పి.రామ చంద్రారెడ్డి అన్నారు. బుధవారం పెద్ద మసాన్ పల్లి మధిర గ్రామం వడ్డెర కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ చిత్రపటానికి పులా మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు కత్తి కార్తీక పరామర్శ

నవతెలంగాణ- దుబ్బాక రూరల్ : ఇటీవలే పలు కారణాలతో మృతి చెందిన కుటుంబాలను దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ బుధవారం పరామర్శించారు. దుబ్బాక మండలం శిలాజి నగర్ పరిధిలోని టేకుల తండాలో పెంబర్తి కనకయ్య తండ్రి రాజయ్య (60), అదే గ్రామానికి చెందిన మాలోతు చంధి (65), గంభీర్ పూర్ గ్రామానికి చెందిన మీరాపురం ఎల్లవ్వ(68), రామక్కపేట గ్రామానికి చెందిన మోతుకు సత్తయ్య (45) కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ నాయకులు కొత్త దేవి రెడ్డి(బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దుబ్బాక), జింక కనకయ్య (మాజీ ఎంపిటిసి గంభీర్‌పూర్), దేవా గౌడ్,సిద్ది రామ గౌడ్, జనార్దన్,శ్రీనివాస్, చక్రీయా (మాజీ సర్పంచ్) ఎల్లం, ఇరేని సాయితేజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మద్దూరు : దూల్మిట్ట మండల కేంద్రానికి చెందిన గుంజే సాయి ఇటీవల మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో రావుల చంద్రయ్య, గొల్లపల్లి రమేష్, అజయ్, చెప్యాల ఐలయ్య, కున్నబోయిన రవి, ఉదయ్, బాబు, అశోక్, సుమన్, నవీన్, పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్‌ను వినియోగంలోకి తేవాలి

నవ తెలంగాణ కొండపాక : గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించిన డంపింగ్ యార్డును తొందరగా వినియోగంలోకి తేవాలని జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి తెలిపారు. బుధవారం గ్రామపంచాయతీని డంపింగ్ యార్డ్ ను సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త వేరు చేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆమె వెంట డి ఎల్ పి ఓ వేదవతి, సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరేందర్, పంచాయతీ కార్యదర్శి మమత తదితరులు ఉన్నారు.

ఆరోగ్యానికి యోగా అద్భుతమైన సాధనం

నవ తెలంగాణ-గజ్వేల్

ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగా అద్భుతమైన సాధనమని అదనపు ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ ప్రియాంక అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గజ్వేల్ కోర్ట్ ఆవరణలో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా అదనపు ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ ప్రియాంక మాట్లాడుతూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా మార్చుకోవాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరికృష్ణ, బలముకుందా రెడ్డి నరసింహా చారి,సుదర్శన్,ముదలగు న్యాయవాదులు, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు, రంగాచారి, మండల్ లీగల్ సర్వీస్ సిబంది నర్సింహ్మాచారి, యామిని కోర్ట్ సిబంది పోలీస్ సిబంది పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన ఎర్ర బాగు సాయికుమార్(25) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బుధవారం మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ.30 వేలు, బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రూ.10 వేలు, వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్ రూ.5 వేల ఆర్థికసహాయం అందజేశారు. చేబర్తి సర్పంచ్ అశోక్,ఉపసర్పంచ్ గురాల స్వామి,ఆత్మ కమిటి డైరెక్టర్ బబ్బూరి రాములు గౌడ్,రైతు బంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ జాలని బాలనర్సయ్య, బిచ్చోటి అర్జున్ సింగ్ తదితరులున్నారు.

రాష్ట్రమిచ్చింది కాంగ్రెస్.. సంబురాలు బీఆర్ఎస్‌వి

నవతెలంగాణ-బెజ్జంకి

రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలనే గొప్ప సంకల్పంతో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, ప్రజాధనంతో దశాబ్ది ఉత్సవాల పేరిట తెలంగాణ ఉద్యమకారులను, అమరులను విస్మరించి సంబురాలు చేసుకుంటోంది బీఆర్ఎస్ ప్రభుత్వమని, ఇప్పటికైనా ప్రజలు ఆలోచించాల్సిన అవశ్యకత ఉందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు ఆచార్య జయ శంకర్ వర్ధంతి దినోత్సవం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రత్నాకర్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆజన్ముడు ఆచార్య జయ శంకర్ అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం హార్పటంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర సాధన సిద్ధాంతకర్తగా పేరుపొందిన ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ కు ప్రాధాన్యత ఇవ్వకపోవడం ఉద్యమకారులను విస్మరించడమేనని అసహనం వ్యక్తం చేశారు. నాయకులు శానగొండ శ్రవణ్,రొడ్డ మల్లేశం,బోనగిరి రాజేందర్,బాబు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దీప ధూప నైవేద్యం కింద దేవాలయాలు ఎంపిక

నవతెలంగాణ కొండపాక : కొండపాక మండలం నాలుగు గ్రామాల్లోని దేవాలయాలు దీప దూప నైవేద్యం కింద ఎంపికయ్యాయి. బుధవారం సిద్దిపేటలో జరిగిన కార్యక్రమంలో సర్టిఫికెట్లను మంత్రి హరీష్ రావు అందజేశారు. లకుడారం, తిమ్మారెడ్డిపల్లి, బొబ్బాయిపల్లి, జప్తి నాచారం గ్రామాల ఎంపికయ్యాయని రైతుబంధు స్టేట్ కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయాలను ఎంపిక చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపి మంత్రిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో దేవాలయ పూజారులు బాలబ్రహ్మం, సాగర్, సాయికుమార్ తదితరులున్నారు.

పందిల్ల ప్రాథమిక పాఠశాలకు విరాళాలు

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పందిళ్ల ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కోసం పలువురు విరాళాలను అందజేసినట్లు బుధవారం సర్పంచ్ తోడేటి రమేష్ తెలిపారు. హైదరాబాద్ కు చెందిన అత్తిపల్లి పురుషోత్తం శోభారాణి కుమారుడు శ్రీరామ్ చరణ్ జన్మదిన సందర్భంగా రూ.పదివేలను అందించారు. గ్రామానికి చెందిన బొమ్మగాని రతిత సంపత్ రూ. 2000 వేలు, వేముల సుజాత శ్రీనివాస్ రూ.2 వేలు అందజేసినట్లు పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ నార్లపురం రమేష్, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, అశోక్, అంగన్వాడీ టీచర్ మాందాటి శారద, ఐకెపి మహిళ అధ్యక్షురాలు నార్లపురం మమత పాల్గొన్నారు.

25న మందకృష్ణ మాదిగ సిద్దిపేటకు రాక

నవ తెలంగాణ-దుబ్బాక

వచ్చే ఎన్నికల్లోగా షెడ్యూల్ కులాల వర్గీకరణపై స్పష్టత ఇవ్వాలని, త్వరలో జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎంఎస్ పి సిద్దిపేట జిల్లా ఇన్చార్జి లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం దుబ్బాక పట్టణ కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడారు. ఈ నెల 25న సిద్దిపేట జిల్లా కేంద్రంలోని "శక్తి గార్డెన్స్"లో నిర్వహించనున్న జిల్లా సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సిద్దిపేట హాజరవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పార్టీగా అణగారిన వర్గాల ప్రజలందరూ ఏకతాటిపైకి రావాలన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో బహుజన రాజ్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరు కంకణబద్దులు కావాలని పిలుపునిచ్చారు.చలో సిద్దిపేట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఎం.ఆర్.పి.ఎస్,ఎంఎస్ఎఫ్ నాయకులు స్మార్ట్ ప్రకాష్, మొక్కపల్లి రాజు,ఇస్తారిగల్ల స్వామి ,శ్రీనివాస్, దొమ్మాట పరశురాములు,శాంతి కుమార్,బాబు,రాకేష్,నితిన్, మాసపురం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసిన మండల యూత్ విభాగం

నవతెలంగాణ-తొగుట

ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసామని మండ ల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి తెలిపారు. బుధవారం తొగుట మండల యూత్ విభాగం కార్యవర్గ సభ్యులు, ముఖ్య నాయకులు, యువకులు మెదక్ ఎంపీ, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డిని దుబ్బాక మండలం పోతారం గ్రామంలో సొంత నివాసంలో కలిశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ మండ లంలో అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ యూత్ బలో పేతం చేయడానికి సన్నాహాలు ఏ విధంగా ఉన్నా యని అడిగి తెలుసుకున్నారు.

25న ఎస్సీ వర్గీకరణ సాధన సదస్సు

నవతెలంగాణ-బెజ్జంకి

ఈ నెల 25న సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఎస్సీ వర్గీకరణ సాధన జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఎంఎస్పీ జిల్లా ఇంచార్జీ లింగంపల్లి శ్రీనివాస్ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ నాయకులతో శ్రీనివాస్ జిల్లా సదస్సు సన్నాహక సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా సదస్సుకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ హజరవుతున్న దృష్ట్యా మండలంలోని అయా గ్రామాల అనగారిన వర్గాల యువత,మేదావులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో హజరవ్వాలని శ్రీనివాస్ కోరారు.ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ నాయకులు స్మార్ట్ ప్రకాశ్,సుంకు రమేశ్,మాతంగి జితేందర్, చింతకింది పర్శరాం,బోనగిరి అంతయ్య,లింగం పాల్గొన్నారు.

రైతుబంధు కోసం దరఖాస్తులు చేసుకోండి

నవతెలంగాణ-చేర్యాల

ఈ నెల 16 వరకు భూములను రిజిస్ట్రేషన్ చేసుకున్న చేర్యాల మండలంలోని రైతులు రైతుబంధు కోసం దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి.అఫ్రోజ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలను దరఖాస్తుకు జత చేసి ఏఈఓ లకు అందజేయాలని తెలిపారు.

బియ్యంతో యోగా చిత్రాన్ని అద్భుతంగా చిత్రించిన రామకోటి రామరాజు

నవ తెలంగాణ- గజ్వేల్

యోగా అనేది ఒక గొప్ప సాధనమని, అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బియ్యంతో 7అడుగుల అద్భుత యోగా చిత్రాన్ని చిత్రించి రామకోటి కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షుడు రామకోటి రామరాజు చేతుల మీదుగా చిత్రీకరించారు.

ఆరె కులాన్ని బీసీ పథకంలో చేర్చాలి

నవతెలంగాణ కొండపాక

తెలంగాణ ప్రభుత్వం బీసీలలో కులాలకు ఆర్థిక చేయూతను అందించు లక్ష రూపాయల సహాయంలో చేర్చాలని ఆరె కుల సంఘం జిల్లా అధ్యక్షులు మన్నెం భూపతిరావు డిమాండ్ చేశారు. కొండపాక క్రాస్ రోడ్డు వద్ద బుధవారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం నిర్ణయించిన అర్హతలు ఉన్న ఆరె కులాన్ని బీసీ లక్ష రూపాయల పథకంలో చేర్చాలని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు లకు విజ్ఞప్తి చేశారు. ఆరె కులస్తులు వ్యవసాయ కూలీలుగా నియమిస్తున్నారని జీవనోపాధి కల్పించి వారందరినీ ఆదుకోవాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం జిల్లా కేంద్రంలో కుల సంఘ ఆత్మ గౌరవ భవనాన్ని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు వెంకట రమణ, పురుషోత్తం, బురుగుల నరేందర్, నరేందర్, పెద్ద బుచ్చయ్య, శ్రీధర్, కొండ్ర హరీష్ రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర వికాసమే కేసీఆర్ సర్కార్ ధ్యేయం

నవతెలంగాణ-దుబ్బాక

ప్రభుత్వ పాఠశాలల్లో నైతిక, సాంస్కృతిక, విద్యేతర విషయాల్లో శిక్షణ ఇవ్వడం, విద్యార్థుల సమగ్ర వికాసమే ధ్యేయంగా కేసీఆర్ సర్కార్ పనిచేస్తుందని కౌన్సిలర్ బత్తుల స్వామి అన్నారు. బుధవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7,8,9 వార్డుల కౌన్సిలర్లు దివిటి కనకయ్య,దుబ్బాక బాలకృష్ణ గౌడ్,బత్తుల స్వామి చేతుల మీదుగా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం నేడు కార్పొరేట్ తరహా విద్యను ప్రభుత్వ బడుల్లో అందిస్తుందన్నారు.ప్రధానోపాధ్యాయులు ఏ.నాగభూషణం, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిఆర్ పి నవీన్ పాల్గొన్నారు.

వెన్నుముక సమస్యతో బాధపడుతున్న బాధితునికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణం నిరుపేద కుటుంబానికి చెందిన తుమ్మలపల్లి అనిల్ కు గతంలో రోడ్డు ప్రమాదంలో వెన్నుముకకు తీవ్ర గాయమై చాతి భాగం నుండి కింది భాగం వరకు స్పర్శ లేక చికిత్సకు డబ్బులు లేకపోవడంతో జనగామ నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ కు బాధితుడు అనిల్ ఫోన్ చేసి విషయం తెలపడంతో వెంటనే స్పందించిన కిరణ్ కుమార్ గౌడ్ బుధవారం బాధితున్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. మెరుగైన వైద్యానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని కిరణ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ పట్టణ అధ్యక్షులు యాట భిక్షపతి,ప్రధాన కార్యదర్శి పచ్చిమడ్ల సాయి, పిల్లి శ్రీధర్, సందీప్,కిష్టయ్య,ఉదయ్,చింతల వేణు,గుండె రాజు, గుండె అజయ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి అధికారం ఖాయం

నవ తెలంగాణ- గజ్వేల్

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ డెలికేట్ సభ్యులు మాదాటి జస్వంత్‌రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటికి వెళ్లడం ఖాయమని జోష్యం చెప్పారు. ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. పార్టీ కార్యక్రమాలను గజ్వేల్ నియోజకవర్గంలో విస్తృతంగా చేపడుతున్నామన్నారు. అనంపూర్తిగా ఉన్న పోచమ్మ దేవాలయానికి తన వంతు సహాయంగా రూ.50 వేల ఆర్థిక అందజేశారు. గ్రామంలో మహిళలు యువకులు పెద్ద ఎత్తున డప్పు చప్పుల తోటి ఆయనకు స్వాగతం పలికారు. గ్రామంలో పర్యటించి గ్రామంలో నెలకొన్న సమస్యల గురించి చర్చించారు. పార్టీ సీనియర్ కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు. మహిళలు, యువకులతో జశ్వంత్ రెడ్డి ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.